
శ్రీరస్తు.

# ఉద్భటారాధ్య చరిత్రము.



తెనాలి రామలింగకవి ప్రణీతము.





మాహిష్మతీముద్రణాలయమందు

ముద్రితము.

ముక్త్యాల.

1925



[వెల రు 1-0-0.

# పీఠిక.

[ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. ]

సాహిత్యపత్రికలో నపూర్వములగు సత్ప్రబంధములను ప్రకటించుట సంకల్పమైయున్నారము. ఇప్పుడు ప్రకటితమగుచున్న యుద్భటారాధ్య చరిత్ర మట్టియపూర్వసత్ప్రబంధములలో నొకటి. దీనికి

కర్త తెనాలి రామలింగకవి.

అనఁగా నీ దీనిప్రబంధకర్తను గూర్చి సందేహ మంకురింపఁగా! తెనాలి రామలింగకవియని, తెనాలి రామకృష్ణకవియని యొక్కనినే యిటునిటు రెండు లోకము పేర్కొనుట గలదు. తొలుత నాతఁడు శైవుఁడనియు, నప్పుడు రామలింగఁడని పేరొందెననియుఁ, దర్వాత వైష్ణవము పుచ్చుకొనెననియు, నప్పుడు రామకృష్ణుఁడని మారుపేరొందె ననియుఁ బ్రతీతి. దీనిని వీరేశలింగము పంతులుగారు మొదలుగువారు గొందఱు నమ్మిరి. మఱికొందఱు నమ్మరయిరి. * ఆ రెండుపేళ్లు నొక్కనివేయని నేనును విశ్వసించుచున్నాఁడను. అట్లు విశ్వసించుట కిది వఱకున్న యూహామాత్రమే కాక యపూర్వముగాఁ గొన్ని యాధారములు నాకగపడినవి. తెలుపుచున్నాఁడను:—

[రామలింగఁడే రామకృష్ణుఁడు.]

రామకృష్ణకవికృతములుగా నిదివఱకు దొరకి ప్రకటితములయి యున్న గ్రంథములు రెండు. అవి పాండురంగమాహాత్మ్యమును ఘటికాచలమాహాత్మ్యమును. రామలింగకవికృతిగా నిప్పుడు క్రొత్తగా దొరకి ప్రకటితమయినది యుద్భటారాధ్యచరిత్రము. తొల్త నాతఁడు శైవుఁడుగానుండి తర్వాత వైష్ణవుఁడుగా మాఱెననియే నే నిందు

* విశ్వకర్మవంశ్యుఁడు ధీరజనమనోరంజనకర్త తెనాలి రామలింగకవి యొకఁ డున్నాఁడు. అతఁడు వేఱు.

ముందు నిరూపింపవలసియున్నను యుద్భటారాధ్యచరిత్రము ముందు
వటి గ్రంథములను రచించినట్టి పద్యకావ్యములను చెప్ప
వలసియున్నది.

ఉద్భటారాధ్యచరిత్రమున రామలింగకవి తననుగూర్చి ఇట్లు
తెల్పుకొనియున్నాడు:—

సీ. కౌండిన్యమునిరాజమండనశేఖరవంశ, పాథోధివసుధాధామమూర్తి
బాలసుమేధాపవహరాజద్వయీ, శాస్త్రధారణసముదాత్తచిత్త
మానితాయాతయామానామశాఖావి, శిష్టులుమహాయజ్ఞాత్వవేది
రామేశ్వరస్వామి మణీజకరుణావి, శేషపోషితవిలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయుతాత్మ, లక్కమాంబకు తనయుడై లక్ష్మి వెలయు
రామధీమణికిని పుత్రుడు రామలింగ, నామవిఖ్యాతుడ గావ్యనిష్ఠాధురీణుండ.

గద్యమునందును,—"ఏకేశ్వర గురువరేణ్యచరణారవిందపట్చరణ మనోలోలాక్షర
రామనార్య సుపుత్ర సుకవిజనమిత్ర కుమారభారతీబిరుదాభిరామ రామలింగయ
ప్రణీత" మనియున్నది.

పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణకవి యిట్లు చెప్పు
కొన్నాడు.

సీ.... శైవవైష్ణవపురాణావళీసారార్థములు నీకు గరతలామలకనిభము

గీ. ఆంధ్రభూమిక జాగ్రత్పదాధిపుడైన, శ్రీతెనాలిపురారెడ్డినేత పట్ట
కాభిషేకాదికమును విన్న వరసకవివి, రమ్యగుణకృష్ణ! రామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుండవు, ఖండలగురుశిఖుండ వఖిలకావ్యరససుధా
మండనకుండలుండవు భూ,మండలవినుతుండవు లక్ష్మమాంబాతనయా!.

"శారదనిరూపము రామకృష్ణకవిచంద్రా! సాంద్రకీర్తిశ్వరా!"

క. వాక్కాంతాశ్రయ భట్టరు, చిక్కాచార్యుల మహాత్మ్య శ్రీగురుమూర్తి
అక్కరభక్తి భజించెద, చిక్కావ్యకళాకలాప మీడేరుటకున్.

గద్యమునః— ఇది శ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాకపరిచితసరస
కవితానాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన—అనియున్నది.

రామలింగకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ్మ
కుమారభారతిరచనాభి
రాముఁడు

రామకృష్ణకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ్మ
శారదపీఠాంకము రా
మకృష్ణకవిచంద్రా!

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినదిగాన 'కుమారభారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదిమి యందు రచించినదిగాన 'శారదపీఠాంకము' అని కృతిపతి తన్ను సంబోధించినట్లు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని సరిపడియున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్త పేరును పాలగుమ్మి చెంచేశ్వరుఁడని గురుని పేరును, పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణుఁడని గ్రంథకర్త పేరును, భట్టరు చిక్కాచార్యు లని గురుని పేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగా నుండుట రెండు నొక్కనివే యను సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మాఱుటచే నేర్పడినవే యని నే ననెదను.

అందుకు సాధకములు.

ఇందుమతీపరిణయ మని తెనాలిరామభద్రకవికృతి యొకటి కలదు. అం దిట్లున్నది:—

---

*ఇది తంజావూరి సరస్వతీపుస్తకభాండాగారమునఁ గలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, యం. ఏ. గారు దీనివిషయము 1914 సంవత్సరాదిసంచికలో "తెనాలికవులు" అను వ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరికిని ఒసఁగినారు.

ముందు నిరూపింపనున్నాఁడనుగాన యుద్భటారాధ్యచరిత్రము మును పటి గ్రంథముగాను తక్కిన రెంటిని దర్వాతివానిఁగాను దెలుపు చున్నాఁడను.

ఉద్భటారాధ్యచరిత్రమున రామలింగకవి వంశవిషయము నిట్లు తెల్పుకొన్నాఁడు:—

సీ. కౌండిన్యమునిరాజమండలేశ్వరవంశ, పాథోధిశశసుధాభానుమూర్తిఁ
బాలగుమారేశపదపద్మయుగళద్వయీ, ధ్యానధారణసముదాత్తచిత్తు
మానితారాధ్యతమామానామభావిత, విపులమహాయజ్ఞార్చ్యవేది
రామేశ్వరస్వామికమణీయకరుణావి, శేషపోషితవిలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయుతాత్ము, లక్కమాంబకు ఘనయశోలక్ష్మి వెలయు
రామధీమణికిని బుత్త్రి రామలింగ, నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు.

గద్యమునందును,—"వీరేశ్వర గురుతరేణ్యచరణారవిందషట్చరణ సకలకలాధర రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్త్ర కుమారభారతీబిరుదాభిరామ రామలింగకవి ప్రణీత" మనియున్నది.

పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణుఁడు ఇట్లు చెప్పు కొన్నాఁడు.

సీ....శైవవైష్ణవపురాణావళీనానార్థములు నీకుఁ గరతలామలకనిభము

గీ. లంధ్రభూమికుచాగ్రహారాభమైన, శ్రీతెనాల్యగ్రహారనిర్ణేత నగ్ర
శాఖికాకోకిలము వీవు సరసకవివి, రమ్యగుణకృష్ణ! రామయరామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుఁడ వా, ఖండలగురువిభుఁడ వఖిలకావ్యగణసుధా
మండనకుండలుఁడవు భూ, మండలవినుతుఁడవు లక్కమాంబకునయ్యా!.

"శారద నిరూపము రామకృష్ణకవిచంద్రా పాండ్రకీర్తీశ్వరా!"

క. వాక్కాంతాశ్రయ భట్టరు, చిక్కాచార్యుల మహాత్ము శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప మీడేరుటకున్.

గద్యమున:— ఇది శ్రీమత్పరమపదనాథవరదకరుణాపరిపాకపరిచితసరస కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన—అనియున్నది.

రామలింగకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ
కుమారభారతీబిరుదాభి
రాముఁడు

రామకృష్ణకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ
శారదనీరూపము రా
మకృష్ణకవిచంద్రా!

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినదిగాన 'కుమారభారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదితనమున రచించినదిగాన 'శారద నీరూపము' అని కృతిపతి తన్ను సంబోధించినట్లు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని సరిపడియున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్త పేరును పాలగుమి యేలేశ్వరుఁడని గురుని పేరును, పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణుఁడని గ్రంథకర్త పేరును, భట్టరు చిక్కాచార్యులని గురుని పేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగా నుండుట రెండు నొక్కనివే యను సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మాఱుటచే నేర్పడినవే యని నే ననెదను.

### అందుకు సాధకములు.

ఇందుమతీపరిణయ మని తెనాలిరామభద్రకవికృతి యొకటి కలదు. * అం దిట్లున్నది:—

---

* ఇది తంజాపురపు సరస్వతీపుస్తకభాండాగారమునఁ గలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, యం. ఏ. గారు దీనివిషయము 1914 సంవత్సరాదిసంచికలో "తెనాలికవులు" అనువ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరీకిని ఒసఁగినారు.

# IV.

............కవితాఘనతామహిమ మత్పితామహుఁ
రామయరామకృష్ణ కవిరాజుఁ దలంచి నుతించి మ్రొక్కెదన్

గీ. తపనసంభవ మణిని సుదక్షిణాపరిణయ ముఖకావ్యరచనాధురీణు నాంధ్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతిఁగన్న యన్నయకవీంద్రు ధీసాంద్రు నభినుతింతు

*　　*　　*　　*　　*

సీ. ప్రౌఢి మీ పెదతాత పాండురంగాది సత్కృతులు చేసెను రామకృష్ణసుకవి
అనుజుఁడన్నయ్య మీ పినతాత రచియించెఁ బరగ సుదక్షిణాపరిణయంబు
మీ తాత శ్రీగిరి చాటువిఖ్యాతి, శ్రీశైలమాహాత్మ్యకృతి యొనర్చె
కడిమి మీ తండ్రి యిమ్మడి రామకృష్ణాఖ్యుఁడనఁ గీర్తిఁగనె సంస్కృతాంధ్రములను

గీ. ఔర యనిపించె మీయన్న వీరరాఘవాఖ్యకవి సత్కవితామహత్త్వమునను
నిన్ననూచాన సంతాన వెన్నఁదరమె? ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి.

దీనింబట్టి చూడఁగాఁ బాండురంగమాహాత్మ్యములను రచించిన తెనాలి రామకృష్ణకవియును సుదక్షిణాపరిణయమును రచించిన తెనాలి యన్నయకవియును నన్నదమ్ములని యేర్పడుచున్నది. దీనికి సరిగానే సుదక్షిణాపరిణయమున:

గీ. సద్గుణాభిరామ తెనాలిరామపండితాగ్రణి సత్పుత్త్రు భవ్యమిత్రు
హరపదాంభోజ సేవాఖ్యు నన్నపాఖ్యు నన్నుఁ బిలిపించి యాదరోన్నతి వహించి.

*　　*　　*　　*　　*

గద్యము. 'ఇది శ్రీమత్తెనాలిరామేశ్వర శాశ్వతకృపాకటాక్ష లక్షిత కవితాభిరామ రామయపండిత కుమార సహజశైవాచారసంపన్న ధీమదన్నయ నామధేయ ప్రణీతంబైన సుదక్షిణాపరిణయమందు'- అనియున్నది.

ఈ సుదక్షిణాపరిణయ పద్యములవలనఁగూడఁ దెనాలి రామకృష్ణుఁడును, తెనాలి యన్నయయు నన్నదమ్ములగుట యితరప్రమాణ నిరపేక్షముగానే యేర్పడుచున్నది. ఇద్దరును రామయపండితుని కొడుకులే; తెనాలివారే;

ఒకకాలమునాఁడే (అది యెంతయుఁ దెలియదగును) అంతేకాక రామలింగఁడే రాజసన్మాన్యుఁడై యుండెనని యూహింపఁదగు. నీమదక్షిణాపరిణామమే స్వాతంత్ర ముగా సాధించుచున్నది. ఉదాహృతగద్యపద్యములవలన నష్టయు సహజశైవాచారుఁడనియు, తెనాలిలో వెలసిన రామేశ్వరస్వామి యను నుగ్రహమునఁ గవిత చెప్పనేర్చినాఁడనియు, మఱియు-

గీ. కాళిదాసాది సంస్కృతకవులఁ దలఁచి, ఆంధ్రభాషావిశేష భాషాధిపతుల
నన్నయాద్యులను బుద్ధినస్మరించి, పాలగుమ్మి భీమగురుని సద్భక్తిఁగొలుతు.

అను పద్యమువలనఁ బాలగుమ్మి భీమయశిష్యుఁడనియు తెలుపుచున్నది. దీనినిఁ బట్టి యితని కుటుంబమువారును సహజముగా శైవాచారసంపత్తికలవారనియు, తెనాలిరామలింగస్వామి భక్తుఁడని యుఁ, బాలగుమ్మివారి శిష్యులనియుఁ దలఁపఁగూడును. * ప్రస్తుత గ్రంథమగు నుద్భటచరిత్రమును రచించిన రామలింగకవి యిట్టిలక్షణములు గలవాఁడు. ఆతని శైవాచారపరతి యుద్భటచరిత్రమున స్పష్టముగాఁ గన్పట్టుచున్నది. మఱియు నాతఁడు 'రామేశ్వరస్వామి రమణీయకరుణావిశేషపోషితపలసితనముగ్ర, సహజసాహిత్యమాధురీసంయుతాత్ముఁ' డనియు 'పాలగుమ్మి భీమేశపదపద్మప్రజ్ఞాయిగాఢ్యసధారణ సమున్నతచిత్తుఁ' డనియుఁ జెప్పుకొన్నాఁడు. పాలగుమ్మి భీమేశ్వరుఁడును బాలగుమ్మిభీమేశ్వరుఁడును నన్నదమ్ములో తండ్రికొడుకులో అయి యుందురు.

---

* పాలగుమ్మివారారాధ్యులుగాఁ బోలును. రామలింగకవి కింకను నాలుగేండ్లకు ముందొకఁడా యింటిపేరవాఁడు శైవాచార్యుఁడు కొండవీటి రెడ్డిరాజ్యమున నున్నట్టు శాసనమున్నది. శ్లో. పాల్గుమ్మి శ్రీకంఠగురోః పంచాక్షరమంత్రపారగ స్య। శిష్యః శివపదభద్ర దాక్షిణ్యపరశ్చ టాకస్య. శక 1386 నాఁటిది, పెదకోమటి వేమారెడ్డిశాసనము శృంగారశ్రీనాథము పదుబంధము చూచునది.

మఱి యన్నయ తన యన్నయగు రామలింగని (లేక రామకృష్ణుని) బ్రస్తుతింపకున్నంతమాత్రాన వారి సోదరత్వవిషయము సందేహింపఁ బనిలేదేమో యనవలెను. తెనాలి రామభద్రకవి తనభ్రాతలన్నదమ్ములు ముగ్గురనియు, మొదటివాఁడు పాండురంగమాహాత్మ్యకర్త రామకృష్ణుఁడనియు, రెండవవాఁడు తనతండ్రికిఁ బ్రీతిగలవాఁడనియు, మూఁడవవాఁడు సుకవిత్వకావ్యనిర్మాణకర్త యన్నవాఁడు తానే యని స్పష్టముగాఁ జెప్పినాఁడు గాన యిట్టిసందేహమునకుఁ దావులేదు.

అన్నయొక్కవి మతము మార్చుకొన్నాఁ డన్నయనాదరముచే నన్నగారిని బ్రస్తుతింపక పోయెనేమో! 'సహజశైవాచారి'యన్నపద మాత్రమున్న నతఁడు దెచ్చుకొన్న వైష్ణవాచారమునందు వైష్ణవస్వమునచేఁ జేర్చుకొన్నదేమో! రామకృష్ణకవి తనమతమును మార్పును దెలుపుకొనకున్నను, పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనా పటిష్ఠైకరమ్యమతివి' † అని తనశైవప్రబంధరచనమును దెలుపుకొన్నాఁడు.

తెనాలిలో నుండుటచేత నేతర్వాత తెనాలివారని యింటిపేరు ఏర్పడినదిగాని యంతకుముందు వారియింటిపేరు గార్లపాటివారని ప్రాఁతవ్రాఁతలలో నున్నది. గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వీరేశలింగము పంతులుగారును దీనిని జెప్పిరి. తెనాలిలోనున్న రాము.కుపండితుఁడు శైవాచారపరుఁడుగాన యక్కడ వెలసియున్న రామలింగస్వామిపేరే తనప్రథమ పుత్త్రునికిఁ బెట్టుకొనెనని నేను దలఁచుచున్నాఁడను. అన్నయ చెప్పుటచేతనే కాక యీక్రిందిసాధనము చేతఁగూడ నాతఁడు శైవాచారపరుఁడని రామలింగేశ్వరస్వామి భక్తుఁడని యేర్పడుచున్నది.

---

† 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము' లని పాఠాంతరముకలదు. పాండురంగమాహాత్మ్యమున నీపద్యము పాఠభేదములతో నున్నది.

తెనాలిలో రామలింగేశ్వరస్వామి దేవాలయమున నొక యుత్సవవిగ్రహవాహనపీఠముమీఁద నీశ్లోక మున్నది–

శ్లో. శ్రీ తెనాలి నగరే వ్యరాజయ
ద్గార్లపాటి పురరామమండితః
శుక్లమాఘసిత పంచమీగురౌ
రామలింగ సుమహోత్సవాకృతిమ్.*

రామలింగని యింటిపేరు గార్లపాటివారని యిదివఱకు వ్రాసినవా రెవ్వరుగాని యీశ్లోకము నునికి నెఱిఁగినట్లు తెలియరాలేదు. రామలింగని యింటిపేరు తొల్లి గార్లపాటివా రనుట నీశాసనశ్లోకము స్థిరపఱచుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రలో రామలింగఁడు తన యింటిపే రెచ్చటను జెప్పుకొనలేదు. రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యమునను జెప్పుకొనలేదు 'శ్రీతెనాల్యగ్రహారనేత్రి' అనియు మాత్రము చెప్పుకొన్నాఁడు. అప్పటికి తెనాలివారని యింటిపేరు స్థిరపడకుండవచ్చును. అన్నయ సుదక్షిణాపరిణయమునఁ 'తెనాలి' యింటిపేరు చెప్పుకొన్నాఁడు.

మనుమఁడగు రామభద్రకవి చెప్పుటచేతను, ఇంటిపేరు మొదలగునవి సరిపోవుటచేతను రామకృష్ణుఁడును, అన్నయయును అన్నదమ్ములని స్పష్టపడినది. ఉద్భట చరిత్రమునందుఁ గానవచ్చు రామలింగేశ్వరస్వామి యనుగ్రహము, పాలగుమ్మివారి శిష్యత్వము, శైవాచారము మొదలగునవి సరిపోవుటచేతను, లోకమునందుఁ బారంపర్యముగా వచ్చుచున్న ప్రతీతిఁగూడ నిర్వాహపూర్వకముటచేతను, ఉద్భటారాధ్యచరిత్ర కర్తయగు రామలింగయయే వైష్ణవమతము పుచ్చుకొని రామకృష్ణుఁడై పాండురంగ మాహాత్మ్యము రచియించినాఁడని, వారు వేఱుపురుషులు గారని, నిర్ణయించుట ప్రమాణదూరము కాదు.

---

* పదియేండ్లకుమును పీశ్లోకమునుగూర్చి గుంటూరిలో శ్రీ మల్లాది సోమయాజులయ్యగారు నాకుఁ జెప్పిరి. మూఁడేండ్లకుమును నేను జూచితిని. ఇప్పుడా శ్లోకమి ట్లుండుచూచి వ్రాసి పంపెను. శుక్ల సం॥ మాఘ శుద్ధ పంచమీగురువారము స్వామికణ్ణుపిళ్ళగారి పుస్తకమును బట్టిచూడఁగా సరిపడకున్నది.

# VIII

## పీఠికలు.

రామలింగకవి యీ రామక్షేత్రముఁ జక్కన్ననటు కేంకను పుత్రి గొనక బలవత్ప్రమాణము చూపెను. పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనా పటిష్ఠైక రష్ట్యమువికి' యని చెప్పుకొనుటచే నాతఁడు శైవపురాణకథల రచియించి యుండెనని నవియు సియాళ్యఘోరాధ్యచరితము వానిలోనిది యనియు నను కొంటిని తోలుత. నాను శైవుఁడై యజ్ఞన్నప్పను రచియించిన యను ద్ఘోరాధ్యచరితములోని పద్యములే మూర్ఛి మారుచుండెఁ దర్వాత వైష్ణవుఁడై రచించిన పటిరామలింగమాహాత్మ్యమున నాతఁడు చేసికొ న్నాఁడు ఇదిగో చూడుఁడు:—

సీ. అచలసుతాభర్త కర్పించి మతికాని, మృగములు లేఁ బూరి మేయ వచట
అసమలోచనునకు నర్పించి మతికాని, యుసులు క్రొవ్విరుతేనె లావ వచట
అంధకధ్వంసికి నర్పించి మతికాని, కోయిల లిగురాకు గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మతికాని, చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుంచితవృత్తులఁ గోరి యుండ వచట
పదపములు వేయుఁగల యాఁతవాసికైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె?

మ. హరిణంబుల్ బులి వెంచు, సింగమొగి నర్యూటంబు లాడుల్ గరుల్
బురిపిడల్ ఫణిడింభజాలముల నిల్పుం గేకి, చిట్టెల్కలన్
గరుణన్ బిల్లుల జాలముల్ చెనకుఁ గాకంబుల్ నిశాకేళి ఘూ
కరఘూకంబుల పొంతఁ గన్నుమొగుచున్ గాంక్షించి తద్భూములన్.

గీ. తపసి మొత్తంబు లేపాడి తావమాని
డిగ్గియుల చేరువలను బూదియు యులందు
కాలమునఁ బల్కుఁ 'బశివ! త్ర్యంబక! యజామ
హే' యటంచును జలపక్షు లెల్లరోజుల.

ఉ. పాములుమొనఁబుఁ గ్రోల్చుఁ జికశాబకపంక్తులు శైవధర్మముల్
పేరిమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్

కోమలకీర శారికలు గూడి పలుకు వినోదలీలల౯
గామినీశ్లోకంబు పాడు నధికంబుగ నచ్చట భృంగజాలముల్.

సీ. శృంగగంగాఝరీప్రవాహమ్ము లెన్నియో కాని, తల ధరియించు చందురుని నగలు
పదినూరుపడగల పాము లెన్నియొ కాని, యందలు నగేంద్రహారయుతులు
దాలాంకుచంద్రఖండంబు లెన్నియొ కాని, యందలు ధరియించు రమ్యతరమణి
విషరాశిఁ బుట్టిన విషము లెన్నియొ కాని, యందలు హాలాహలాంకగళులు
గీ. గంధగజదైత్యు లెందరో కాని యందు, అతులగజచర్మపటధారు లైనవారు
కర్మ బంధంబు..............., గాంచి కొనఁగఁ గద సిద్ధిప్రపంచాలు ఘనములు.

[ఉద్భటచరిత్ర]

సీ. మొకరితేఁటులు మూఁతి ముట్టవు లేనియా౯, శ్రీమధుకాంతి కల్పించి కాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు, శ్రీవనమాలి కల్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్, శ్రీకలమూర్తి కల్పించి కాని
ఫలభుజకీరములకుఁ జిలుకలు దలఁపవు, శ్రీమాధవునకు నర్పించి కాని
గీ. యితరజంతువులును వాని మతిఁ దలంచి, కాని యేవర్తనమునకుఁ బూనవనిన
నాతపోవనమాహాత్మ్య మభివర్ణింప, నలవియే వేమొగంబులచిలువకైన.

మ. పులు లేదుల౯ మృగశాబకంబుల హరుల్ పోషించు నత్యాదృతి౯
గలభానీకము గాకముల్ మెలఁగు ఘూకశ్రేణితోఁ బిల్లు లె
ల్కలఁ గాచు౯ శిఖికోటి లేఁజిలువల౯ లాలించు మత్స్యాల్ల బ
కాలనచ్ఛాయలనుంచి యచ్చటి యరణ్యానీప్రదేశంబుల౯.

క. ఒకచిత్ర మచటి జటిపాలికి మును సంజలను గ్రుంకి లేచి సమాధి౯
సకలశకుంతంబులు తా,రకమంత్రోచ్చారణాభిరతి మతిఁ బొదలు౯.

మ. శుకముల్ ప్రామిమకుల్ గుణించు గణియించు౯ ధర్మ మర్మస్థితిం
బకధల్ శారిక లీరికల్లోను మనీష౯ శేషభాషావిశే
షకశాస్త్రమ్ము మనన్వసించు బకముల్ సాత్రిజతీప్రాణిసా
యకశాఖాలి వసుల్ పఠించు సతతోద్యద్గీతి కాచాతుకి౯.

సీ. మంచుగాలి దూరిపోనివి లెన్నియో కాని, యందలు శయనీకృతాహివరులు
సురలోకవాహినీస్తురము లెన్నియొ కాని, యందలు విశ్వతీర్థాంబుపదులు
నీట జనించుమానికము లెన్నియొ కాని, యందలు కౌస్తుభహారయుతులు
చలికేఁడివెలుఁగులసాము లెందరో కాని, యందలు నిందుకంజాప్తదృశులు

గీ. ఖగకులాధీశు లెందఱు గలరు గాని, యంతఱును బల్లురా లెక్కయముల నాఁడు
నాఱు వోసినరీతి నున్నారు ధీరు, లన్నగరియందుఁ గాపురం బున్నవారు.

[ఘటికాచలమాహాత్మ్యము ] *

ఉద్భటారాధ్య చరిత్రపద్యముల ఛాయగల పద్యములు పాండురంగ మాహాత్మ్యమునఁగూడ లేకపోలేదు. కాని ప్రౌఢతరంబయిన రచన యగుటచేఁ బాండురంగ మాహాత్మ్యమున నీవిధముగాఁ బొడసూపుటయే యున్నఁదగు పద్యములు గానరావు. ఈసాధనములన్నియును రామలింగఁడే రామకృష్ణుఁ డయ్యెనను సిద్ధాంతమును నిర్వివాదముగా నెలకొల్పఁగలవని నానమ్మకము.

ఇంకొక సాధకము.

ఇన్ని సరిపడినను నుద్భటారాధ్యచరిత్ర రచనాకాలమును, పాండురంగ మాహాత్మ్యరచనాకాలమును నొక్కపురుషుని జీవితపరిమాణమునందుఁ బొందనివిగా నుండినచో నీసిద్ధాంత మెల్ల వమ్మయి పోవలసినదే యగును. ఆచిక్కు లేకుండ నదియుఁ గూడ నమరుచున్నది. ఒక్కనికే రెండుపేళ్లను సిద్ధాంతము నిర్వివాదముగా నిల్చుచున్నది.

ఉద్భటచరిత్ర రచనాకాలము.

కొండవీటి దుర్గాధ్యక్షుఁడుగా నున్న నాదిండ్ల గోపమంత్రికడ ముఖ్యోద్యోగియైన యారెవేమమంత్రి యుద్భటారాధ్యచరితము కృతి గొన్నాఁడు. అదియెల్లఁ గృత్యవతరణికలోఁ జూడఁదగును. శ్రీకృష్ణదేవరాయఁడు క్రీ. 1515 సం॥ కొండవీడు జయించెను. అదిమొదలుగాఁ గృష్ణరాయల యేల్బడి లోఁబడినది. రాయలమంత్రియగు సాళ్వ తిమ్మరసు కొండవీటిపాలనమును దన మేనల్లుఁడగు నాదిండ్ల గోపమం

* ఘటికాచలమాహాత్మ్యము తెనాలి రామకృష్ణకవి రచితమయినను నది యాతని మనుమనికాలమున (ఆమనుమని పేరులేదు) ఖండోజీరాయఁడను మహారాష్ట్రునకు గృతియీయఁబడినది. కాన యందుఁ గృత్యవతరణిక రామకృష్ణుని రచనము గాదు. రామకృష్ణుని విషయము నందేమియును లేదు. అది కలావతీ ముద్రాక్షరశాలలో 1902 సం. ముద్రితమయ్యెను.

త్రి కన్యనిచ్చెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుఁడు. గోపమంత్రి క్రీ. 1517 న దేచమంత్రి కొకయగ్రహారము నొసఁగెను.

దేచమంత్రి శైవాచార పరాయణుఁడు. ప్రోలనారాధ్యుని వంశమువాఁడగు చంద్రశేఖర వాచంయమీంద్రుని శిష్యుఁడు. మఱియు మహావిద్వాంసుఁడగు లొల్ల లక్ష్మీధరపండితునకు శిష్యుఁడు. ఆలక్ష్మీధరుఁడు కటాక్షింపఁగా శివపంచస్తవి కితఁడు వ్యాఖ్యానము రచించెను. అందు:—

శ్లో. నాదిండ్ల గోపనృపతే ర్గూరకేవ ప్రధానతా
క్వచిద్దక్షః క్వచిన్మైత్రీ క్వచిత్కర్మః క్వచిద్యశః॥

* * * * *

.........యస్యాదస్త్రీశమాదా, దఖిలమనుపతి
స్స్వామం శ్రీచంద్రమౌళి ర్జయతి గురువరః, ప్రోలనా...

(ఈ గురుపరంపర ఉద్భటారాధ్యచరిత్రము [illegible] గ్రంథావసానమును గూడఁ జూచునది.)

“పచాయం దేచయామాత్యో మహిమా స్తవపంచికామ్
లక్ష్మీధర కటాక్షేణ కురుతే గురుతేజసా॥”

దేచమంత్రి గోపమంత్రిచే సగిరాహరాది సమ్మానములఁ బడసి ప్రఖ్యాతుఁడయినపిదపనే యుద్భటచరిత్రము కృతినందియుండును. ఆ కాల మించుమించుగా క్రీ 1525 అని తలఁపవచ్చును. దీనిచే తెనాలి రామలింగకవి కృష్ణదేవరాయలసభలో నున్నాఁడన్న లోకప్రతీతి సదాధారమయి సంరక్షితమగుచున్నది.

‡ పాండురంగమాహాత్మ్య రచనాకాలము.

పాండురంగమాహాత్మ్యము విరూరి వేదాద్రిమంత్రి కంకితమయినది. ఆ వేదాద్రిమంత్రి కందాళ యప్పలాచార్యుల శిష్యుఁడు.

‡ శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు “తెనాలి కవులు” అను పేరు 1914 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వ్రాసిన వ్యాసమున పాండురంగమాహాత్మ్య రచనాకాలమును జక్కఁగా నిర్ణయించినారు, దాని సారమే ఇక్కడ చూపఁబడినది.

మాంగయతిగురువరాజు కుమారుఁ డగు చినవెంగళభూపాలునొద్ద ప్రధా నకవియు. చిత్రభారత కృతిపతియగు శ్రీపెద్దతిరుమలయ్య, శైవశతకర్త యైన సత్ప్రియుఁడగు సారంగతమ్మయ్య యితఁడు, నీ కందాళ యప్పలాచార్యులకు శిష్యులు. క్రీ 1541 శార్వరి నామ సంవత్సరమున గండికోట ప్రభుత్వ కందాళ యప్పలాచార్యులకు భూదాన మొసఁగిన శాసనము గలదఁట. దీనిఁబట్టి పాండురంగ మాహాత్మ్యరచనాకాలము మించుమించుగా క్రీ 1550, 1560 ఆగునని తలంపవచ్చును. మఱియును పాండురంగ మాహాత్మ్యమునందు రామకృష్ణునిచే

## భట్టరు చిక్కాచార్యుఁడు.

తన గురుఁడుగా స్తుతింపఁబడినాఁడు. ఈచిక్కాచార్యునకుఁ బలువు రాంధ్రకవులు శిష్యులయి యుండిరి. చాతుర్వాటికామాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచియించిన లింగముకుంట-రామకవి (ఈతఁడు తెనాలి రామకృష్ణకవి యనువాఁడు) యును నాతనితమ్ముఁ డగు లింగముకుంట తిమ్మకవియును నీ చిక్కాచార్యులకు శిష్యులు.

క. గురురాయ భట్టభద్రుని, పరిహారక శ్రీరంగనాయకాంశభవు భ
ట్టరు చిక్కాచార్యుల సుస్తుతులఁ దలఁచి యనుగులకు నతుల్ గావింతున్.

[లింగముకుంట రామకవి.]

సీ. శ్రీవైష్ణవహితుఁడఁ జిక్కాయభట్టుకు, శిష్యుఁడ— [లింగముకుంట తిమ్మకవి.]*

మఱియును రామకృష్ణకవులచేఁ గామందకము కృతి గొన్న వాఁడు కొండ్రాజు తిమ్మరాజుకొమరుఁ డగు వెంకటాద్రియు నీయాచార్యుని శిష్యుఁడే.

క. శ్రీవరవస్తుపరిక్కాచార్య వర్య శిష్య యతులిత శౌర్య
శ్రీమద్వర్య గుణా,త్మాచల జయుఁబలిత ధైర్యజయాత్మక నిధీ!

[కామందకము కృతిపతిసంబోధనము.]

---

* సులక్షణసారకర్త (లింగముకుంట తిమ్మకవి) అప్పకవికంటెఁ దర్వాతి వాఁడని కో. వి. గాను వారియుట సాధికము.

మొదలగు సీతాపరిణయకృతిపతి, పాండురంగమాహాత్మ్యకృతిపతి యగు విరూరి వేదాద్రిమంత్రిసోదర ప్రభుఁడైన పెదసంగభూపాలునకుఁ జెల్లెలి కొడుకు. శా. 1505, క్రీ 1584 స్వభానువత్సరమున వేంకటరామకృష్ణకవులచే నా కొండ్రాజు తిమ్మరాజుకొడుకగు వేంకటాద్రి కామందకకృతి నందుకొన్నాఁడు.

మ. రమణీయంబుగ శాలివాహశకవర్షంబుల్ గడంగె సహ
స్రిమ వేదాఖ్యము నాఱునై వెలయఁగాఁ జొప్పింబడింగించి రా
ర మహి తిమ్మయ వేంకటాద్రిప్రభు పేరన్ జేక్కఁ గామందకీ
యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభాన్వబ్దంబునన్ బూర్తిగాన్.

వీరేశలింగముగారు పాండురంగమాహాత్మ్యరచనాకాలము క్రీ. 1565 ప్రాంతమునందుగా నగునని చెప్పుచున్నారు. అట్లగుఁ దెనాలి రామలింగకవి యించుమించుగా క్రీ. 1525 ఉద్భటచరిత్రమును, పాతిక ముప్పదియేండ్లకుఁ బాండురంగమాహాత్మ్యమును రచించి యుండునని చెప్పవలసియున్నది. ఈకవి తమ్ముఁడగు నన్నయకవి సుదక్షిణాపరిణయరచనాకాలము కూడ నిందువలన నేర్పడుచున్నది. ఇంకను పెక్కుమార్గములచే గూడ మన కవివర్యుని కాలమును నిర్ణయింప వచ్చునుగాని యామార్గములు కొంత ప్రాంతరియుగముగానుండుటచేతను, ఇప్పటికి చెప్పిన కాలమునకే చేరువగానుండుటచేతను విడనాడినాఁడను.

కవిస్తుతులు.

నేఁ జూచినంతవఱకుఁ గవిస్తుతులలో 'రామలింగకవి' యన్న పేరే కానవచ్చినది. నమ్మఁ దెబ్బిపెట్టుకొన్న రామకృష్ణనామము ప్రాచీనకాలమునఁ బ్రఖ్యాతము కాలేదు కాఁబోలును! పాండురంగమాహాత్మ్యప్రౌఢిమ ప్రఖ్యాతమైన తర్వాత రామకృష్ణనామముగూడ రహికెక్కినది.

ఉ. రంగుగఁ బాండురంగని తెఱంగలరంగ రచించి చెప్పె వి
ఱ్ఱంగ ఫలోక్తులన్ నృహరి గరంగ నొసత్పు హరాంగము నింగి ము

ట్టలగ మెలఁగు కేరళపుఁ గడంగి చెలంగు నఖండసద్యశో
లింగుని రామలింగ కవిలింగకళానిధినిన్ గణించెదన్.

[పాణ్డురంగమాహాత్మ్యము-పిల్లారి నరసింహకవి.]

క. శృంగార రసాలింగిత, రంగత్కవితా నదీతరంగము హృదయ
త్వంగద్భుజంగ మాంగద,లింగమ్మ తెనాలి రామలింగముఁ దలఁతున్.

[వృషభచరిత్రము-సరస్వతీసోమయాజి]

పై పద్యమునందు లింగధారియనియూడఁ జెప్పఁబడుచున్నది.

„రంగనాథుని రామలింగకవిని" [కూర్మపురాణము, రామలింగకవి.]

„రామ, లింగకవి రామభద్రుల లీలఁ బ్రబంధ" [అధ్యాత్మరామాయణము, శరభన కవి.]

„భీమకవి రామలింగని" [చంద్రరేఖావిలాపము, జగ్గన.]

ప్రబంధరత్నావళిలో తెనాలి రామలింగకవి కృతులు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము ననువానినుండి కొన్నిపద్యము లుద్ధరింపఁబడినవి. వానిఁగూర్చి ముందుఁ దెలుపుదుము. అందును రామలింగనామమే యున్నది. మఱియు నీచాటుపద్య మున్నది—

ఉ. లింగవిషిద్ధుఁ గల్వల చెలింగని మేచకకంధరుం త్రిశూ
లింగనిఁ సంగరాళి లవలింగని కర్దమదూషిత స్మృతా
లింగని గృష్ణచేలుని హలింగని పేలకచున్ విధాతృనా
లింగని రామలింగకవి లింగనికీర్తి హసించు దిక్కులన్.

అప్పకవి మొదలగువారు మఱియుఁ బెక్కురు రామలింగనినే పేర్కొనిరి. అయినను అతని యుల్లుఁడగు లింగమకుంట రామకవియు, మనుమఁడగు రామభద్రకవియు రామకృష్ణనామమును బేర్కొనిరి.

చమత్కారికామాహాత్మ్యము, ఆనంద కానన మాహాత్మ్యము నను కృతులలో:—

సీ. శ్రీరామసేవాప్రసిద్ధుఁ గాశ్యపగోత్రు, శుభదకాత్యాయనసూత్రపాత్రు
లలితచారిత్రుఁ గాళయమంత్రికిని గోప,మకును దౌహిత్రు సత్కవిపౌత్రు
తిరుమలాంబాగర్భవరవార్ధి పూర్ణేందు, ధన్యాత్ము లక్ష్మప్రధానపుత్రు
నిజపాలకజనకనిష్ఠాగరిష్ఠు రామసచివలబ్ధ రామజనధుర్యు

గీ. రామకృష్ణాఖ్యజాతాతఁ బ్రకటవిభవు, శుక్లయజురర్థ్యయనుఁ బేర సూరిమాచ
యానుజానిఁ బెమ్మక్కవిధి కగ్రజాతు, ననఘు లింగమకుంట రామార్యు నమ్ము. *

ఇట్లు అల్లుఁడగు రామకవియుఁ బూర్వోదాహృతపద్యములన మనుమఁడగు రామభద్రకవియు, రామకృష్ణనామము పేర్కొనుటకు వారు వైష్ణవమతమం దెక్కువగా నభినివేశము గలవారగుట కారణము గావచ్చును. వారి వైష్ణవమతాభినివేశ మాయాగ్రంథములఁ జూడవచ్చును.

### మఱికొన్నికృతులు.

తెనాలి రామలింగనికృతులు మఱిరెండు తెలియవచ్చుచున్నవి. వానిపేళ్లు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము. ఆప్రబంధము లిప్పుడు గానరావుగాని, వానినుండి కొన్నిపద్యములు ప్రబంధరత్నావళిలో నుద్ధృతములయినవి. వానినాగ్రంథమునఁ జూడఁదగును. ఇవిగాక పాండురంగ విజయమని మఱియేమో అని యీకవికృతు లున్నట్లు కొందఱు పేర్కొందురుగాని వానివిషయము నమ్మఁదగినది కాదు.

### కథలు.

తెనాలి రామలింగని కథలని దక్షిణ హిందూదేశమెల్లఁ బ్రఖ్యాతికెక్కి పెక్కుకథలున్నవి. వానిఁగూర్చి మనమేమియుఁ జెప్పఁజాలము. అతఁడు హాస్యచతురుఁడై యుండవచ్చును. నిజముగాఁ గొన్నికథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియు ననేకాద్భుతకథ లాతనితలకుఁ దగిలించుచు నుందురు. పెక్కుకథలు క్రొ

* ఆనందకాననమాహాత్మ్యములో 'నిజపాలకజనక' అనుచోట "నిజజనకాగ్రజ" అనియున్నది. దీనిచే నాతఁడు తనపెద్దతండ్రికి దత్తుఁ డయ్యెనని తెలియనగును. లింగమకుంట రామకవి తెనాలి రామకృష్ణకవి యల్లుఁడని లింగమకుంటవా రెల్లరు నేఁటికిని జెప్పుచున్నారు. నేఁడు లింగమకుంటవారి యల్లురగు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారివల్ల తొల్త నిది విని తర్వాత లింగమకుంటలో విచారించి రామకవికృతుల సంపాదించి యుండుటఁ జూచి యిది తథ్యమని నమ్మితిని.

ష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చు రామలింగఁడు రాయల సమకాలికుఁడే. కొన్నిట నవి సంభావ్యములుఁగ గానవచ్చును. చాటుపద్యమణిమంజరిలో తెనాలికవికి సంబంధించిన చాటుధారలఁ గొన్నిటిని చేర్చినాఁడను. కొత్తకొక్కుటకు నెక్కుడ చూపుచున్నాఁడను.

క. ఓ మువ్వ్రలా! మంచుజ్ఞ, వేయేల మకారకొమ్ము విఠకవిగానిన్
వా యెత్తకుంటఁ జేసిన, వా యెత్తదు రామరాజవసుధేశునకున్.

అళియరామరాయనికి వాయురోగము వచ్చెనట! అంతఃపురస్త్రీలాతనికి మందులనిప్పింపఁ దంటాలు పడుచుండఁగా రామలింగఁడీపద్యమును జెప్పినాఁడట. మకారకొమ్ము విఠకవిగాఁ దలఁగా మూర్తికవి. ఆతని వాయి=నోరు, ఎత్తకుండఁ జేసినచో రామరాయలకు వాయి=వాయురోగము, తలమూపదని పద్యార్థము. మూర్తికవి విమతవిత్వనరోగముచే రాయలకు రోగమువచ్చెనని స్త్రీలను నమ్మించి యాతని యువనోత్కగ్రభవము నూడఁగొట్టించుట కెత్తిన యెత్తుగాఁబోలునిది!

ఇఁకఁ గవిసమయమును విడిచి ప్రస్తుతగ్రంథమును గైకొందము. శైవాచార్యులలో నొక్కఁడయిన యుద్భటారాధ్యుల చరిత్రమిందు వర్ణితమయినది.

ఉద్భటుఁడు.

పాల్కురికి సోమనాథకవి రచియించిన బసవపురాణములో సప్తమాశ్వాసమున నీయుద్భటుని చరిత్రము వర్ణితమైనది. ఆకథనే మూర్తికవి ప్రపంచించి ప్రబంధముచేసినాఁడు తెలుఁగున మల్లికార్జునపండితారాధ్యుఁడును, నన్నెచోడుఁడును నుద్భటుని నుతించిరి.

క. నాఁటిలీలా స్తవరచనా, స్థిరనియమమహాభక్తిఁ దనదు దేహముతోడన్
నట్టుచిరవిమానమున నీ, పురమున నుద్భటుఁడు కీర్తిఁ బోఁడె రుద్రా!

[శివతత్త్వసారము.]

క. క్రమమున నుద్భటుఁడు గవి,త్వము మెఱయఁ గుమారసంభవము, పాలం
కారము, గూఢవస్తుమయా,కా,వ్యముగా వార(ర?)లీల,చెప్పి వారు మెప్పించెన్.

[కుమారసంభవము.]

ఈపద్యములఁ బట్టి యుద్భటుఁడు వారలీల, కుమారసంభవము, అలంకారగ్రంథము (కావ్యాలంకారసంగ్రహము) రచించినవాఁడని తెలియుచున్నది. ఇందు కావ్యాలంకారసంగ్రహ మొక్కటి తక్కఁ దక్కినవి యిప్పుడు దొరకకున్నవి. అతని కుమారసంభవమునుండి కొందఱు ఆలంకారికులు కొన్ని శ్లోకముల నుదహరించిరి. * ఉద్భటుఁడు కాశ్మీర రాజగు జయాపీడునిసభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. 779 నుండి 813 వఱకు) రాజతరంగిణిలో నున్నది.

ఆంధ్రకవి ప్రణీతమగు శివకవులలోఁ జేరినట్టి మన కథానాయకుఁ డీతఁడే యనుటకు సాధకములుగాని యీకథలో నాగ్రంథముల స్మరణము లేకపోవుటయు, కాలము సరిపడకపోవుటయుఁ గొంత బాధకముగ నున్నది. ప్రబంధములను ద్భటుఁడు ముంజభోజునికి శైవదీక్ష నొసఁగిన గురువుగాఁ జెప్పఁబడినాఁడు. ముంజభోజుఁడు దశమశతాబ్దివాఁడు. ఉద్భటుని గ్రంథము లీభోజుని కంటెను బూర్వకాలముననే పుట్టినవి. ఈయుద్భటారాధ్యచరిత్రలో ముంజభోజుని పేరున్నను దీని కాకరమయిన బసవపురాణమున భోజుఁడనిమాత్రమే యున్నది. పలువురు భోజులున్నారుగాన యీతఁ డాకాలమువాఁ డయినను గావచ్చును. ముంజభోజుఁడనుట రామలింగకవి స్వకల్పితముగా నున్నది యప్రమాణమని త్రోసివేయఁ వచ్చును. మఱి ది గొండివారని యిప్పు డాంధ్రదేశమునఁ బ్రఖ్యాతులుగా నున్న యారాధ్యబ్రాహ్మణుల కీయుద్భటారాధ్యుఁడు మూలపురుషు

* వల్లభదేవుని కుమారసంభవము పీఠిక చూడుఁడు.

డని యీపద్యబంధము సంభవము గాదు. ఆయుద్భటునిదగ్గఱనుండి మని గొంపవారిపంచతంత్రమునుగూడఁ గొంతగ్రంథాంత[illegible] గానవచ్చుచున్నది. ఈవంశక్రమము పాల్కురికి సోమనాథుని గ్రంథమునఁ గానరాదు.* కర్ణాటభాషలోఁగూడ నుద్భట చరిత్రములు గలవు. సోమరాజకవి జనవాంఛకవి యనువారిద్దఱు వానిని రచించిరి. పాల్కురికి సోమనాథుడు కుమారపాలఘూర్జరునిదిగాఁ జెప్పినకథనే కర్ణాటకకవులుద్భటునికథగాఁ జెప్పిరి. ఆకర్ణాటకకవులకంటె మునుపే సోమనాథుఁడు ...రుఁడు. కుమారపాలున కుద్భటదేవుఁ డని నామాంతరముగా నాయుద్భటదేవచరిత్ర పీఠికలో శ్రీశ్యామాచార్యులుగారు వ్రాసిరి. అది యెట్లో? మల్లికార్జున పండితారాధ్యుఁడు సోమనాథుఁడు, వారి నిర్వురను పేర్వేఱుగాఁ జెప్పుకొనిరి. కుమారపాలుని చరిత్రమున నాతని కా నామాంతర మున్నట్టు చెప్పరయిరి. పాల్కురికి సోమనకథ చెప్పిన రచియింపఁబడిన యీయుద్భటారాధ్యచరిత్రమునకును, నాకర్ణాటప్రబంధములకును నేమియు సంబంధమును గానరాదు.

---

* చంద్రశేఖరగురునివఱకు నావంశక్రమమున్నది. ఈచంద్రశేఖరుఁడే దేచయమంత్రి గురుఁడగునని నేననుకొనుచున్నాను.

# విజ్ఞప్తి

శ్రీ ఉద్భటారాధ్యచరిత్ర మనెడి యీ పవిత్రగ్రంథము తెనాలి రామలింగమహాకవి రచించెనని మాతండ్రి మున్నగువారివలన విని యుండి యీ చరిత్రము మా మూలపురుషుని దివ్యచారిత్రము కగుట నే నీగ్రంథసంపాదనమునకై భగీరథప్రయత్నము లొనర్చితిని గాని "కష్టః ఫలేన హి పునర్నవతాం విధత్తే" అను కాళిదాసోక్తి ననుసరించి గ్రంథసంపాదనాయాసము నిందు విస్తరింపక గ్రంథమును సంపాదించి ప్రకటింపఁగల భాగ్యము కలిగినందులకుఁ గలిగిన నా సంతోషము నింతని వివరింపఁజాలక మనవిఁ జేసికొనుచున్నాఁడను.

ప్రప్రథమమున నీచరిత్రము నైజాం మండలమునుండి సంపాదించి నాకొసంగినవారు మన్మిత్రులును వేములపల్లి గ్రామవాస్తవ్యులును అగు నూకల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీరొసంగిన తాళపత్రగ్రంథము శిథిలావస్థనంది మఱియొక ప్రతి యుండినఁగాని ప్రతి చేయుటకు వలనుపడని స్థితిలోఁ బ్రత్యంతర మొసంగినవారు అస్మద్వంశమాన్యకాయమానులును విద్వద్వరేణ్యులును తాడికొండ వాస్తవ్యులునగు బ్ర॥ ముదిగొండ నాగలింగశాస్త్రిగారు. ఈ రెండవ ప్రతియందు 1, 3 ఆశ్వాసము లొకింత శిథిలమై యున్నవి. ద్వితీయాశ్వాస మసలే లేదు. ఈ 1, 2 ప్రతులసంప్రతింపుతోఁ గొఱతపడిన పద్యభాగము లట్లే యుంచి లభించినంతవఱకున్న దున్నట్లు నొకప్రతి నెత్తి వ్రాసితిని. తదుపరి నే నిద్దాని పరిష్కరణ మెట్లు చేయవలెనని విచారించుచున్నెడ శుభయశాస్త్రజ్ఞులును భోగేశ్వరసత్యవతుల్యాఖ్యానాది గ్రంథరచయితలును పెదనవాస్తవ్యులునగు బ్ర॥ మల్లవల్లి మల్లికార్జునశాస్త్రిగారు లేఖకప్రమాదముల సవరించి లుప్తభాగముల చాలవఱకుఁ బూరించి దయచేసిరి. అనంతరము దీని ముద్రింపించు ప్రయత్నములో నే నున్న సంగతి విని సరస్వతీపత్రికాధిపతులైన మహారాజరాజశ్రీ రాజా వాసిరెడ్డి శ్రీసద్గా సదాశివేశ్వరప్రసాద్ బహదర్ జయంతిపురం రాజాగారు గురువంశమునకు మూలకందమైన నీయుద్భటారాధ్యచరిత్రము నత్యంతగౌరవభావముతోఁ దమపత్రికయందుఁ బ్రకటింప నుద్యుక్తులై యుండ నింతలో భాగ్యవశమున మా మూక్త్యాలసంస్థానమును దర్శింపవచ్చిన సుప్రసిద్ధవిద్వత్కవివరేణ్యులును మన్మిత్రులునగు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ యుద్భటచరిత్రమును జూచి తెనాలి రామలింగని కవిత్వమాటఁ గనుంగొని సంతసించి పురాతనగ్రంథములనిన సహజోత్సాహవంతులగు శాస్త్రిగారు మాప్రార్థనముపై గ్రంథపరిష్కారమున కియ్యకొని చక్కఁగఁ బరిశోధించి కవిహృదయ

మొదలింగినవిలేఖకుల్చే పూరణములు సంస్కరించి మఱింత మెఱుఁగుపెట్టి యటుతాక పాండురంగమాహాత్మ్యాదికృతులు రచించిన రామకృష్ణుఁడే రామలింగకవి యని సిద్ధాంతీకరించు విపులమైనపీఠిక వ్రాసియొసంగిరి. నా కీగ్రంథసంపాదనమునకుఁ దోడ్పాటు గావించిన బ్ర॥ మూలూరు సుబ్రహ్మణ్యశాస్త్రిగారికిని బ్ర॥ ముదిగొండ నాగలింగశాస్త్రులవారికిని సంస్కరించి ప్రకటనావశ్యకతల్ల వెలువర్చిన బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారికిని బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారికిని కృతజ్ఞతాభివందనశతంబు లర్పించుచున్నవాఁడను.

ఈచరిత్రమును తమసరస్వతీపత్రికయందుఁ బ్రకటింపించి నా కీగ్రంథమును ముద్రింపించియొసఁగిన మ॥ రా॥ రా॥ శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహదర్ గారు ఇతోధికసర్వైశ్వర్యవిరాజమానులై వంశాభివృద్ధి నొంది యలరుటకు నస్మదుపాస్యదైవమగు శ్రీయుమామహేశ్వరతత్త్వమును బ్రార్థించుచున్నవాఁడను.

ఏమహానుభావులకడనైన నీయుద్భటారాధ్యచరిత్ర యుండిన దయచేసి రేని తప్పులుంగలలోపములు ద్వితీయముద్రణమున సవరించి వారికి ముద్రితప్రతుల నొసఁగి కృతార్థుఁడ నయ్యెదను.

బుధజనవిధేయుఁడు.

ముక్త్యాల.　　　　ముదిగొండ బసవయ్యశాస్త్రి.





# ఉద్భటారాధ్యచరిత్రము



## ప్రథమాశ్వాసము.



శా. ... ... ... ...

... ... పాదాంభోజుఁ డద్యాత్మవి

ద్యావిశ్రాంతుడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతుం జేయు భ

ద్రావాసుం డగునూరదేవప్రభు (నిత్యశ్రీయుతుం జేయుతన్.) 1

మ. ... ... ... ...

ణ్ణమనుద్భుక్ష్ణరత్నదీప్తిలహరీసిక్తాంగగండస్థలే

ఖ మృగాక్ష్యంతరదత్తనూతనసఖాంకం బంచు సంకించునా

హిమశైలాత్మజ ... ... ... 2

ఉ. ... ... చూడామణికాంతి పర్వ ని

త్యాకరరత్నగైరికమహాద్యుతిఁ బోల్పగునీలశైలముం

డీకొను మేను మేటిజగతీధరధారి మరా ...

... ... ... ... 3

ఉ. అంచితపక్షపాతగతి నారయఁ గూడుట గల్గి శారదా

చంచలనేత్రి హంసిక్రియఁ జామనిజాసనపద్మమందుఁ గ్రీ

డించ సుఖించుఁ బోత్రి ... ... ...

... ... కంబుగ సన్నయమంత్రి దేచనిన్.

సీ. సజలజలాహకశ్యామమోహనమూర్తి, ఛవి కాళికి నేత్రపర్వ మొసఁగ

పీరరసాం ... ... ... ...

... ... లంబులు, నెలపూవు నమ్మలంపుఁగొనెమిఁ బోల్పఁ

దరళదంష్ట్రాధాళధళ్యంబులును భూమ్యణప్రభాంకురము లున్నతిఁ దళిర్పఁ

గీ. గొంటెపటి ... ... ... ...
... శ్రీవీరశరభమూర్తి, ప్రోచు నూతన్నధీమణి దపమంత్రి. 5

చ. అమృతకరావతంసుకలశాంపలియేటిజాలంబుఁ గ్రోలి తుం
డము గొ ... ... ...
... ... ... యుగ్ర వి
భ్రమము వహించుహస్తిముఖుఁ ♦ బ్రార్థన చేసెద నిష్టసిద్ధికిన్. 6

ఉ. అద్వైతకర్మకౌశలసమంచితు మానసపద్మకేలితో
శుద్ధజ ... ... ...
... ... ... ణిన్
సాధ్వనుభావు మద్గురుఁ బ్రసన్న భజించెద శైలనాహ్వయున్. 7

మ. కలశాంభోనిధియాఁడుబిడ్డ శశికిం ♦ గారాబుతోఁబుట్టు .. ,
... ... ... ...
... ... నిరతైశ్వర్యం బవార్యంబుగా
నలఘుప్రాభవు నూతయన్నవిభు దేశామాత్యు నిత్యోన్నతున్. 8

సీ. సింహా ... ... ... ... ...
... ... భోజ, సైంధవీకృత మదస్వారసాంసి
ప్రియసఖీకృతనుతప్రియదపాండురకేకి, సరసీకృతాంభోజజాతవ (దన)
... ... ... ... ...
గీ, ... ... ,రణిత మణిమయవీణావితతరమ్యంకి (?]
యా సమాక్షేసపన్ప్రత్యాస్తాంతరంగ, శారదా దేవి మతిఁ గృతిశ్వరున కొసఁగు.

శా. సంసా(రాహ్వయసింధు)పోతము జగత్సంబోధదీపాంకురున్
కంసారాతిపదాబ్జబంభరము సాక్షాత్పద్మగర్భున్ బుధో
త్తంసంబున్ శ్రుతిసంకరోద్దళనపాదక్షీరభేదక్రియా
హంసంబున్ బరిశీలితస్మృతిరసున్ ♦ వ్యాసున్ బ్రశంసించెదన్. 10

కం. శ్రీరామాయణదుగ్ధాంభోరాశిసుధామయూఖు ♦ బుధవినుతగుణో(దా)
దా(ధా)రు నఘమత్తవారణ, వారణరిపుఁ బ్రస్తుతింతు ♦ వాల్మీకిమునిన్. 11

ఉ. గ్రాంథికసన్నుతప్రతిభఁ ♦ గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లుగ్గడించి ఫణిరాట్పరికల్పితశాస్త్రవీధికిన్
బంధువు లైనసత్కవులఁ ♦ బ్రార్థన చేసెద దుష్ప్రబంధసం
బంధమహాంధకారఖరభానుగభీరవచోమచర్చికన్, 12

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, విశిష్టసత్కవికీర్తనంబును బరిఢవించి యొక్క ప్రసిద్ధప్రబంధరచనాకౌతూహలంబు మనంబునం బెనంగొని యుండునవసరంబున. 13

సీ. మహితమూలస్థాన మల్లికార్జునశిరస్స్థలచంద్రచంద్రికాధవళిమంబు
చెదలువాడపురీశశ్రీరఘూద్వహభుజాస్తంభరక్షణవిభాసంభృతంబు
వేపంజరుకుఖితదాగోదితపద్మసౌగంధికగంధపాణింధనమంబు
రాజబింబాననారాజితగాంధర్వమాధురీసాగరీతీధరంబు

గీ. కరటికటనిర్గళద్దానవిరళనికమనగ్రామాతఝ్మష్టిజంబాలితాఖి
లావనీపాలమందిరప్రాంగణంబు, గుణసమృద్ధులనయిదోడు కొండవీడు. 14

మ. పరగన్ వారిధివేష్టితాఖిలమహీభాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసనమై శుభాయతనమై పద్మోల్లసత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుచు భద్రోద్యోగి నాచెండ్లగో
పరసాధీశుఁ డశేషబంధుకుముదప్రాలేయధామాకృతిన్. 15

సీ. భూధురంధరభావమున భోగిపతి యయ్యు, విపరీతరాసక్తి వృద్ధిఁ బొంది
పరవిక్రమప్రౌఢి నరసింహుఁ డయ్యును హిరణ్యకశిపుస్ఫూర్తి గాంచి
దివ్యభోగవ్యాప్తి దేవతావిభుఁ డయ్యు, బలపోషణఖ్యాతిఁ బరిఢవిల్లి
పరిచురకారుణ్యసంపద రాఘవుం డయ్యు, శివధర్మపాలనస్థితి వహించి

గీ. బాణబాణాసనస్ఫూర్తి ద్రోణుఁ డయ్యు
నవ్యపాంచాలలక్షణోన్నతి వహించి
జలధివలయిత వసుమతీస్థలమునందుఁ
గొమరు దీపించు నాచెండ్లగోపవిభుఁడు. 16

సీ దరహాసచంద్రికాధావళ్యధళ్యంబులు, భుజగేంద్రకాంతాకపోలములకు
తారహారచ్ఛటాభాగధగ్యంబులు, చారణకామినీస్తనములకును
సంఫుల్లమల్లికాచాకచక్యంబులు, గంధర్వమదవతీకబరికలకు
నవచందనాలేపనైగనిగ్యంబులు, దివిషన్నితంబినీదేహములకు

గీ. ధవళధామసుధాకారదాపక్షీర
దరసుధావారినిధిసుధాంధుకరీంద్ర
సాంద్రతరకాంతివిభ్రమసంగతములు
తిమ్మవిభుగోపమంత్రిసత్కీర్తిరుచులు. 17

సీ. కరవాలకామారి ♦ కరిపధూళయనక్షజ్జలము హాలహలభో[illegible]ము గాఁగ
ప్రచురదానాంబుధా♦రాపద్మ కర్ణిహస్తంబులు క్షీరనీర♦జములు గాఁగ
అకలంకసత్కీర్తిసురా♦ళికిఁ జతుష్పృథివీధి, సాంద్రపయఃపూర్ణ♦సరసి గాఁగ
గుణమౌక్తికములకుఁ ♦ గోవిదశ్రీసీమ, లకుటిలగుప్తిరే♦ఖలు గాఁగ
గీ. భూమి సప్తార్ణవీసప్త♦కీమనోజ్ఞ, సర్వసర్వంసహాపూర్ణ♦చంద్రవదన
రాణివాసంబు గా ఖ్యాతి ♦ రాసికెక్కె, గురుయశోహారి నాదెండ్ల♦గోపశౌరి.

సీ. అరిపురజయలక్ష్మి ♦ హరునిఁ బోలెనె కాని, తగలందు విషధర♦త్వంబు నింత
సంపూర్ణతరకాంతిఁ ♦ జంద్రుఁ బోలెనెకాని, దోషాకరోన్నతి♦దొరలఁ డెందు
నిజభుజాబలరేఖ ♦ విజయుఁ బోలెనె కాని, భీమోన్నతస్ఫూర్తిఁ ♦ బెరుఁగనీఁడు
గాంభీర్యమునఁ బాల♦కడలిఁ బోలెనె కాని, భంగసాంగత్యంబుఁ ♦ బట్టఁ డెద్ది
గీ. యఖిలదుష్క్రాంతిప్రవచనము♦దాఁప తారుఁ
డార్త్రపంకజసీక్షివి♦హారిశౌరి
కీర్తి గంగాపవిత్రిత♦క్షితితలుండు
గుణసముద్రుండు నాదెండ్ల ♦ గోపమంత్రి. 19

ఉ. ఆహవకౌశలప్రహసి♦తార్జునతన్ సముదీర్ణధైర్యరే
ఖాహృతమేరుసారత మ♦హాద్భుతుఁ డై గుణకీర్తి తేభర
శ్రీహరుఁ డై చెలంగునల♦గోపనమంత్రికి రాజకార్యని
ర్వాహకుఁ డూరదేచసచి♦వప్రవరుండు వలెర్చు నుర్వరన్. 20

సీ. తనదానవిభవంబు ♦ ధనదానవ్యాప్తి, శ్రీణనపరిక్రియఁ ♦ జౌక పఱప
తనవచశ్శుద్ధి శాం♦తనవపౌత్రాదులం, తటివారలకు నద్భు♦తం బొనర్ప
తనమూర్తి చూచినం♦తన మూర్ఛములు నంచి, దర్పితారాతిబృం♦దములు దలఁక
తనమనస్థితి పురా♦తనమహామునిమ్యగ్య, మగుశోభత త్వంబుఁ ♦ దగిలి ప్రబల
గీ. ప్రబలుఁ డై యొప్పు నాదెండ్ల♦భన్యవంశ, దీపతిమ్మప్రధానేంద్ర♦గోపసచివ
రాజ్యసంరక్షణక్రియా♦రక్షబుద్ధి, గోచరుం డూరయన్నయ♦దేచమంత్రి. 21

వ. ఇట్లు మహనీయమనీషిమనఃకమలదివాకరుండును, వివిధవిరోధిహృదయభీకరుండును, రసనాగ్రజాగ్రదశేష విద్యాసందర్భుండును, సభంగురప్రతిభాపద్మగర్భుండును, విశ్రుతవిశ్రాణనవిజితసముద్రుండును, విశుద్ధస్వాంతవిశ్రాంతవీరభద్రుండును, వనీపకవనోల్లాసనవచైత్రుండును, కౌండిన్యగోత్రుండును, సన్నుతసమస్తసుప్తాభోగసంకీర్తనతుండును, నిజభుజాబలవిడంబితకుమారుండును, గృష్ణ

మాంబికాకుమారుండును, శాశ్వతైశ్వర్యప్రకాశమండును నగునాప్రిధానపర
మేశ్వరుం డొక్కనాఁడు. 22

మ. కవులుఁ బాఠకులుఁ బ్రధానులు సుధీమంతుల్ పురాణజ్ఞులుఁ
వివిధార్థుల్ సఖులుఁ బురోహితులు సుజ్యోతిష్కులుఁ జోస్యులుఁ
దశశాస్త్రు ల్గొలువంగ నిండుకొలువై యైవారుహస్థంబుతో
సమధానంబున నుండి శంకరకథావ్యాసక్తి భాసిల్లుచున్. 23

సీ. కౌండిన్యముని రాజమంచలేశ్వరవంశ, పాథోధినవసుధాభానుమూర్తి
బాలగుమ్మలేశపవనయోజన్మయా, ధ్యానధారణసము దాత్మచిత్తు
మానితాయాతయామ (నామ) భాగుల, విపులమహాయజుర్వేదవేది
రామేశ్వరస్వామి రమణీయకరుణాక్ష, శేషపోషితసకల సిరిసమగ్రి

గీ. సహజసాహిత్యమాధురీ సంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశోలక్ష్మి కెలయు
రామధీమణికిని బుత్రి రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యవిద్యానుసరీణు. 24

వ. నన్ను సబహుమానంబుగా రావించి సమున్నతాసనంబునఁ గూర్చుండ నియమించి కర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రంబున నొసంగి తారహారాంగుళీయకంకణకర్ణభూషణపట్టుచేలజిత్తాదివిశిష్టవిస్తారవస్తు ప్రదానపురస్సరంబుగా నిట్లనియె. 25

చ. విలసదయాతయామబహు వేదవివేకపవిత్రభావసం
కలితము లైనవాక్యములఁ గావ్యముఁ జెప్పఁగ నేర్తు వాదికా
వ్యులకవితానిగుంభనస మున్నతిఁ గాంచినవాఁడ వౌదు నీ
వలఘువచోవిలాసనుగు ణాకర రామయలింగసత్కవీ. 26

మ. భవపాశత్రుటనక్షమంబు లగునా ఫాలాక్షుగాథావలుల్
చెవులారన్ వినుచుండ నెప్డుఁ దలఁ దీక్షింపన్ మహాభాగుఁ డ
ట్లవుటన్ మామకబుద్ధి యెల్లపుడు దీవ్యచ్ఛైవశాస్త్రప్రసం
భవసాంద్రామృతసేవఁ దృప్తిఁ గనుచున్ భాసిల్లు నిస్తంద్రమై. 27

గీ. హరునికంటెను దప్పదు లధికు లనుచు, వేదవేదులు విసరింప విందు మొప్పుడుఁ
గాన తద్భక్తసత్కథాఖ్యాత మైన, భవ్యచరితంబు వినువారు ప్రాజ్ఞజనులు.

క. హరభక్తులందు ముఖ్యుఁడు, గురుఁ డధికుఁడు ప్రసిద్ధగుణమణిగణవి
స్ఫురణాభిరామమును నీవ రచింపుము కావ్య మొకటి వచ్చిన కెక్కన్. 29

మ. అని ప్రార్థించిన దేవధీమణికి ని♦స్తారాప్తియుం గీర్తిశో
భనయుక్ భాగ్యసమృద్ధియుక్ జయముఁ దు♦ర్వ్యాసక్తి నిర్ముక్తస
జ్జనతాసక్తతరీతి నాంధ్ర మహా♦సాపద్ధతిన్ బల్కుటన్
వినుతశ్రీగిరిజోద్భటస్ఫుటకథా♦విఖ్యాపనవ్యాప్తియుక్. 30

వ. ఇమ్మహాప్రారంభమునకు మంగళాచరణంబుగాఁ గృతిపతివంశావతారం బభి
వర్ణించెద. 31

## కృతిపతివంశావతారవర్ణనము.

ఉ. ధన్యవివేకశాలి ప్రమ♦థప్రభుపాదపయోజయుగ్మమా
ధ్న్యమనోద్విరేఫపతి ♦ ప్రాభవచఃపరిభూతపండితం
మన్యుఁడు మాన్యకీర్తినిధి ♦ మన్యుపిమారుఁడు వైనయట్టికాం
డిన్యమహాముసీంద్రుఁడు మ♦నీషికులాగ్రణి యొప్పు నెప్పుడున్. 32

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం ♦ దత్యుగ్రకీర్త్యున్నత
ద్యావాపృథ్వ్యవకాశుఁ డీశపదప♦ద్మధ్యానసంధానవి
ద్యావిశ్రాంతుఁడు సత్కృపాభరితశాం♦తస్వాంతుఁ డారాగ్రహా
రావాసుండు పెదన్నమంత్రిమణి కొ♦మ్మాంబామనోభర్తయై. 33

క. ఆదంపతులకుఁ గలిగిరి, భూజనకల్పద్రుమములు ♦ పురహరపూజా
భ్రాజిష్ణు లైలమంత్రియుఁ, దేజోనిధి తిప్పవిభుఁడు ♦ దేవప్రభుఁడున్. 34

క. వారలలోఁ గవిజనమం,దారుఁ డుదారుండు కీర్తి♦ధవళితదిశా
వారణదంతాచలుఁ డగ,ధీరుఁడు ధీరుచిరమూర్తి ♦ తిప్పన వెలయున్. 35

గీ. చెప్పఁ జిత్రంబు శ్రీయారు♦తిప్పమంత్రి,యర్థులకు ధారవోయుట♦కఖిలనదులు
వెచ్చపెట్టంగ నీక్షించి♦వృషభకేతుఁ,డభ్రనది నాఁచికొనియుండు♦నాత్మమౌళి.

చ. ఓసరమహాపత్రినేత్రి యగు♦పేరమకున్ బ్రతివాసరార్చిత
ప్రసవశిలీముఖారిపద♦పద్మయుగుండగు తిప్పమంత్రికిన్
మస్తణయశోవిభూషితస,మస్తదిశావకాశుండు నిర్జరేం
ద్రసముఁడు సంభవించె జిత♦తామసుఁ డన్నవిభుఁడు సొంపునన్. 37

సీ. సింహికాసుతుదంష్ట్రిఁ ♦ జిక్కి నొవ్వనినాఁటి,సంపూర్ణపూర్ణిమా♦చంద్రకాంతి
వెలుచఁ గప్పుఁగొందు ♦ గలఁచి యాడనినాఁటి,క్షీరవారాశిగం♦భీరగుణము
దారుణశరవజ్ర♦ధార యంటనినాఁటి,దైవతావాస్యంబు♦ధైర్యమహిమ
వితతభైరవకరా♦వాతిఁ దళుకనినాఁటి,పద్మగర్భునిప్రతి♦భాభరంబు

గీ. సత్యభామాధిపతి చేతఁ ♦ జలన మొంది, బలిమి దింపనినాఁటికల్పద్రుమంబు
విపరీతంబును దివయుంప నెలయ వెలయు, నూరయన్నప్రధానకం♦ఠీరవుండు. 38

చ. హిమగిరిధైర్యుఁ డన్నవిభుఁ డీశ్వరపెగ్గిడమల్లనార్యు గా
రమకుఁ గుమారి యై రమకు ♦ నద్భుతసంపద సాటియై మనో
రమకులయోగ్యహారమయి ♦ పౌఢి సహించినకృష్ణమాంబ నె
య్యమున వరించి మించె శివుఁ ♦ డద్రిసుతన్ వరియించు కైవడిన్. 39

సీ. సర్వసర్వంసహా♦దుర్వారతరభార, నిర్వాహకభుజుండు ♦ సర్వతయ్య
నీలకంధరహిమ♦నాళీకరిపుహార, కైలాసనిభకీర్తి ♦ యైలమంత్రి
శ్రీచంద్రశేఖర♦వాచంయమేంద్రసే, వాచారుతరబుద్ధి ♦ దేచమంత్రి
కుండలిమండలా♦ఖండదోర్దండాసి, మండలావ్యాప్తవైరి ♦ కొండశౌరి

గీ. యన్నఁ గనఁ గలిగిరి సత్పుత్రు ♦ లన్ననార్యు, భార్యకృష్ణాంబకును నిత్య♦భాగ్యనిధికిఁ
బ్రబలభూపాలకోటీర♦మణిమయూఖ, రాజినీరాజితాంఘ్రినీ♦రేజు లగుచు. 40

క. భూభాగిజంభభేదను, నాభాగదిలీపతుల్య♦నరపతిమాన్య
శ్రీభరితు నూరవర్యతుఁ, బ్రాభవనిధిఁ బ్రస్తుతింతుఁ ♦ బటురగఫణితిన్. 41

సీ. నిటలలోచనజటా♦పటలాంతరమునకు, భాగీరథీపయో♦భారనార
జంభభంజనపురీ♦కుంభివల్లభకర్ణ, సీమకు నభిరామ♦చామరంబు
జలజాతభవవధూ♦స్తనకుంభపాళికి, ననపద్యతరహృద్య♦హారయష్టి
సంపూర్ణపూర్ణిమా♦చంద్రబింబమునకు, విస్ఫురచ్చంద్రికా♦విలసనంబు

గీ. నగుచు జగముల విహరించు ♦ నహరహంబు, నిర్నిరోధవిహారమా♦నితవిభూతి
హత్తియూరయ్యసుప్రధా♦నోత్తమప్ర, వృద్ధసుస్నిగ్ధనవయశో♦విశదకాంతి. 42

ఉ. యాచనకామదుద్రుమ ము♦దగ్రితరాంతరరాతిపక్రియా
మోచనకారణం బఖిల♦భూజనసంతతసత్కృపాలస
ల్లోచనపద్మపుత్రుఁ డతి♦లోకగుణాఢ్యుఁడు నై వసుంధరన్
దేచనమంత్రి యొప్పు జగ♦తీధరకార్యకదత్తచిత్తుఁడై. 43

క. ఖండపరశుపదసేవా, ఖండలనందనుఁడు కీర్తి♦గర్భీకృతబ
హ్మాండుఁడలుఁ డూరన్నయవిభు, కొండన ధైర్యమునఁ బసిఁడి♦కొండన వెలయున్.

వ. వారిలోన. 45

మ. ప్రణుతప్రాభవుఁ డూరదేచవిభుఁ డ♦భ్యర్చించు హస్తాగ్రికం
కణరుచుంకారము లంకురింప విరులన్ ♦ గంధంబునన్ బత్తిరిన్
మణిహారంబులఁ గాంచనాత్మతల కుం♦భద్వ్యస్తపంచాత్మకన్
బ్రణవాత్ముం బరమప్రకాశు గిరిజా♦ప్రాణేశు నశ్రాంతమున్. 46

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశకులమణికిని, మాతాపితృభక్తియుక్తి • మహిమాఢ్యునకున్
కాతరజనసురశాఖికి, వాతాశనసార్వభౌమ • వాగ్వైఖరికిన్. 47

క. శ్రీకరనిజగుణమాణిక్యాకీర్ణపయోజసంభ • వాండకరండా
స్తోకాచ్ఛాదనసితవస్త్రీకృతసత్కీర్తినిధికి • ధీసన్నిధికిన్. 48

క. గీష్పతినిభమతికిని వాగ్జ్యోష్పతివిభవునకు నాత్మ • దోఃఖడ్గలతా
ర్చిష్పతివిపులజ్వాలానిష్ప్లుష్టనిఖిలవిమత • నృపసచివునకున్. 49

క. అలఘుతరహారిద్రాంతానలకల్పోద్భూతగంధ • వాహాభరప్రో
జ్జ్వలితప్రచటులపరితాపానలునకు ననసమాన (స్థైర్య) • నయధుర్యునకున్. 50

క. శ్రీచంద్రశేఖరాహ్వాయ, వాచంయమచంద్రపాద • వనరుహసేవా
శ్రీచతురాత్మున కన్నయ, దేచామాత్యునకు సత్య • ధీనిత్యునకున్. 51

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినయీమహాప్రబంధంబునకుం
గథాక్రమం బెట్టి దనిన. 52

కథాప్రారంభము.

ఉ. గణ్యమున దండకప్రముఖ • కాననకోటులయందు సర్వమై
గుణ్యనివారణక్షమ మ • కుంఠితసైభవశోభితంబు స
త్పుణ్యఫలాదికారణము • భూనుతిపాత్రము నైననైమిశా
రణ్యము (తేజరిల్లు) ముని • రాజనికేతనభాసమానమై. 53

సీ. అచలసుతాభర్త • కర్పించి మఱికాని, మృగములు లేఁబూరి • మేయ వచట
అసమలోచనునకు • నర్పించి మఱికాని, యళులు క్రొవ్విరి తేనె • లాన వచట
అంధకధ్వంసికి • నర్పించి మఱికాని, కోయిల లిగురాకుఁ • గొఱుక వచట
అంగజారాతికి • నర్పించి మఱికాని, చిలుకలు పండ్లు భు • జింప వచట
గీ. తక్కుఁగల జంతువ్రజము శంభుఁ • దలఁచి కాని
యుచితవర్తనములఁ గోరి • యుండ వచట
ప్రవచనములు వేయుఁ గలయంత • వానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ • నలవి యగునె. 54

మ. హరిణంబున్ బులి వెంచు సింగ మెగిగి స • ద్వ్యాఘ్రంబు లాడున్ గిరిన్
బురినీడన్ ఫణిడింభజాలముల ని • ల్పుం గేకి చిత్తైక్యలం
గపుణన్ బిల్లులజాలముల్ మెసుచుఁ గా • కంబుల్ నిశావేళ ఘూ
కరఘూకంబులపొంతఁ గన్నుమొగుచున్ • గాంక్షించి తద్భావులన్. 55

గీ. కలిసి మెలఁ[illegible]లేపాటి ♦ [illegible]నసాని
దిగ్గియలచే[illegible]ను (బ్రా♦[illegible]య లుండు)
కాముఁడ[illegible] ను [illegible]యుం[illegible]కం యస్తోమ
హేమ, [illegible]యును [illegible] ♦ [illegible]యెవరు. 56

ఉ. సామగుణంబుఁ గొల్చుఁ బెక♦శాబకపంక్తులు శైవధర్మముల్
పేర్మి నుపన్యసించు శుక♦బృందము లీశ్వరనామశాస్త్రముల్
దోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామవిరోధిఁ బాడు నధికంబుగ నుచ్చట భృంగపోతముల్. 57

ఉ. పూచినకొమ్మలుం దోఁగనుపుష్పములం గెల్వగనుమావులుం దగన్
గాచినమావులున్ శుకనికాయసముప్రభ మించుమావులున్
వాదమయైనఁ బంచజనవాంఛలు తీర్చుననంట్లపొన్నలున్
జూచి ముదంబునన్ నిలువఁజాలరు తద్వనవీథి జేనతల్. 58

ఉ. నాలుగువేదముల్ గనచనంగఁ బఠించి సమస్తశాస్త్రముల్
మూలము ముట్టఁగాఁ దెలిసి మోహముఖాహితులం జయించి పరి
శీలితశైవధర్మగతిచేఁ దనరారుచు నద్భుతస్థితిన్
గాలముఁ ద్రోచియుండుదు సుఖర్వతపోనిధు లవ్వనంబునన్. 59

క. ద్వాపరకార్తిక మునుకర్తు, వాసరమునఁ జేయుచున్న యస్నానులసం
పాదితపుణ్యఫలము ద్వాదశి యుపకఘటన మూతుఁ డట కేతెంచెన్. 60

క. ఏతెంచినసూతుం గని, యాతాపసముఖ్యు లెల్ల నతనికి వినయో
పేతమతి నుక్తవిధిచే, నాతిథ్యముచేసి రప్పు డధికప్రీతిన్. 61

సీ. అంతట నర్హాసనాసీనుఁడైయున్న, సూతు సద్వినయసమేతుఁ జూచి
యప్పుణ్యకుశలంబు నడిగి యాయన దమ్ము, నడిగినఁ దమసేమ మర్థిఁ జెప్పి
యుచితభాషణముల నొక్కింతపడి కాల, యాపనం బొనరించి యనఘచరిత
యఖిలపురాణరహస్యంబు గరతలామలకమై యుండు నీవదెక్కి చెప్పుడు

గీ. శైవధర్మసదాచారసరణి మిగుల, వినఁ బ్రియం బగుఁ జెప్పవే విశదఫణితి
ననుచుఁ దన్నట్లు ప్రార్థించి యడుగు శౌనకాదిమౌనుల కిట్లను నతఁడు ప్రీతి. 62

చ. అనఘవిచారులార! వినుఁ డాగమతత్త్వమునందు మీయెఱుం
గనియది లేదు నన్నుఁ బ్రియజగద్విభుతోఁ దయఁ జేయఁగాఁ దలం
చినపని కాదె యే నొకటి చెప్పఁగ వింద మటంచు నిట్లు మీ
రనునెడ భవత్కృపాగరిమ నొందితిఁ జెంతి భాగ్యసంపదన్. 63

ఉ. వాలుక లెన్నవచ్చు నుడువర్గము లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధివికీర్ణవీచికా
మాలిక లెన్నవచ్చు బుధమండలకర్ణపుటామృతంబు తా
బాలశశాంకశేఖరుని భవ్యచరిత్రము లెన్నవచ్చునే? 64

ఉ. అంగద యోగసిద్ధికిఁ బ్రియాసముఁ బొందఁగ నేల సంశయా
ద్ధిం గడు మంపుచున్న బహుభిన్నపథంబులఁ బోవ నేల భ
క్తిం గనఁజాల          ను బ్రస్తుతి సేయుచుండినన్
దంగెటిజున్ను గాదె హిమనామకిరీటుఁడు భక్తకోటికిన్. 65

ఉ. ఆకులఁ గందమూలములఁ దంబుఫలంబులఁ జూరగాయలం
జేకొని ప్రాణరక్షణముఁ జేసి మహాటవిలోనఁ దీవ్రని
ష్ఠాకలనన్ శరీరము కృశంబుగ నుండిన ముక్తి గల్గునే
ప్రాకట మైనభక్తిఁ బురభంజనుఁ బూజ యొనర్పకుండినన్. 66

సీ. మ్రొక్కు నెవ్వాఁ డష్టమూర్తికి నలవోక,బలె నాతఁ డమరులప్రణతి యందుఁ
జల్లు నెవ్వాఁడు ధూర్జటిమీఁదఁ బుడిసెడు,జలము లాతఁడు సుధాజలధిఁ దేలు
నుతియించు నెవ్వాఁడు శితికంఠు నేకవా,రం బాతఁ డలవచోరమణి నేలు
నిలుపు నెవ్వాఁ డీశు నిమిషమాత్రము మనం,బున నాతఁ డామీఁది పాపవుఁ దెలియుఁ
గీ. గాన మ్రొక్కఁగ నభిషిక్తుఁగా నొనర్ప,వినుతి సేయంగఁ దవిలి భావింప నెందుఁ
దగిన దేవాదిదేవుఁ డాతండు సూవె, భుక్తిముక్తు లపేక్షించుభక్తులకును. 67

ఉ. వాసన లేనిపూవు రసవర్ణన లేనికవిత్వ వేశ్య య
భ్యాసము లేనివిద్య జలజాప్తుఁడు లేనిదినంబు చంద్రికో
ల్లాసము లేనిరాత్రి కమలస్థితి లేనికొలంకు చూవె కై
లాసనివాసు నాత్మఁ దలంపనిమూఢులజన్మ మారయన్. 68

గీ. చూడఁదగదే వివేకించి సుజనులకును, జంద్రరేఖావతంసునిచరణయుగళి
యెంతచక్కనిదో రమాకాంతుఁడంత,వాఁడు నందును దనకన్ను నైచె మున్ను.

గీ. శైవు లగువారు చెప్పినజాడయందు, నడువనేరదు మూఢులగడుసుబుద్ధి
వానపై వానగురిసిన వానినొక్క, సహజకాఠిన్య ముడిగి పాషాణకులము. 70

సీ. శివపదాంభోరుహప్రవిమలోదకపాన,సిద్ధి నాలుక కేని చెలఁగ దేని
శంభుదాసాంఘ్రికసంస్పర్శనంబున, నెమ్మేను పులకల నిలువ దేని
త్రిపురధ్వానవిహారిదివ్యలింగమూర్తి, కన్నులారఁగఁ జూడఁ గలుగదేని
దర్పకధ్వంసియానలనిష్ఠపుష్పముల,తావిపై నాసిక దవులదేని

గీ. కాలకంధరసత్కథాకీర్తనంబు, కర్ణపుటవీథి నందంద కదియ దేని
వానిజన్మంబు జన్మమే వాని బ్రతుకు బ్రతుకె హరదూరుఁడగువాఁడు పశువు దెలియ.
క. శివలింగదర్శనంబును, శివపూజావైభవంబు శివసద్గుణసం
శ్రవణంబును మానవులకు, భవనీరధితరణఘటులవమానంబుల్. 72
సీ. ఏవేల్పుపదముల కింద్రిరావల్లభు, పలకన్న పూజనాపారిజాత
మేవేల్పుకటిసీమ కిభదైత్యనాయకు, బలితంపుఁ జర్మంబు పట్టుచేల
మేవేల్పు మేనువున కిక్షుబాణాసను, గరువంపుఁ బెన్మేను కమ్మబూది
యేవేల్పు కెంజాయ నేపారుజడలకు, విధికపాలశ్రేణి విరులదండ
గీ. యట్టిభువనాధినాథున కాజదేవు, నకును మానసపుత్త్రుఁడై ప్రకటమహిమ
వెలయు నుష్ఠటగురుమూర్తి గలఁ డొకండు, సకలభవపాశలుంఠకచతురబుద్ధి.
గీ. అతులదుర్మతకరటిపంచాననుండు, నిఖిలశైవాగమజ్ఞానసఖిమనీషుఁ
డాశ్రితేప్సితదానదివ్యద్రుమంబు, నైనయుష్ఠటుచరిత నెయ్యమున వినుఁడు. 74
వ. మహాత్ములారా! ఇది మీయడిగినప్రశ్నంబునకు సదుత్తరంబై యుండు నీచరిత్రంబు భవలతాలవిత్రంబు, నిశ్శ్రేయసక్షేత్రంబును నై వెలయు నని యక్కథకుండు కథాకథనోన్ముఖుండై మహర్షుల కిట్లనియె. 75
చ. విలసదుదారనాగకులవిశ్రుత మాశ్రితసర్వమంగళం
బలఘుగణేశ్వరంబు హరిడంబరసంకలితంబునున్ మహో
జ్జ్వలము మృగాంకశేఖరము సొంపరిసితద్యుతిభాసురంబునై
పొలుపు వహించు తారగిరి భూతపతిం దనభర్తఁ బోలుచున్. 76
ఉ. వాలికకన్నులన్ వలుదపల్లపుచన్నులఁ దీయమోవులన్
నీలపుఁగుంగులం బగడ నేర్చినకొప్పులు నిండుచందురుం
బోలినముద్దుమోములును బుత్తడిబొమ్మల గెల్వఁజాలు కిం
జాలినవేనులన్ గలుగు సాధ్యసుమధ్యలు వోల్తు రగ్గిరిన్. 77
చ. సమములు గానిపాదములజాపిలు వామపదంబుచొప్పునం
బమరికతొత్తులత్తుకలయంకములుం గలరిన్నగేంద్రకూ
టములు ప్రియంబునం గని కవుంకి నుతింతురు సిద్ధపుంగవుల్
ప్రమథవిభుండు శాంకరియుఁ బాయక యొక్కట నున్నచందమున్. 78
ఉ. కిన్నరకామినుల్ పసిఁడికిన్నెర లంది యభిన్నరీతులన్
భిన్ననిపాటఁ గూర్చి జగతీధరకార్ముకపాణిఁ బాడఁగా

మిన్నక యాలకింపుచు నమేయగతిం బులకించియున్న రే
ఖ నన్నగ మొప్పె వజ్రకలికాకలితాఖిలసానుభాగ మై. 79

సీ. చిగురుజొంపంబుల నిగుడినకెంజాయ, రుచిరజటాచ్ఛటారోచి గాఁగ
కలయంగఁ గప్పినకప్పుపుప్పొడిదుమ్ము, పొలుపొందుభసితంపుఁబూఁత గాఁగ
సోలుచుఁ బూఁదేనెఁ గ్రోలురోలంబబా,లిక లంచితాక్షమాలికలు గాఁగ
తఱచుకొమ్మలవెంటఁ బగిలి ప్రాఁకినవస్రు,లత లహిభూషణంబులు గాఁగ

గీ, ఇనుక చల్లిన రాలక పసరుడాలు, నాకు పసరిహస్తిచర్మాంబరముగ
నలరి సాక్షాత్కరించినహరునిఁ బోలి, పాదుకొనియుండునక్కొండపాదపములు.

సీ. వరయోగశక్తి శంకరుమనఃపద్మంబు,నపై జేర్చి మోదించుపాశుపతులు
హరసమారాధనాయత్తులై సందడి,గా విహారము సల్పుదేశముఖ్యు
లఖిలపర్వతములయందు నిందుధరుండె, పరతత్త్వ మని చూచుపరమమునులు
నిటలలోచనుని త్రిశూలజయాంకంబు, లమరఁ జాటుచు నాడుప్రమథవరులు

గీ, పొంపడంబులు గల్పి పాల్గొనుము బొల్చి, భవునిసారూప్యమున నుండుభక్తజనులు
గలిగి జగదేకకల్యాణకరవిభూతి,లక్షణంబుల మించుఁ గైలాసశిఖరి. 81

చ. సుమగణమాల్యకాంతులం బ్రంజరపత్త్రిఁడు భృంగనాదన్ మహా
మహిమయుతుండు నందియు సమంచితభక్తిసమృద్ధిఁ గొల్వ న
య్యహిపవలయుండు శంభుఁడు హిమాద్రిసుతారమణుండు తద్గిరి
రహి వహియించియుండు సురరాజముఖామరపూజితాంఘ్రియై. 82

క. చిగురులఁ గ్రొవ్విరిగుత్తుల, నగాధిపుఁ బూజసేయ నరుదెంచె నన
బగ యొక్కకాలమున నా,జగతీధరవనములన్ వసంతము దోఁచెన్. 83

సీ. భవుఁ గొల్చువారలపాతకంబులరీతి, రమణఁ గాఁకపులు రాలెఁ దరులఁ
బార్వతీపతిమీఁదఁ బ్రాజ్ఞుల కనురాగ,మునుబోలె నిగురెత్తె భూరుహములు
నీశానభక్తులయిండ్ల సంపదలీలఁ, గలయంగ ననుమట గలిగెఁ జెట్ల
శశిమౌళిదాసులసంకల్పములభంగి, ఫలియించె నందంద పాదపములు

గీ, సకలపాదపవికసితస్వచ్ఛగుచ్ఛ,సాంద్రమకరందరససమాస్వాదముదిత
మత్తమధుకరజేగీయమాన మగుచు, మించి మధుమాస మావిర్భవించె నపుడు. 84

గీ, స్వాతితోడుతఁ దగిన వర్షంబు గల్గె, పంట పండును ముక్తాదు పాడుకొంటి
భయము దూరంబె రసద్ధరిత్రి వసుచు,గుర్తుపనుదాయ మమరు నే గుణధామ!
శా. మానము గల్గి శౌర్యమహిమస్థితి రాజ్ఞికి నెక్కు తాల్మి లోఁ
బూని గుణానుకూల్యమునఁ బొందినయానుమ్మనఁ జెప్పఁ దాల్చి నీ
చే నయంబుఁ బూజ్యగతిఁ (జెందిన పోస్పదమై) మెఱతయుఁ
మానినశూరు లిత్తురె సమగ్రజదోహ్నతి నీకు భూవరా. 40
ఉ కూడక వత్తురే బుధులు? కోరిన నక్కల కిచ్చి పంపు దే?
వేదుకమంత్రలక్షణవివేక ... , ... ...తోఁ
గూడఁగనిత్తువే మనము కుత్సితమార్గులఁ బ్రోవ నాశ్మలోఁ
జూడక కీర్తియందుదునె సూరిజనంబులచే మహాబలా!. 41
క, అని పెక్కుభంగు లమ్మౌని, జనపతి నేమంబు నడకచందంబును నె
మ్మనమార నడుగ వినయంబు, నయంబును గనురఁ బల్కె భూపతి యతనిన్.
ఈ. యోగ్యము లయ్యె నెవ్వనికి నోలిఁ జతుర్ధ్యము లట్టివేలుపున్
భోగ్యధినాథకంకణునిఁ బొందుగఁ గొల్చి ప్రభావసిద్ధికిన్
యోగ్యుఁడనైన నీకరుణ యొందఁడె నృపాలు)రలోన మికిలిన్
భాగ్యము సేసినాఁడ మతి బాగ్రతిమై నేమును నాకు నెయ్యెడన్. 43
చ. సకలను భద్రమయ్యె గుణసాగర! నాకుఁ గొంతయ లేదు ని
న్నొకపరి కేడుకోర్కి నిట కొయ్యన వచ్చితిఁ బ్రొద్దువోయె నేఁ
టికి నిది యొంతయేనియుఁ గడింది ప్రమాణ్నము విన్నవింతు మీ
కకుటిలబుద్ధి రేపకడ నంతయు విస్తరవాక్యపద్ధతిన్. 44
చ. అనవుడు నట్ల యౌ ననుచు నమ్మునిభర్త సభార్యుఁడై మహీ
శున కుచితంబుగాఁ బ్రియము) నూపుడు భూపతియున్ మహర్షి చూ
పినయుటజంబులోన ధృతిఁ బెంపు వహింపుచుఁ బల్లవాంక శ
య్యను సుఖనిద్రసేసె ఖనుడైంవరోచుల చెల్వుమాపఁగన్. 45
చ పలపలనైనచీఁకటి ప్రభాపరిహీణతఁ దోఁచుతారలున్
గలఁగుబిడీపటోత్కరముఁ గందినచందురుఁడు మూతివిచ్చె తే
కులవిలోక్షితామరలు గూర్లను పోల్కనుచక్కులున్ రుచుల్
వెలిసినచంద్రోదవత్ గలిగి (వేసవ నాఁ బొడ)మాపె నాకటన్. 46
చ [illegible]ఁ గనమా[illegible]కేయుబకు దాపుగ మి నమోదాచు వేఁడిన

యాన్యముతుపనెత్తికోలు గవ రక్కొట భీతిలి రంగజాహవ
కరిమమ...యం(చు......హతి) గాఢతర(శమను ప్తకామినీ
రసుణాల నవ్వ దీపనికరంబులు పొందు విభాసిష్ణంబునన్. 47

క. పరుషకతితకుటిం దిన,కరరథగంధర్వవదనగళితం బగునె
స్తుపకోత పొంగ్య రాగము, సూనరదిరయాంయు గనుకునూపెన్ గలయన్. 48

స్ర. అంలన్ గాన్పించె నింపార్యతనదిశ రథాంగాప్తసంహర్త తీవ్ర
ధ్వాంతస్తంబేరమశ్రీడళనబలవిధాపటుహర్యక్షమాశా
కాంతాగ్రైవేయకాంచీకటకమణివిభాగర్వనిర్వాహకాంశుం
డంతస్సానావిపహావాంబుజాళిసరోజాళి దర్పాహేళి లీలన్. 49

వ. అనంతరంబున. 50

చ. అవులసరోవరంబున నహస్పతిసన్నిభుఁ డాపరిభ్రాంతి
రమణుఁడు నిత్యకృత్యములు రాగముతోడ నొనర్చి శంకరున్
గమలదళంబులన్ దొనలఁ గల్వల నర్చనచేసెఁ జంద్రికా
విమలమరీచిమత్పులినవేదికపై శివధర్మవేదియై. 51

ఉ. రాజనకంబు మున్న మఱి రాజశిఖామణి మేలుకాంచి గం
గాజలపూరమట్లు లనుకాంక్షణపనొక పుణ్యవాహినీ
రాజితనీరవేణికఁ దిరంబుగఁ గ్రుంకి కృతాహ్నికృత్యుఁడై
రాజకళాధరుం గనరరాజసుతావిభుఁ గొల్చి వేడుకన్. 52

సీ. పురహరనిర్మాల్యపుష్పాళి తనమూర్తిం, శుభఫలసిద్ధిసూచకముగఁ
జేరి యధ్యయనంబు చేయుశిష్యుల ఘోష, మలఘుగాంభీర్యాబ్ధిఘోషపుఁ బోల
జలబిందుకళల్ దార్చుకుంతలు ముక్తాయుక్త, విద్రుమద్రుమలతో మురిపిఁ దెలుప
మానితస్ఫటికాక్షమాలిక చేఁబట్టి,తారకభాసాద్వగరిమ గాఁగ

గీ. బ్రహ్మవర్చస మాన(స ఫలకమ నవ్య,శై)వకళతోడఁ జెలువంబు వనదరింప
(శ)తముచ్చాటుఁ గూర్చున్నవీతరాగుఁ,బుణ్యుగౌండిన్యుదర్శించెభూమివిభుఁడు.

గీ. అంతఁ బ్రమథేశ్వరుండు సం(స్తామిశిరోవ,తం)సమానకును (మ్రొక్కి తద్దర్శితాస
నమునఁ గూర్చుండి వినయావనతశరీరుఁ, డగుచుభయభక్తులాత్మయందతిశయిల్ల.

చ. ఇటుల పవిత్రుఁడైన ధరణీశ్వరుఁ బల్కె మునీంద్రుఁ డంత వి
స్ఫుటమధు[illegible]గ యశోధన సిన్నటిరాత్రి నన్ను నే
మటికిఁ దలంపఁ జేసెదవి? మిమ్ముకకోరిక కోరి నాదువ
[illegible] చెప్ప మెత్తి మది శోభనబుద్ధి ఘటింపఁ జేసెదన్. 55

క. అనుకూలకాంక్షసిద్ధికి, మనసిజహరుఁ డున్నవాఁడు మనుజేశ్వర! నీ
మనమునఁ గొంకక వచ్చినపని చెప్పుము నీ కొనర్తు ఫలసంసిద్ధిన్. 56

ఉ. నావిని యిట్లు పల్కె మునినాథునితోఁ బ్రహృష్టచిత్తుఁడై
భూవరచంద్రముండు మునిపుంగవ! నేఁడవవిశ్వభర్తవై
యీవు మదీయవాంఛితము లెల్ల ఫలింపఁగఁ జేయఁ బూనికం
బ్రావగఁ బట్టి పల్కితివి భాగ్యముచేసితిఁ గంటి సౌఖ్యముల్. 57

చ. కలవు సమీరు మీఱువడిఁ (గల్గుహయంబులు భద్ర)దంతులున్
గలవు రథంబులున్ గలవు కాంచనపూర్ణములైన దుర్గముల్
గలవు విలాసినుల్ గలవు గట్టిన సన్నిధులు రాజచిహ్నముల్
గలుగదు పుత్త్రలాభ(మను యొకం డదె) నాకుఁ బ్రియంబు మీఱఁగన్. 58

క. నిర్ణీతమపుత్రస్య గతిర్నాస్తి యటంచు శ్రుతులు దెలిపినపలు కా
కర్ణింపు నాదుముఖము వివర్ణంబై యుండు నెపుడు సరసత్త్వనిధీ! 59

క. మానుషయత్నము గా దిది, పూనిక యేకీతికైనఁ బోనె ననినన్
మౌనివర! దైవకృత మిఁక, దీనిన్ సాధింపవచ్చు నెటుఁ జెప్పవయో! 60

ఉ. అందని మ్రానిపండ్లకును నఱ్ఱులు సాఁచినయట్టు లిట్లు నే
సంతన లబ్ధికై ప్రతిదినంబును నువ్విళులూరుచున్ హృదా
నందము లేకయుండ నొకనాఁడు విచిత్రముగాఁగ నాకుఁ దోఁ
చెం దివినుండి పల్కొకటి సిద్ధమునీశ్వర! శ్రోత్రపేయమై. 61

క. ఏటికిఁ బుత్త్రులు లేమికి, మాటికిఁ జింతింప నీకు మనుజేశ్వర! నీ
వేటిసగమిందుశేఖరు, వాటంబుగఁ గొల్వఁ బోయి వారాణసిలోన్. 62

ఉ. వాచ్చెము గాదు నా పలుకు పొమ్మిఁకఁ గాశికిఁ బుణ్యరాశి కి
వచ్చట విశ్వనాథు నగజాధిపు నీక్రియఁ గొల్వ కొల్చినన్
ముచ్చటదీర నీకు వరముల్ దయసేయు నతండు శోభనం
బచ్చికమే వృషధ్వజుని నర్చనచేసినభాగ్యశాలికిన్ ? 63

క. అని బయలాడినమాటలు, విని మీ కెఱిఁగించి పిదప విశ్వపతిన్ శం
భుని గొల్తు ననుచు వచ్చితి, ననఘా! నా కెద్ది బుద్ధి? యానతియీవే. 64

ఉ. అన్వయదేశికుండవు మహాత్ముఁడ వాగమపోషభూమిభృ
ద్ధన్యుఁడ వాత్మవేది వతిశాంతిపరుండవు నీవు నాతలం
పు న్వివరంబుగాఁ దెలిసి పొమ్మను కాశికినైన నీవనై
నన్వర మిమ్ము విశ్వవిభు నాతరమే నిను మీతి కానఁగన్. 65

గీ. పుత్త్రలాభంబునకుఁ గాంతఁ బొదలు కతన, నదియు నొంగ్ధాక యనివింటి నభ్రవాణి
పదముచుఁ బని గాదు.....పకగాసు, బయలుపండెని వెట్టంగఁ బొసఁగునయ్య! 66

క. గారీశువలనఁ గానీ, సారయుత(శ్రీనస్పృ)సాద చాతురిఁ గానీ
రాఁకీర్తినైన నా కీ, కోరిక సిద్ధింపఁజేయు గుణరత్ననిధీ. 67

క. అని యాచదంబున నం, (దనుకోఱకై కాం)క్ష చేయుధరణీపతి కో
రిక కోర్కి ఫలితమగుటలఁ, బున నిట్లని పలుకు మునిపుంగవుఁ డెలమిన్. 68

క. సంతానలాభమునకై, చింతాసంతాప మేల క్షితివర! గౌరీ
కాం(తాపునోపారుఁడు వ", చిం)తారత్నంబు నీకుఁ జేకుఱియుండన్. 69

శా. ఆనైహాయసభారతీవిభవ మార్గ(గాహ్య మ్మ)హింబుగా
దా ... శ్వాసము చేయు మిందున విరూపాక్షుం డుమాభర్త కా
శీవాసుండు... ... ... ...ప్సనిస్తార్థముల్
ప్రాపీణ్యంబున దీన సంశయము బాల్యంబోల దుర్వీశ్వరా! 70

క. భజముననుప సఫలంబుగ, భవు నగజాప్రాణనాథు భజియింపుటకై
యవిముక్తక్షేత్రపద, భువి నవిముక్తంబునకును బోవఁగవలదే? 71

ఉ. గుబ్బలచేనిమూఁడుచను గుబ్బలకమ్మజవాదిగంధముల్
బొబ్బిలఁబూయఁజాఁడని...చూపులు మూఁడగువేల్పుఁ బెద్దకుం
గిబ్బలరాచ తేజి నుతికింపుచు ... ... ...
...బ్బినభక్తి మొక్కి కడఁ జుబ్బనమారఁగఁ గల్గు సౌఖ్యముల్. 72

సీ. గగనగంగోత్తుంగకల్లోలరేఖయు, మల్లికాదామంబు మాలి నమర
నునుపారు వెలిచాయమెను బూము మత్త్వాల, పేయఃపటీకీర్తి విస్తరింప
(కాలకూటకఠోరకా)ంతిరించోళీయు, వ్యాఘ్రనాభిముద్రియు మెఱఁ దలిర్ప
మెఱుఁగెక్కుమువ్వన్నెమొక మునుప్పటియును, మాంజిష్ఠపును గటి మలసియుండ
గీ. వలుదశూలంబు నుష్ణపుష్పవనరుహంబు, (హస్తములకు) విలాసంబు నాచరింప
నన్నపూర్ణేశ్వరాకాంతుఁడైన విశ్వ, భర్త కాకాశికాపురి ప్రాణపదము. 73

శా. ఆగంగాజలసేక మాపుణ్యకనాథావాససంవీక్షణం
బాగంధేభముఖ(ప్రసాద(విభవం బా)యన్నపూర్ణార్చనం
బాగంగాధరపాదపంకజయుగధ్యానావరాగంబు నా
హా! గీర్వాణులకైన ముచ్చటలు సేయంజాలవే భూవరా! 74

క. అవిముక్తంబులు దక్కిన, యవి ముక్తశరీరజంతుపుంజంబులు దా
రవిముక్తంబులు నీల్గిన, యవి ముక్తము లరసి చూడ నవనీనాథా! 75

సీ. ఒకఁడు నానందకాననమునందుఁ డనె యుండు, పోఁడిమి పంచవనె బన్ను భూతబలము
నమరాపగాజలం బాడఁ జూచినయన్యుఁ, డాడఁ జూచును లలాటాంబకమున
గజరాజనుబ్బు దుంతిఁ గనె నెవ్వనింగాడుఁ, గూడు వానికిఁ బాఁడుకోరచేఁడు
చేరి విశ్వేశుఁ బూజించి మించినపేరు, పేరురంబునఁ బాన్కపేరుఁ దాల్చు
గీ, మేన మణికర్ణికాస్నానమహిమ పెట్టునునుఁడా, మేనసాయకసునసేయమింటియాన్తె
కాన శ్రీకాశికాపురిఁ గావ్రిజేయు, సార్వభౌముండు నుతియింపఁ జాలఁ డెద్దిప!
సీ. పేర్చు కెంజడముడి బిఁజించి నటియింప, జాహ్నవీసలిలంబు జాలువార
అద్రిజాప త్రనఖాంకంబు నాఁజాలి, గంపముగఁ జంద్రకళ నటింప
భుజగేంద్రహారంబుఁ బునుకపేరును శీకఁ, బృగాలచకోరముఁ బెనఁగొనంగ
తోరంపుఁగటిసీమ నుసికిలి పసిపెండి, గలువ మాలికఁ ఎఱ్ఱ వెఱ మసంగ
గీ, అన్నపూర్ణామహాదేవి యంకసీమ, వెంటఁ జను దేరఁ బ్రమథులు వెఱఁగుపడఁగ
విశ్వనాథుండు భవనంబు వెడలి వచ్చి, కాశి సన్నిధమునఁ జేరి కాచుఁ బ్రేమ. 77
మ. అది గంగాజలరేఖ యల్లది శశాంకార్ధంబు ఫాలాక్షు మ
ల్లదె కాకోదరహారవల్లి యదె పద్మాపత్యసన్ముఖా
సదలంకారవిశేష మల్లదె మహాశాతత్రిశూలాయుధం
బద్ధ యంచుఁ సురలందు (రచ్చట మృతిం బొం) దేహిదేహంబునన్. 78
సీ. పక్షికరంబైన పక్షికరముఁ బట్టు, మృగమైనఁ గెంగేల మృగముఁ బట్టు
శార్దూలపతియైన శార్దూలపతిఁ జీఱుఁ, గరియైనఁ గరితోలుఁ గట్టి మీఱు
... ... ...నె మోచు, నాగ్రైన పెరిచాయ యెద్దుఁ బూన్చు
బోయవాఁడైనను బోయవానిరాడు, నవిరైన గావించు నవినపీడు
గీ, పునుకయైనను విధిఁ గొట్టిఁ బునుకదుర్గ, చెముకయైనను మెడఁ దాల్చు నెముకపేరు
(గాశికాపురిఁ బ్రవహిం)చుగగనగంగ, నీటఁ దోఁగినమాత్రనె నృపవరేణ్య! 79
మ. కకుబంతంబులవెంట గాసిమునకై కాలీచవో సారెసా
రెకుఁ గష్టాశఁ జరింపుచున్ ఫలముఁ దూలింపన్ వృథాయాసుఁడై
... ... పరిగళద్విజ్ఞానుఁడై తూలి కా
శికిఁ బోఁగాననివారిజన్మములు వీక్షింపన్ మృతిప్రాయముల్. 80
మ. సుతు లంచున్ సతు లంచు గాంచనము లంచున్ దేవు లంచున్ బురో
హితు లంచున్ బో ... ... ... ...
సత)ముల్గా మది నమ్మి మూఢుఁడు దురాశాపాశబద్ధాత్ముఁడై
శితికంఠున్ భజియింప లేఁ డఘహా! కాశిపుణ్యదేశంబునన్. 81

సీ. పవమానపుత్రబోధదంతిం బాలహంసముపోలె, జవనుఁడి శశిరేఖ సడలుకొనఁగ
(నాకాశమండలి) నంగారకుఁడుపోలె, నిటలపట్టిక నగ్నినేత్ర మమర
వలుపశంఖములోనఁ బొలుచుపాలమువోలెఁ, గంధరమున మచ్చ గానుపింప
అమృతాంబురాశి నీలానుమేఘముపోలె, నెమ్మేనఁ గరిచర్మ మెమ్మె మీఱ
గీ. వలనుమిగిలినభాగ్యదేవతయుపోలె, ద్రవిశాలాక్షి చెంగటఁ గొలువుమిగులఁ
గాశికాపురిఁ బట్టంబు గట్టుకొన్న, విశ్వపతిఁ గొల్వ సౌఖ్యంబు శాశ్వతంబు
క. పాపము మేసుచ్ఛాయా, పాపము విధ్యన్నికా యభంగుర మరయన్
గాయము కాశికిఁ బోవుట, నాయము దేహులకు ధరణినాయక! వింటే!. ౮౪
సీ. పంచేంద్రియస్ఫూర్తి పాయఁబట్టినఁ గాని, చిత్తంబు నిల్కడ హత్తుకొనదు
చిత్తంబు నిలుకడ హత్తియుండినఁ గాని, బుధసంగమమునకు బుద్ధి చొరదు
బుధసంగమంబున బోధింపఁ దోఁచినఁ గాని, విధ్యుక్తమార్గంబు వినఁగఁబడదు
విధ్యుక్తమార్గప్రవేశనైపుణిఁ గాని, సత్త్వగుణంబు నిశ్చలము గాదు
గీ. సత్త్వగుణమునఁ గాని ధూర్జటిమీఁది, భావనునువిబోధంబు సమకూడ దందుఁ గాని
యొండుపని ముక్తి గనుపట్టదు సుధీఁ దేలు, నగరికడ నీల్గుమాత్రనె తగులు ముక్తి.
సీ. కన్నులారఁగఁ గాశిఁ గనని వానిజన్మంబు, సలిలంబులేని కాసారమట్లు
కాశి కేఁగఁ బ్రియంబు గలుగకుండినవాని, భావంబు దలపోయఁ బాడుకొంప
కలదు తీర్థము కాశికకుఁ దుల్యమనువాని, కెందుఁ బ్రాయశ్చిత్త మింతలేదు
కాశికాపురముస్త్రీఁ గడచియుండొకచోటి, కేఁగునెవ్వఁడుభాగ్యహీనుఁడతఁడు
గీ. యాగములు వేయు చేయంగనైనఫలము, కోటిగోదానముల నొనగూడుఫలము
పెక్కునల్లిండ్లునిలుపుటఁ జేయుఫలము, కాశినొకపూఁట వసియింపఁగలుగునధిప.
క. గోపతిగమనునిపురి గం, గాపగలోఁ గ్రుంకువెట్టినతిపుణ్యులకున్
దాపత్రయం బుడిగి యొక, తాపము బాలమున నెపుడుఁ బడలక యుండున్. ౮౬
సీ. అభ్రగంగాప్రవాహంబు లెన్నియొ కాని, (తలఁపఁదియుంతు) రందఱును నదులు
పదినూఱుపడగలపాము లెన్నియొ కాని, యందఱు నురగేంద్రహారయూతులు
డాలొందుచంద్రఖండంబు లెన్నియొ కాని, యందఱు ధరియింతు రమృతకరుని
(విషరాశి.) బుట్టినవిషము లెన్నియొ కాని, యందఱు హాలాహలాంకగళులు
గీ. గంనగజజైత్ర్య లెందఱో కాని యుంద, అతులకరిచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు ... , ద్రాలు కొనకుండ నిదిరింపఁజాలుఘనులు. 87
సీ. వహ్నితిదివంబును మదభ్రాంతుఁడై సింధువు, పానంబు సేయనీ జైసిమాలి
ఘోరంతపాపిష్ఠు నో రుషుపక కొండెంబు, పలుకనీ లేనివి గ్రలవి గూర్చి

... రహింపఁగ నిత్యకృత్యంబు, గానుండని కూర్మికర్మపరత
కాయికంబుగ సదాకాలంబు హోమంబు, లాగించనీ దొంగభాగుతోడ
గీ, కవయనీ యొఱలింగిరుయుఁ ... గానివావి, తోడుకనీ ... ...
గగనగంగాతరంగశీకరము సోఁకఁ, బావనుండనఁ గాశిలోఁ బంచజనుఁడు. 88
క. ఇలఁగలతీర్థము లాడినఁ, గలుగను పాపహూపలబ్ధి గాశికలోనన్
నెల గంగ నాడ నౌదల, నెల(పూఁపధరించు నప్పఁడు నిక్కము) వింతే. 89
ఉ. పుట్టిన సర్వసాక్షిముల పుట్టినయిట్టి పుట్టకుండ రా
గాట్టివివేకియైన నది యెట్లనినన్ పమప్రాక్తనకర్మముల్
తిట్టలు జన్మహేతువులు తీరదు వానిఁజయింపఁ గర్మప్రం
... ... (దెంపఁగ వచ్చును గాశి కేఁగినన్. 90
ఉ. కోకకుఁ గూటినై యొకనిఁ గొల్చి తదీరితవాక్యపద్ధతిన్
జేకొని యూడిగంపుఁబని సేయుచుఁ బ్రాయము నష్టగా మఱిం
గై ... ... కుసుమీకృతశీ ...
... ... ... ... . ... 91

[ఇచ్చట మూఁడునాల్గుపద్యములు లోపించినవి ]

గీ. , ... ... ... ...
... ... , దొంటిధర్మమునఁ బుణ్యంబుఁ దొడికినాఁడు. 95
సీ. ఆనందవనమున కరిగెద నని తలంచినఁ దీర్థములకెల్లఁ జనినయట్లు
వారాణసికిఁ బోయివచ్చెద నని పల్క, సకలాగమంబులు (జదివినట్లు)
(ఇదె కాశిపురికిఁ) జేరెదనంచు నొకపదం, బిడ భూమి వలగొనఁ దొడఁగినట్లు
అవిముక్త మిదె యదె యని డాయఁ జనెనేని, చిరపాపములకడ చేరినట్లు
ఆ, అమహాస్మశానభూమి ... ... నేని తేటతెల్ల
గాఁగ ముక్తికాంతఁ గలయుంగఁ జూచుట, యనుచుఁ జాటిచెప్పు మునికులంబు.
ఉ. చాఁచ్చఁడచే పదాంబుజము చక్కఁగఁ గాశికి నేఁగుతోవకున్
దోఁచఁడచే నిలింప ... ... పాపముల్
గాంచెఁడచే వివేకశిఖి కాఁక... ...చె మానవుండు తం
పీఁచము లెత్తకుండుదుర పేర్చినకిన్కఁ గృతాంతకింకరుల్. 97
ఉ. ఆడుదు రొండుతీర్థముల నాడినఁ బాపము ... ...
... ... జను లపదము లాడినకాలమునందె బుద్ధిఁబో
నాడక కాశి కేఁగి యమరాపగలోపలఁ జల్లఁగా జలం

బాడుట పుట్టినప్డల్ విరుగసాడుట ముక్తిని బెంట్లియాడ్డుటల్. 98

స్రగ్ధర. ... ... ...క్షిత)మణికర్ణికాకోట్యసంస్ఫూర్జక్షిప్తాం

మణిశేషశ్రీవిలాసస్ఫురితకదనకోశాంతు ఖండేందుజూటుం

డపఘానం బొప్ప గంగాంబ్వపహృతకలుషపాత్రికం గాశిలోనన్

జెం నోంకారాక్షరంబున్ సమకరణిఁ బ్రిగం జేయ్చుఁ బ్రాణాంతవేళన్. 99

సీ. తపవ్రకాలమునోలెఁ బల్లిగర్భంబున, నణఁగియుండినవిగ్రహంబు వాయ

జననంబుఁ గాంచి యజ్ఞానంబు చేసైన, స్తన్యపానాది ...

ఒదిగి గాఢ్రసార్థమై యొకని సేవింపఁ బ్రొ, త్తంపైనమనసంకటంబు వాయ

ఘనవయోమాయనుఁ గన్నుగానక త్రిమ్మ, రఁగ సంభవిల్లినరట్టు వాయ

గీ, ఆమయంబులచేసైన యాలత వాయ, కర్మపాశంబు చుట్టనకట్లు వాయ

చేరి కన్నుల కతిథిగాఁ జేయవలయు,నసములోచనుతలపూవు నభ్రగంగ. 100

చ. జ్వరము సమోవగాహమున వంలు మాఁగ సేర దందు రి

ద్ధరపయి వైద్యులెల్ల వసుధాతలనాయక! కాశిలోన నం

బరతటినీజలస్ఫురణఁ బాపమహాజ్వరమూలుఁ గొప్తక్రి

కరహరవైద్యపుంగవనికామసమోవగాహనజృంభణంబునన్. 101

సీ. మెట్టనీ ధరచుట్టు మెట్టసుండినవాఁడు, మృడునిపట్టణవీథి మెట్టఁడేని

ఆడని తీర్థంబు లాడకుండినవాఁడు, యభ్రవాహినిఁ దీర్థమాడఁడేని

చూడని యఖిలంబుఁ జూడకుండినవాఁడ, గాశిస్థితులఁ జూడఁగలుగఁడేని

కొలువని వేల్పులఁ గొలువకుండినవాఁడ గౌరాజవాహనుఁ గొలువఁడేని

గీ, చదువని వేదముల్ నాల్గు చదువకున్న,వాఁడ శివకథ చదువనివాఁడయేని

వేయు చెప్పంగనేల పృథ్వీతలేంద్ర! కాశి కేఁగినఁగాని మోక్షంబు లేదు. 102

ఉ. తేలుచుఁ బొన్నయా కుసుము దేలియపోలినయాజవంజవ

శ్రీలఘుభోగసిద్ధిఁ బడి చిక్కినఁ జిక్కు మహాపదంబుధిం

గూలి నరుండు గాక యొనగూడినభక్తిని గాశి కేఁగినన్

గాలముఁ ద్రోచి కాలునికిఁ గాదని కాలను బొమ్మగట్టఁడే. 103

క. ధాత్రీశ! వినుము కాశీ,క్షేత్రంబునఁ జక్రిమైన జీవం బజిత

న్మిత్రేందుచక్రరథము వి,చిత్రంబుగ నెక్కియుండుఁ జెన్నెసలారన్. 104

సీ. తక్కినయెడఁ దత్త్వ.....నోజ్జ్వలు... ... మందబుద్ధిఁ బోలఁ

డొకచోట యోగియై యుండినవాఁ డిందు,భోగియై చరియించుపురుషుఁ బోలఁ

డన్యస్థలమున నధ్యయనతత్పరుఁడైన, వాఁ డిందుఁ జనువనివానిఁ బోలఁ

డెం ... ...ను)డాయఁ, డిందు లోభముఁ బాపహీనుఁ బోలఁ

గీ. పల్లితిల్లంబు లాడినయట్టి పేటి, బోలె డిందులయసాన్నవీలు నైన
నమచు సంకటమునాను దైయనసి నూరి, నడ... ... ...కి. 105

సీ. అమితపరిరక్షణక్రమణంబు గమనంబు, మంత్రిరాయ లాడినమాట లరయ
నాహూతి! గాలు నిత్యాన్నపానాగలు, యోగప్రకారంబు భోగమహిమ
అఖిలస్థుఁ డెరియాశు వర ... ...(సకలతీర్థ)స్త్రి జలకమాట
వస్తుపరాత్మ్యనిర్ణయము వాలియొల్లమి, సన్నాత్రస్త్రములవిన్కి జాడ వినుట

గీ. జీవపరమాత్మసంపర్కసిద్ధికైన, చొక్క విద్యాప్రవహారంబు సోమధరుని
మూర్తిసంవీక్షణము బంధమోచనంబు, కాశిఁ గాఁపురమున్న శాస్త్రజ్ఞులనైన.

మ. ధరణీవల్లభ! సక్త్రోద నవిముక్తక్షేత్రమును జేరుచు
స్థిరపుణ్యాత్మలు ముక్తిఁ గైకొనుచుండెఁ జిత్రంబు ము న్నొక్కభూ
సురపుత్రుఁడు (మదాలసుండు...)శూన్యుండు దురాత్మసం
చరణోద్యగుఁడు గాంచె నందు మృతుఁడై శంభుస్వరూపోన్నతిన్. 107

మ. అరిన్ శ్వేతసరోజపత్రములలో నానందబాష్పంబులన్
దనుసీమన్ బులకాంకురచ్ఛటలు ... ...
ప్ప నరేంద్రుండంత మునీంద్రుఁ బల్కె విను మహాభవ్యాత్మ! నీవిట్లు చె
ప్పినయానందవచఃప్రసంగకలనన్ క్షేమంబితిన్ బాపమున్. 108

గీ. పుత్రసంపత్తికైఁ గాంక్ష పొరలు నాకుఁ, గలిగెఁ గా ...
గాఁజుఁ బూస నిరీక్షింపఁ గడఁగువాని, కరయ నవపద్మరాగంబు దొరకు నాఁగ.

క. విను ఉడివెఁ గాశీమహిమయు, ననిమిషగంగాప్రవాహాధిక్యము శం
భునికీర్తనంబువిధ)ములుఁ, గనుఁగొంటిన్ బ్రదుకఁగంటిఁ గౌండిన్యముని!

వ. మీర లిప్పుడు చెప్పినమదాలసుండను వాఁ డెవ్వం డెద్దేశంబువాఁ డేపురంబునం
గాఁపురంబుండుఁ దద్దుశ్చరిత్రం బెట్టిదిగాఁ గాంచిన తండ్రియుఁ దల్లి
యూ నెవ్వ రేమినెపంబున వాఁడు కులాచారదూరుం డయ్యెఁ గడపట నెట్లు
కాశిలోన మేను వోఁబడిగి గంగాధరుకారుణ్యంబునఁ గృతార్థుండయ్యె నీయర్థం
బుఁ జెటతెల్లంబు సేసి నన్నుఁ జరితార్థుఁ జేయవే యనుడుఁ దపోధనాగ్రణి
యశోధనాగ్రణిం గూర్చి కూర్చినసఖ్యంబున నిట్లనియె. 111

మ. ఇలకుం గుంతలపుష్పదామ మన శ్రీ నింపారి సొంపొందుకుం
తలదేశంబున రత్నగర్భపురికిన్ నాథుండు గంభీరని
శ్చలతేజోనిధి చంద్రకేతుఁ డపవిఖ్యాతోమకేతుండు త

మ్మాలచుట్టంబగువేల్పుసంగపడమునన్ బుట్టెన్ మహీవల్లభా! 112

ఉ. అవిమఖిల్లు మందమలయాల్లుఁ బయోరుహనాభభల్లుఁ గా
కోదరరాజకుండలసముజ్జ్వలగల్లు భజించి మించనా
భూసురవంశమణిపాళిల మహీసురుఁ డొక్కఁ డొప్పు వి
ద్యావివిషద్గురుండు మహిమాఢ్యుఁడు శ్రీనిధినామధేయుఁడై. 113

సీ. చతురాగముంబులు సకలశాస్త్రంబులు, నామూలచూడ మానట్లు తెలిసి
భక్తిసంపదయు నాసక్తియుఁ గల్గిన, శిష్యుల కవియెల్లఁ జెప్ప నేర్చి
యారయ జ్యోతిష్టోమ మాదిగాఁ గలసప్తసంతువు లన్నియుఁ దగ నొనర్చి
వేదాంతవిద్యావివేకం ... ...కులసోమయాజులుగఁ జేసి

గీ. తగినవారికి దానంబు దా నొసర్చి, సత్ప్రతిగ్రహశక్తిపై వేడుపు గలిగి
బ్రాహ్మణాకృతిఁ జూపట్టు బ్రహ్మవోలె, నని శ్రీనిధి ధీనిధియై తలిర్చె. 114

చ. (వ్రతములు చేసి) పెక్కు లుపవాసములన్ మఱి పెక్కు లుప్పిఁడుల్
ధృతి నొనరించి కూర్మిఁ బరదేసులఁ బిల్చియు వేలెఁ బ్రోచి మా
నితగతి మంటిదియ్యముల నేలకుఁ దెచ్చి కుమారుఁ గాంచెఁ ద
త్సతి... ... రగుఁజామ పతివ్రత సంతసంబునన్. 115

ఆ. అవనినాథ! భూసురాగ్రణి తనపుత్త్రకుని మహాసౌఖ్యఁ గూర్చెఁ బ్రీతి
నతిమహాలపాత్మ్యఁ డగు నీతఁ డని మీఁదఁ, దలఁపు జనులకెల్లఁ దెలుపు రీతి.)

క. ... ...చ్చుబాలకు, నొకపూఁటనె పెంచుచుండె నుద్వేగంబీ
తకురంగనేత్ర శుభకీ, ర్తికిఁ దగుశుభకీర్తి మోహదీక్షిత యనఁగన్. 117

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుం డగుసూనునకు పి ... జ్జనకుం డన్నప్రా
శనచౌలోపనయనాదికృత్యంబులు యథాశాస్త్రంబును యథాకాలంబును నగున
ట్లుగఁ జరకల్పితంబులు సేయించి వేదాదికంబులగు విద్యావిశేషంబులఁ బాండి
త్యంబు ... ధుఁడగు ధరామరకుమారి సుకుమారాంగిఁ జంద్రవద
నం జంద్రకళ యనుదానిం బెండ్లిచేసి సంతసిల్లుచుఁ దామరతంపరలగు సంప
ద్విలాసంబునం బెంపువహించి కతిపయసంవత్స ... ... మ్మహీబృందారక
నందనుండు. 118

సీ. కన్నుకన్నున మౌక్తికంబు లుద్ధాలించుఁ, జెలకుసింగిణి చేతఁ జెప్పకున్నఁ
ద్రొక్కనిచోటులు ద్రొక్కుచు మిన్నందు, జెక్కులుగలతేజి నెక్కకున్న
...... దిక్కులు పువ్వుఁగట్టించు, నలుఁగులు పొదిలోన నిలుపకున్న
మిసమిసమనుగంధ మీను బెక్కొమ్ము తోడఁ, జిగురెల్లనీడలఁ దగులకున్న

గీ, మానవిమానినీజనమానహరణ, ... సౌభాగ్యశంబరారి
యనఁగఁ జూపట్టె భూమిదేవాత్మజుండు, నాలుగించుల నాయౌవనంబునందు.

చ. చతురామ్నాయవిహారముల్ మఱచె శాస్త్రక్రీడ చాలించె మా
నితపౌరాణికవాక్యసంశ్రవణముల్ నిర్ధూతముం జేసె శ్రీ
నుతవాత్స్యాయనసూచిమారమతముల్ చూచెన్ గులాచారసం
గతికిన్ దూరముచేసె నెమ్మనము దుష్కర్ముండు పాయుం డొగిన్. 120

సీ. నెఱవెండ్రుకలు దువ్వి నిలువుకొప్పు ఘటించి,కుసుమదామము మీఁదఁ గుస్తరించి
నుదుట గందపుఁజుక్క నూల్కొల్పి నీలాల,పోగంట్లు చెవిఁబోయి బొందుపఱచి
తరలమై బంగారుతాయెత్తుగలముత్తె,ములపేరు పేరురంబున ధరించి
కటిఁ దాళిగోణాము కడచుంగుదరఁజీర, ఘట్టుదట్టి బిగించుగట్టి నడుమ

గీ, కేల డాఁపలిచిటికెనవ్రేలియందు, నలఁతిపగడాలయుంగరమునువుకొలిపి
గారణంబీనికలికిసింగార మొదవ, నాగజంబుగఁ జరియించు నతఁడు మఱియు.

ఉ. బోఁడికెమూఁపుపైఁ గరము పొందఁగఁజేసి కరంబుమోప్రియునం
బాడిగ లోలి మెట్టి కరపద్మము ద్రొవ్విరిచెండు మాటికిన్
వేడుకబారమీటుచు నవీననఖాంకవిలాసలక్ష్మితోఁ
గూడినమేను వమ్ముకొనఁ గ్రిమ్మరుచుండు నతండు వీథులన్. 122

శా. క్రాలుంగన్నులనిస్త.శ్రోమ్మెఱుఁగుబింకంబుల్ దువాళింప నీ
లాలోలాలకకాంతి తుమ్మెదలచాయం జాయనం బూర్ణిమా
పాత్రేయాంశువిఁ బోలుముద్దుమొ........వారులం
గేలింబెట్టుమదేభగామినులతోఁ గ్రీడించువాఁ డిమ్ములన్. 123

గీ. జూవ మన్నను మనియందుఁ బాదుకొల్పుఁ, బరధనం బన్న నపహరింపంగఁ గోరు
నబ్జముఖి ..., ందజేయు, బ్రహ్మవిద్యావిదూరుఁడై బ్రాహ్మణుండు. 124

గీ..గమియించూచినతంగేటికరణి సకల,భూషణాంచితగాత్రియై పాలుపుమిగులు
చంద్రికళఁ గూడి సంసారచ......డతఁడు దుర్బుద్ధి యగుట. 125

సీ. మూసినముత్తెంబు లౌసరోజాక్షులఁ, గలికికటారికత్తెలుగఁ జేసి
కలలోనఁ బరపూరుషులపొం దెఱుంగని,సతులపాతివ్రత్యసరణిఁ జెఱచి
గరివోనివయనున ... ... ...రుకంబు గట్టిపెట్టి
తల్లి కూఁతురు మఱఁదలు నాక చిట్టంటు,వలల నందతి కొక్కవావి చూపి

గీ, అర్యు లెఱిఁగిన గావంగు రసక విధ్వి,షేనములయందుఁ గలిగినబోధ మెడలి
ల్లజ్జచ ... ... ..., పరమకాముకముఖ్యుఁడు ధరణిసురుఁడు.

సీ. కానక కన్న సంతానంబు గావున, నాఁ గా దనఁగ నోడు నంబ యనయు
వలదని వారింపఁ జల మెక్కు నను శంకఁ, దా నూఱకుండంగనియట్ల యుండి యుండు
... ... యుండఁగాన, నిల్లాలు పతిచేఁత కెదుర వెఱచు
యెక్కడిదే ...మితని విస్తువ మంచుఁ, గోరి మిత్త్రులు బుద్ధిఁ గూర్ప రతని
గీ. బంధువు ల్వారి నిర్బంధపఱుప మనకు, నేమికారణ మని చెప్ప రింతె యొత్తి
అన్నితావుల ...(గంటకం)పరుఁ బరచరుండై నవనినురుఁడు. 127

ఉ. అల్లది మేలదయ్యె నటె యల్లది కానుక యుండెనె నాకు నే
నొల్లను దానివిత్తమును నొక్కటి మాపటినిన్న వీటిలో
మెల్లన పోవఁ గంటి న ... న్నఁ దాఁ
బల్లిదుఁడై చరించుఁ జెడుపాఱుఁడు మన్మథగోచరాత్ముఁడై. 128

సీ. పాటవరించినపీటవిటులయుల్కాలు దీర్చుఁ, బోరించుఁ దమలోన వారసతుల
పటిమ మూటుఁ గోడిపుంజాల(ను బోరాడించు),గామశాస్త్రప్రసంగములు చేయు
నడిగించు మగవానిదరి నర్థంబు వెదచల్లి, కలవారిగృహములు గన్నపెట్టు
సాముసేయును బోటుచందంబు గనుకోర్కు, కలికిబాగులు మీఱ నిలుపు ...
గీ. సంధ్యవార్పఁడు వేల్పఁడు చర్చసేయఁ, డాగమంబులఁ దీర్థంబులాడఁ డుదిత
తిథుల నుపవాస ముండఁడు తిప్పుకాయ చందములు దక్క భూసురనందనుండు.
క. ఈచందంబునఁ బరిసై, నీచాతిం దిరుగుచతని నిఖిలజనంబుల్
ఛీ ఛీ! యనఁ దొడఁగిరి యహహ,హా! చెడ నీ యశము కామియగు మూర్ఖునకున్.

ఉ. భద్రుఁడు తగ్గురుండు నరపాలగృహంబున మాన్యుఁడై నఘ్న
నేర్పగతిం దలిర్చుటఁ బ్రసిద్ధుఁడు కావున "బ్రాహ్మణో నహం
తవ్య" యటన్న నీతియు నరంబయి చెల్లుట నద్దురాత్ముఁ బా
పవ్యవసాయుఁ జంపుటకుఁ బౌరులు లోగుదు రేమిసేసినన్. 131

సీ. తనవు గాదని చెప్పెఁ దల్లి సద్బుద్ధులు, హేతుదృష్టాంతంబు లేర్పరించి
ధర్మశాస్త్రములయంతర్మర్మములు దెల్పి, వలదని వారించెఁ బలుచఁ దండ్రి
కులమును వాసియుఁ గలవాఁడ వేలన్న, యని చేరి బోధించి రనుఁగుసఖులు
"సరివారు నవ్వఁ ద్రిమ్మరి వేటి కయ్యెడు, చాలింపు" మనిరి సజ్జనులు పెద్ద
గీ. లిట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
వివరముగఁ దేటపఱిచిన వినఁ డతండు
హెచ్చి మూఁడవపురుషార్థమే యుహంబుఁ
బరము నీదొలిదని గాఁగఁ బదిలపఱిచి. 132

గీ. చిన్నవయసునఁ గడుఁ బ్రేమించి పెఱుఁగనిచ్చి, పంపలేరైరి సుతు వాలువన్నెమైన
తల్లిదండ్రులు మొలకైనతఱిని జెట్టు, వంపఁబడుఁగాక వెచ్చిన వంపనగునె.

ఉ. ఆరయఁ బాలపంటికుల మాఱడిఁ బోవఁగనిచ్చి వీటిలో
నారజనై చరించు ననుజామరనందనుఁ డిట్టివాఁడు నె
వ్వాఁడును జీరికిం గొనక ... ... జుల్కఁగా
నీసుస్థితిఁ జూచి రతిఁకింక్యుఁడు వీఁడని యేవగింపుచున్. 134

క. కొంకుకుఱసఁ గలుగుమచ్చిక, విడిచిరి తలిదండ్రు లాత్మ వినుగుచు జేలా
విడువక యట్లు దినంగా, దొ ... ... సఁగు నరేంద్రా! 135

వ. ఇవ్విధంబున మదాలసుం డగుమదాలసుఁడు దన్నుం గానునకైనం గొననివార
లగుటఁ జుట్టంబులఁ బుట్టినచోటులఁ బరిత్యజించి దేశాంతరంబు వోవం జిం...136

ఉ. ఒక్కటిఁ బిక్కటిల్లి యిరు లో యన నో యనునట్కఁ రేయిఁ బెం
పెక్కిన తెంపునం బురి మహేశ్వరధామముఁ జొచ్చి విస్ఫుర
దుత్కృష్టనీయరత్నములతోఁటి యనర్ఘవిభూషణావలుల్
వె ... ... ... పోలిబెట్టె నెట్టనన్. 137

క. కాఁగాదు దేవధన మని, లోఁగక లాగించి యడవిలో తెరువునఁ గా
రేఁగుల్లుఁ దంగేళ్లగ నతఁ, డేఁగెం దనచొప్పు పౌరు తెలుఁగకయుండన్. 138

చ. మునుకొని జన్మభూమి ... ... ... మలోఁ
గనియెను బ్రాహ్మణబ్రువుఁడు కాంచననిర్మితకేళిశైలమున్
దినకరచుంబికేతుమణిదీప్తివిశాలముఁ బూర్ణచంద్రమో
వినిమయయోగ్యయౌవతవిశదముఖాబ్జముఁ గన్యకుబ్జమున్.) 139

ఉ. ... ... వస్తువులఁ బుట్టినయిల్లగునమ్మహాపురం
బాశయ ఘోషమార్గమున నల్లన చొచ్చి ధనాఢ్యు నొక్కఁ చే
హాయి వశంబుసేసికొని యాతనిచేతికి సొమ్ము దావఁగాఁ
జేరికయిచ్చి సాత్త్వికులచిహ్నములతో ... ... 140

ఉ. మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో
మానవపంక్తితోఁ గలసి మచ్చికరై తలలోనినాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేఁకువఁ దేజము గాంచియుండెఁ బెం
పూనఁగఁ గొన్నివాసరము ... ... తటన్. 141

క. పాఁబడినపిదప మరునకు, లోఁబడియుం డిందు వారలోలాక్షులకుం
డాఁ బసిఁడిఁ బంపు విప్రుఁడు, తోఁ బుట్టినప్రజ్ఞగుణము తొలఁగునె యెఫిపా!

వ. అక్కాలంబున. 143

చ. (అనుపమమైనయ)ప్పురమునం దొకసానికి బిడ్డయై విమో
హనరుచిరాంగి రెండుబదియైనసమంబులమద్దులాడి క్రొ
న్ననవిలుకానిరాజ్యమహిమవ్యసమృద్ధికిఁ బట్టుఁగొమ్మయై
కనకలతావిధా ... ... చెన్నువహించె భూవరా. 144

మ. చదివెం గామకళారహస్యములు శిక్షం గాంచె వీణాదులన్
బదిలంబయ్యె సమస్తనాట్యకలనాపాండిత్యహేలన్ మదిన్
గదియించెన్ గరువంబు జాణతనమున్ గాంభీర్యమున్ సిగ్గునన్
బొదలెన్ బాలిక కేలికాజితమనుత్పూర్ణేందుబింబాస్యయై. 145

ఉ. పానికులంబులోనఁ గలసానులకెల్ల నవావతంసమై
మానిని మాననీయగుణమండన కొండికప్రాయమొప్పఁగా
సానలఁ దేరవట్టినమరుశస్త్రిసమాపోలె విటాలి జాలిఁకిం
చే నెటేఁగెన్ విలాసరసదేవతయై తగ నాఁడునాఁటికిన్. 146

శా. ఆకాంతామణి యిట్లు కామకకటాక్షానందనిర్వాహక
శ్రీకిం గూర్చునవిం(ము)శాఁబరఁగి రాజీవాక్షులం దాను లిం
గాకారంబున నొప్పు తన్నగరగర్భ్యావాసు నాగేశ్వరా
ఖ్యాకున్ శంభు భజింప నేఁగె నొకనాఁ డత్యంతలీలాగతిన్. 147

సీ. కుసుమగర్భంబైన కొప్పువెత్తావుల,సొబగు దిక్కులఁ బర్వ చోడుముట్టఁ
జపలకటాక్షవీక్షణవిభ్రమంబులు, కొమ్మెఱుంగులతస్కఁ గుస్తరింప
మొలకచన్నులమీఁద మొలకలెత్తినకాంతి, వలిపపయ్యెదఁ బైఁడి వలువ సేయ
అడుగుఁదమ్ముల తేటజెడఁగు మార్గమునకుఁ, గొప్రల్లత్తుకచాయ హత్తుకొలుప
గీ, కలికిపలుకులఁ దేనియ లొలుక నలసగతులు రాయంచనడపులఁ బ్రతిఘటింప
ప్రాణపంచాస్త్రదర్పకబాణ మనఁగ, నాతి వెంచేసె శితికంఠునగరి కపుడు.148

మ చరణాంభోరుహహంసకధ్వని నిరాశస్వాంతులం జొక్కఁజే
య రతిం బోలినమూర్తి విశ్వజనతాహ్లాదంబు హత్తింప న
త్తరుణీరత్నము ... ... డి యంతం దిక్కులం గెల్చి శం
బరవిద్వేషి సమంత్రశక్తికొనయొప్పున్ గ్రన్మరం జేరెనాన్. 149

పృథ్వీ. కనత్కనకకుంభసంగతము చారుముక్తావళీ
పినద్ధమణితోరణా( ... ... )తం
బనింద్రమత్యనుపమానవాద్యంబు నా
మనోజహరుధామ మమ్మహిళ చేరె హేలాగతిన్. 150

క. మెలఁకువ మెఱుఁగులు చూపులఁ, గలువలు పలుకులను ఐజర్కిళికలు
... ... ను నెలకొన, నలికుంతల యంతఁ గాంచె నళికచలాక్షుఁన్. 151

శా. జ్యోతీరూపము విశ్వలింగము ప్రయాచూడామణిన్ లోకవి
ఖ్యాతున్ బాలిక నీలకుంతల సరోజాస్యల్ వయస్యల్ ...
ప్రీతిన్ గన్నులు మోడ్చుచున్ విలసత్ప్రశ్రీ యొప్ప నాదేవుపై
గీతంబుల్ సొబగొందఁ బాడె రసము ల్లీలాఘ్రాణ్ని తానంబులన్. 152

చ. కలమృదులస్వరంబుగల కంజదళాక్షులఁ గూడి పాడున
క్కలికి యొ ... ... ధియము మెచ్చె నాత్మలో
శిలలు గరంగఁ దర్యులను జేసెడుఁ బల్లవలక్ష్మి భక్తిపం
క్తులఁ గలబొమ్మలం గరము దూఁకొనె జీవిత మద్భుతంబుగన్. 153

ఉ. ఆసమయంబునం ... ...సుదాలనుండు లీ
లాసఖులైనవారు కడలన్ బరిహాసకథాప్రసంగవి
న్యాసము చూప వచ్చి జలజాననపాట మనంబు రంజిలన్
జేసినఁ బోక నిల్చె గుడిచేరువఁ గేలికురంగశాబమై. 154

చ. నిలిచి ప్రయొకింతసేపు రమణీమణిఁ గాంచి ముదంబు విస్మయం
బలమి మనంబుతోఁ బెనఁగ నంగమునం బులకాంకురచ్ఛటల్
నెలకొనఁ దోన ఘర్మకణను నిండఁగ నవ్యములైనచేష్టితం
బుల నడలించి చిత్రకృపమూర్తియె నాఁ గనుపట్టె నెట్టనన్. 155

శా (కామాంధుం డను) విప్రసూనుఁడు మహోత్కంఠాతిరేకంబుతో
రామారత్నము పాటవెంబడిచె సంరంభంబులోఁ జంద్రభృ
ద్ధామం బప్పుడు చొచ్చి కాంచె నచటన్ దారుణ్యలక్ష్మీలతా
రామంబున్ నళినాక్షిఁ ప్రేక్షణసుధారాశిన్ రసావల్లభా! 156

ఉ. తారలలోని చంద్రికళ తమ్ములలోని మరాళి మల్లికా
వారములోని గంధఫలి ఋతువము తైపుఁజేరుతోవి.వి
స్ఫారమణీశ(బాక...)యాలలోపల మన్ననకన్నియన్
గోర్కినుతించె భూసురుఁడు గొబ్బునఁ జిత్తము తత్తఱింపఁగన్. 157

క. పానికుమారిక యగున,మ్మానినిఁ బ్రియమూని నిశితమన్మథశరముల్
మైనాట నాటఁ జూచె మ,హానందరసాబ్ధి నోలలాడుచు నతఁడున్. 158

సీ. చీఁకటిగొనఁబోలు చికురవల్లరులలోఁ, గనుపట్టుచిమ్మచీఁకటులు వొదవ
జడను గాఁబోలు నుజ్జ్వలచారువదనేందు,మండలామృతపూరమగ్న మగుచు

ఇఱుకునఁ బడఁబోలు మెఱుఁగారుపాలిండ్ల, దోయిసందు కరంబు మారఁబాఱి
అడుగుఁ జేరఁగఁబోలు నత్యంతగంభీర, నాభిసరస్సీమ నాడఁజొచ్చి
గీ, ఉదరవిలంబంబు వలగొన నరుగఁబోలు
మొగ్గిక్రిం జారంగఁబోలు నూరువులవెంటఁ
దిరుగఁగా నేరదయ్యె భూసురకుమారు
చూడ్కి యెలనాఁగ చెలువంబు చూచినపుడు. 159
మత్తకోకిలము. అంతనింతయు నింపుసొంపున నంతకాహితుఁ గొల్చి...
సంతసంబునఁ గూడి తోడివిశాలనేత్రలు దాను ది
గ్దంతి యానము మించుయానము గల్గి యింటికి నేఁగ వి
భ్రాంతి నెంతయుఁ బట్టి ధీనిధిపట్టి యిట్లను భూవరా. 160
ఉ. ఎవ్వతెయొక్కొ యీజలజనేక్షణ దీనికి నామమెద్దియో
యెవ్వనిపుత్త్రి (వైభవమొ) యివ్వనితామణిఁ గూడఁగల్గుటల్
బువ్వులకానిబారిఁ బడి పోవఁడె వారిజగర్భుఁడైనఁ బై
నివ్విగుబింబశక్తిహాసితేందురుచుల్ గరుడంబు చూసినన్. 161
చ. స్మరశరవిభ్రమంబు నవచంద్రికళావిభవంబుఁ బువ్వవ
ల్లరిఁ గల తేట బంగరుసలాకవిశేసము క్రొమ్మెఱుంగువి
స్ఫురణము నీమృగాక్షి యయి పొల్పెసలారెడుఁ గాకయున్న నీ
కరణి మదేభగామినులఁ గంటిమె యెచ్చటనైన వింటిమే. 162
క. అనుచున్ మోహాశాంబుధి, మునుఁగుచు మరుఁ డేయుబాణములఁ దూలుచు నొ
చ్చినవిప్రుఁ జూచి తత్సఖుఁ, డనియెన్ బరభావవేది యనువాఁ డంతన్. 163
ఉ. సానిది గాన యీప్రవికచసారసలోచన పొంద దుర్లభం
బైనది గా దెదెంతపని యన్నియుఁ జక్కనసేయువాఁడ లోఁ
బూనుము ధైర్య మిప్డె యిఁక బ్రొద్దిక నేఁటికిఁ బోయి నింటికిన్
బో నయమేది వట్టిసెకఁ బొందఁగ నేటికి విప్రనందనా! 164
చ. అని పరభావవేది వసుధామరనందను నొక్కరీతిచే
మనము మగిడ్చి చంద్రప్రభయమందిరమున్ వెడలించి యింటికిన్
జను మని యాఱడం బలికి చయ్యనఁ దాను యథేచ్ఛ నేఁగ నం
త నవనిదేవుఁడు( ... మ)దిం దలంపుచున్. 165
గీ. ఉచితకృత్యంబులన్నియు నుజ్జగించి, మృదులశీతలశయ్యపై మేను వైచి
ప్రబలమన్మథవిశిఖాగ్నిభర్జ్యమాన,మానసుం డగుచు పలుకు నిమ్మాడ్కి నధిప! 166
ఉ. పాటలగంధి నీకులుకుపాట నదేటికి వింటె విన్న న
ప్పాట మదీయధైర్యగుణపాటవ మేల ఘటించె నింక ని

ప్పాటఁ బసూనబాణశిఖిఁ బ్రాణము నిల్పఁగ నెట్లు నేర్తు హృ
త్పాటవ మేది తూలుటయె పాటిలుఁగాక యనేకభంగులన్. 167

గీ. జలజలోచన యీనాఁడు చంద్రనిశిత, బహుళకర ఘాతములచేత బ్రదుకు గలిగె
నేని యక్షంబు లేరాని విచ్చి గ్రైనఁ, బొందు గోనుకొందునె ట్లరవిందవదన. 168

సీ. సడివెళ్ళకుండంగఁ గుదియించి కొనకొంగు, పట్టి కర్పిమ్మ ముద్దు వెట్టనైతి
ఎవరి నిలువ రించి యిచ్చకం బొనరించి, యించుక మాట లాడించనైతి
చెలికత్తియలనైనఁ బిలిచి మీయెలనాఁగ, తెఱఁగెట్టిదో యని తెలియనైతి
మందయానముతోడ మఱలి యింటికిఁ బోవ, దెగ బ్రెగ వెంబడిఁ దగులనైతి

గీ. అకట యప్పుడు వాలొల్ప హస్తగతని, ధాన మూరక పోనాడి మానసమున
వగచుచుండినఁ గార్యంబు వచ్చునేల, యసమశరు శరపూపులకు నగవైతిఁ గాక!

చ. మతిఁ బరభావవేది కడుమచ్చికవాఁడని నమ్మి మోసపో
యితి నతఁ డాప్తుఁడేని నను నేటికి నేఁటికి నింటి కేఁగు మీ
వెతవెగ మానుమంచు నను వీడ్కొని తాఁ దినయంత నేఁగెఁ దె
ల్లితరులబుద్ధిలోనఁ జరియించువిమూఢున కేటిసౌఖ్యముల్. 170

క. తెచ్చినవిత్తము వృథగాఁ, బుచ్చక యమ్మచ్చెకంటిపొం దెఁకఁ గందున్
వెచ్చపడ వారవనితలు, వచ్చుటయే యరుదె యెట్టివానికి నైనన్. 171

ఉ. అంచితలీల నొయ్యఁ గళ లంటి మనం బలరించి నేర్పుతోఁ
బంచశరాహవంబునకుఁ బైకొనఁజేయుఁడుఁ జొక్కి కించిదా
కుంచితనేత్రకోణ యయిఁ గుబ్బచనుంగవ నాయురంబుఁ బొం
దించి సుఖించునో క్రొన్నుడతీతిలకం బొకనాఁడు వేడుకన్. 172

ఉ. ఏనొకవేళ గాఢరతి నేర్పుల లోపల డస్సి దూలినన్
మానితచూతపల్లవసమానగుణాధరసంభవామృతం
బానఁగ నిచ్చుచుం గలయ నప్పుడియున్ మది నాలుకొల్పున
మ్మానవతీలలామఁ దగుమచ్చిక నెన్నఁడు గారవించెదన్. 173

సీ. కొప్పిత్తునీలపురంగు గొదవచేసి చెలంగు, కమనీయకుటిలాలకములతోడ
సంపూర్ణశశితేటచాటుఁ జా యనుమాట, మొలపించునిద్దంపుమోముతోడ
హేమకుంభవిభూతియెమ్మె డించినరీతి, తోడికొనవచన్నుదోయితోడ
చిగురుటాకులమేలు చిన్నపుచ్చుఁగఁజాలు, మోహానంబగు చిన్నిమోవితోడ

గీ. పులినతలవిభ్రమము పూన్కి గెలుచునున్కి
డాలు దళుకొత్తుజఘనమండలముతోడ

వలనుమిగిలినభాగ్యదేవతయపోలె
మెలఁగుకలకంఠి యెన్నఁడు గలుగునొక్కొ! 174

సీ. వకుళపున్నాగచంపకపాటలానసీ,రుహవాటికలఁ గలవిహరణంబు
కలహంసకులపక్షచలితవీచీఘటా,కులసరోవరముల జలకమాట
అమృతనిష్యందసమోహనచంద్రికాధౌత,హనితహర్మ్యాగ్రంబులోనియునికి
కమలరాగోపలఘటితనూతనవేది,శైలకూటములపై వ్రాలుకడఁక
గీ. విరులు సొమ్ములు పూఁత లంబరము లమిత
భక్ష్యభోజ్యాదు లొనరినపనుల నెల్ల
నింపు సమకొల్పు తనవల్పునిందువదనఁ
గలసి వర్తింపలేకున్న నిలువు సున్న. 175

ఉ. అనుసమయంబునందుఁ గమలాప్తుఁడు లోచనగోచరాత్ముఁడై
వననిధినాథునిక్కునకు వ్రాలె సమస్తదిశాంతరంబులన్
గనకము పూసినట్టికృతిఁ గానఁగవచ్చెఁ దదంశురక్తిమన్
వనరుహలక్ష్మి కైరవవనంబులకుం జనె తోడుతోడుతన్. 176

సీ. ఈషద్వికుంచితాశేషపత్రిసరోజ,జఠరనిష్యందపుష్పంధయంబు
నీడద్రుమోన్ముఖనిర్భరజవఖగ,స్పష్టకోలాహలాశ్లిష్టదిశము
భావితారాగమప్రీతిమల్లమల్లికా, ... ... వాదికంబు
చక్రవాకస్వాంతసాంద్రశోకానల,సంవర్ధనక్రియాసామిధేని
గీ. కాంతివిస్మేరముఖసరఃకైరవంబు, నీలిమావృతసకలావనీతలంబు
ప్రకటసంధ్యాసమాధిముద్రాబ్రహ్మణంబుఁ,జాలఁజూపట్టె పశ్చిమసంధ్యయపుడు.

సీ. కాలకాముకుఁడు దిక్కాంతలపైఁ జల్లు,వలుదకెంపుఁగపుఁబల్కులో యనంగఁ
జనమసంధ్యానాట్యచలదీశపటుజటా,గళితగంగాఫేనకణము లనఁగ
నాకాశమండలం బనుమధూకంబునఁ, బుట్టినవకంపుఁబూవు లనఁగ
... ... మణి కెజిగింప,వచ్చు పెంచినవాయసంబు లనఁగ
గీ. భావివక్షత్రివల్లభప్రకటబహుళ,భరితసత్కీర్తిచంద్రికాంకురము లనఁగఁ
జరగి జగదేకకళ్యాణపదవిలాస,కరములై యొప్పెఁ దారకోత్కరము లపుడు. 173

సీ. ... లయాంగుఁ, జిగురుఁగైదువు జోడు (చే)రఁబడియె
చాఁకలుగట్టె యిద్ధ్యల మృగంబులు లేతఁ,పచ్చికపట్టులఁ బవ్వళించె
వసుధమీఁదికి మిన్ను వ్రాలెనో యనఁ జెన్ను,దనుకొత్తఁజీఁకటి దట్టమయ్యె
పశదిశాంత ... ,హారి హేతివహాతులయందు విడిసె.

గీ. జారులకు మోహసంపత్తి చాలఁగొడవె, జోరసంచారముఁ గెల్లఁజోటుఁగలిగెఁ
జడమహాఘోరతిమిరాసనిర్భరతరంగ, సంగమంబున కినమూర్తి జాఱుటయును. 179

చ. కలువలశాంగు తామరలకాయు నిశాసతిజీవగఱ్ఱ తా
రలగమికాఁడు వెన్నెలకరాటము చీఁకటిపిచ్చుమొగ్గ చ
ల్వలగని చక్రవాకులవలంకు వియోగులపాలిజాలి వే
ల్పులకొఱవెల్లఁ దీయ్యటకుఁ ... చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 180

చ. పరిసుపముతోడ నస్తమితభానువిశేషముఁ దాల్చి రాగవి
భ్రమము మొనగూడఁ జంద్రుఁడు కరంబుల నంటినఁ జల్వఁ దాఁకియో
కమలిని మోహమందెచె నది గన్నె(నిపక్క్వనఁ దాను) నవ్వె లోఁ
గుముదిని దాన సిగ్గువడి గొబ్బున వెల్వెలనయ్యె నాతఁడున్. 181

గీ. ఉదయరాగవిభూతి పయోజసూతిఁ, బిదప నొదవినవెన్నెల మసనదహను
మేనఁ దలఁకొత్తుకప్పున దానవారిఁ, బోలి చూపట్టె నంత నంభోజవైరి. 182

చ. హరిహరిసంబుజాక్షి నిటలాంచితచందనబిందువో యనన్
గరమొ దలిర్చెఁ జందురుఁడు కప్పును జూడఁగనొప్పెఁ దస్సర
త్పరిమళలాభలోభపరిపాకవశంబడచి త్తవృత్తియై
తిరముగ(వ్రాలి) యున్నయెలదేఁటియుఁబోలె జగంబు మెచ్చఁగన్. 183

చ. వలపులరాచవారికిని వత్సుఁడు చల్లనిమేనివాఁడు క
ల్వలచెలికాఁడు సైనయొఱపుల్లభజారుఁడు ప్రేమ యామినీ
కులట మునుంగు గాఁగ నొనగూర్చిన నల్లనిచీర మేనికిన్
దొలఁగఁగఁ దీసెనాఁ బరగి తూలెఁ దమంబు దిగంతరంబులన్. 184

మ. ప్రమదధ్వాంతమదేభపాకలము చక్రిస్వాంతశోకాగ్నిధా
య్య చకోరీకులజీవనాపథము తారానందకందంబు ప
ద్మచరశ్రీభరపశ్యతోహరము కందర్ప ... ... ...
ఖచరప్రక్రియ పర్వె వెన్నెల నిశాచంద్రానవాహాసమై. 185

సీ. సకలదిక్కాంతలా మిత్రిక వసంతము చల్లుకొనఁ గ్రొమ్మొ చందనక్షోద మనఁగ
నాకాశసిద్ధదేహంబునఁ బూసిన, నూతనస్నిగ్ధవిభూతి యనఁగ
రాజు నిశారాజ్యరతి మంగళాభిషేకంబునఁ దొరుగు గంగాంబు వనఁగ
కాలధీవరుఁ డంధకారమీనంబుల, సంగ్రహింపఁగ వైచుజాల మనఁగ
గీ. కడఁక రేచాను మైనిండఁ గప్పుకొన్న, జిలుఁగుబాళింపువలిపంపుఁ జేలయనఁగఁ
దగి చకోరంబులకునామెతలు ఘటించి, తెలఁది వెన్నెలగలయుంగ దొలుకరించె.

వ. ఇట్లు సకలలోచనానందకరుండగు నిశాకరుండు మృగమదమకరపత్త్రాభిరామం
బగు సుత్రామదిశాకుశేశయగంధికపోలఫలకంబునుం బోలె నీలరేఖాకలితాంత
రాలుండై నభోమండలంబు నలంకరించి కలువలకుం జలువయుఁ గైరవంబులకు
విహారంబును జకోరంబులకు నికారంబును, నిందుకాంతంబులకు నిష్యందంబును,
రిక్కలకుఁ జక్కఁదనంబును,... ... ...పంకజంబులకు శంకయుఁ,
బాంథులకు నంధకారంబును, దనుంబునకు భ్రమంబును, జాటచ్చరులకు వెచ్చ
యు, జక్రవాకంబులకు వికిరియయు నెలకొల్పి యనన్యదుర్లభంబగు విభ్రావిభ
వంబున వెలసియుండె నప్పు డప్పుష్పింధు విప్రయోగవ్యథాధూయమానమాన
సుండై వేఁడివెన్నెలం బొక్కి యుక్కడఁగి యొక్కరమణీయస్థలంబునఁ గనక
లతం దలంచి యంతర్గతంబునం జింతింపం దొడంగె. 137

ఉ. (ఓయెలనాఁగ!) నాకు నిలుపోపని తాపము నూలుకొల్పి నీ
వేయెడ నున్నదానవు? మదేకదవస్థ హరించి చక్కఁగాఁ
జేయుట నీదుపాలనె పసించుట యించు కెఱుంగవైతి వ
య్యో! యిసరాకుఁబోఁడులు దయోదయ మింతయు లేనివారలే? 188

ఉ. ఈపికరాజి యీశుకము లీశశికాంతులు నీసుమాప్తుఁడున్
శ్రీపరిపక్వచంద్రికలచెల్వము లీయలిపోతఝంకృతుల్
కోపవదంగజాతశరఘోరనిపాతముఁ గూడి నాకు హృ
త్తాపముఁ జేయుచుండె నిఁకఁ దాళఁగఁజాలను గావుమా యెడన్. 189

చ. జలరుహగంధి! నీవదనసన్నిధి పెన్నిధి, నీమనోహరా
త్యలసకటాక్షవీక్షణవిహారము హారము, నీసుధామిళ
త్కలమృదువాక్యవైఖరులగర్వము పర్వము, నీకపోల ని
స్తులకళ చెల్మి కల్మి, యయితోఁ చెడు నా కిఁక నెన్నిరీతులన్. 190

సీ. మదిరాక్షి! నీముద్దుమాట లాలించిన, పారఁబట్టనె పికస్ఫారరమణి
యొలనాఁగ! నీముఖం బింత చూచినమాత్ర, వెలవెలచేయనే విధువిభూతి
హరిమధ్య! నీవదనానిలంబులు గ్రోలి, కలఁచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మనికెమ్మోవిఁ జుంబించి, చిదిమివైవనె మావిచిగురుటాకు
గీ. మత్తగజయాన! నీమేను హత్తియుండి, పెలుచ నాకులపఱుపనే యలపుఁదీవ
నీయపేక్షణ నా కింత నిబిడతాప, మానవతి నెపె వివేకంబు మానవలసె. 191

గీ. అనుచు ననమాకుగాకుగాహతులఁ జేసి, చిత్త మెరియంగ వెన్నెలచిచ్చుపెగలఁ
గ్రాఁగి యుడిపిన కజకల్పకల్ప మగుచుఁ, గడచె నాఁటిరేయి యంతటఁ బొడిచె నినుఁడు.

గీ. దినముఖోచితకృత్యముల్ దీర్చి యంత
వచ్చి పరభావవేది భావజశరాగ్ని
నవశుఁడై యున్నసఖుఁ జూచి యాత్మ నులికి
యతని మెల్లనఁ దెలిపి యూరార్చి పలికె. 193

క. వాలికలఁగు తెలిగన్నుల, బాలికకై యింత వంత బడలఁగ నేలా?
తూలి కడువైభవంబుల, కేలిక విఁకఁ గమ్మ నిన్ను నింతిని గూర్తున్. 194

మ. పలుకంబారకుమీ సుధాంశురుచికిన్ భ్రాంతంబు గానీకుమీ
తలఁపు న్మందసమీరణాంకురునకుఁ బంతోన్మూలకుం బోకుమీ
యలరుందావికి నింక నోధరణిదేవాపత్య! నా సత్య మా
కలకంఠిన్ నినుఁ గూర్తు నేర్తు మరలం గాలింతుఁ గామోద్ధతిన్. 195

చ. అన విని బాష్పధారలు నిజాననచంద్రునియందు మించురూ
పునఁ బొడగట్ట భూమిసురపుత్త్రకుఁ డున్నరుమంచు వెచ్చ నూ
ర్చి నిజసఖున్ మనోభిమతసిద్ధికరున్ ఘనసార్థకీర్తులన్
గని కడుదీనుఁడై పలికె గద్గదికావిలకంఠనాళుఁడై. 196

ఉ. కాముని బారిఁ దోర్చి నను గామినిఁ గూర్పక పోయి తక్కటా!
యేమనువాఁడ నిన్ను సఖ! యే మనువాఁడనె? విప్రయోగదుః
ఖామితతీవ్రవేదనల నందుమదేతదవస్థ యొక్కరుం
డేమిరయెఱుంగు? విశ్వపతి యీశ్వరుఁ డాత్మవిదుండు దక్కఁగన్. 197

సీ. కర్ణసూచిక యయ్యెఁ గలకంఠపరభృతహుంకారమహోదారకలకలంబు
సంతాపకర మయ్యెఁ జంద్రదాననాకరాబ్జాలోలతాలవృంతానిలంబు
గ్రీష్మోద్గమం బయ్యెఁ గృతగర్వయామినీరమణసుధాపూర్ణవిమలకాంతి
విభ్రాంతిపద మయ్యె వికసితప్రసవాసవామోదవారివిహారకలన

గీ. ఏమి సేయుదు? నాకింక నిందువదన, వదనపద్మావలోకనవ్యాప్తి లేమి
వామలోచనఁ గూర్చి నావంకఁ జేర్చి, యిట్టివెత మాన్పి ప్రీతిఁ జేపట్టు సఖుడ!

చ. అనవుడు నట్లుకాక మన కన్నిటికిన్ శివుఁ డున్నవాఁడు నీ
పని ఫలియించు నింతవెతఁ బట్టకు భూసుర యంచు మిత్రు వీ
డ్కొని పరభావవేది యనుకూలములౌ శుభసూచకంబులన్
గని మది నుబ్బుచుం జనియె గక్కునఁ దత్పురివేశ్యవాటికిన్. 199

వ. ఇట్లు ముందట. 200

మ. శతమన్యుప్రవరాననోపమవిరాజత్తోరణం బైగనా
కృతగాంధర్వవిశేషగుంభితము లక్ష్మీపుండరీకాక్షుష
(ర్వతజాశంకరవాద్య)రాశరథరూపవ్యాప్తచిత్రంబు పో
షితపారావతముఖ్యకేళిఖగముల్ జేటీసమాకీర్ణముల్. 201

చ. విలసదపత్యవేదికము విస్ఫుటమంగళసంగతంబు ని
ర్మలశశికాంతకుడ్యము చ(మత్కృతిమత్కృతిధూపచేటికా)
తిలకము నైనవారసుదతీగృహ మొక్కెడ గాంచె నాత్మలో
పలుగడు విస్మయంబు గనుపట్టె మదాళినుచుట్ట మయ్యెడన్. 202

క. ఆమందిరంబు కనకల,తామందిర మగుట నిలిచి తద్దయు...
......దున కభిముఖుడై మెల్లన నడవ దోడ్తెగె నత డింపలరన్. 203

గీ. ఏమి సేయుచున్నవా రింటివారు, వచ్చితిమి మేము చుట్టాల మిచ్చటికిని
ననుచు దరహసితాననుం డగుచు జొచ్చె,నంత నాతండు తద్గృహాభ్యంతరంబు.

సీ. పగలు రాత్రిగ సేయు బరగంగ రాత్రి, పగలుసేయంగ గాన్పు దగిలి పట్టె
నిప్పుక లాడింగట్టె నెడసందుగలిగిన, సావడి కొట్టంబు చంక బెట్టె
మున్నీరు జగనీద మున్న మిన్నను గూర్చె,(నుంచును గొలువ ధూమంబు) దివియ
గన్పింప గా లోనిగనుపాప వెడలింప, బిట్టు శేషాహి వాకట్టు గట్టె

గీ. జాతి దైలంబు పుట్టింప జేతిలోన
సకలజగములు నొక్కట సవదరింప
జాలి యేపార్చు విటులకు జాలి యొసగు
కనకలతమాత మాయాప్రకారభూత. 205

చ. పరగగ నెల్లవారు విటభర్త్సిక యాచు దలంప పీటిలో
జిరముగ నెన్నికం గనినచేడియ లంజియతల్లి యిట్లు మం
దిరమునుగూర్చి వచ్చినసుధీమణినందనమిత్రు గారవం
బరుదుగ నాసనాదుల ముదస్వితుడుగా నొనరించె వెండియున్. 206

క. పాటలగంధులు దగ బరి,పాటిం బాటీరచర్చపై నెతి నలదన్
జేటిక (తనచే నొసగిన,వీటిక) గొని యిచ్చి యతని వినుమని పల్కెన్. 207

ఉ. మన్నన నామతిండలగు మంజులవాణికి జట్టుమైనది
ట్టన్నమభట్టునందనుడ వల్లుడ వారయ వావి నాకు నీ
వెన్నడు మాగృహంబునకు నేటికి రావిది నీకు వింతయే
క్షిన్నవృ గాన కూరిముల పెంపు దలంపవుగాక భూసురా! 208

క. వానకునో వడఁపునకో, పూనిక నీరాక వింతపొడమెన్ నాపై
నూనెనె యిన్నాళ్లకు నీ,మానసమునఁ గొంతకూర్మి మసలిన యయ్యెన్. 209

చ. తరతర మెన్నియైన మనఁదండ్లకు సొమ్ములు పెట్టనోడి లో
భరతినో యింత రావు హుసపంపున గాసిము గల్గియుండు నె
వ్వారిమది వేసరింపకు భవజ్జనయిత్రికి నేల భీతి లోఁ
బొరయఁగ బెద్దవారికి ప్రియంబొం దొనరింపుము నీవు మాపయిన్. 210

గీ. ఓడగట్టినదూలమై యుండవలయు, మీకు మాకును నెనరైనమిత్రభావ
మింటికిన్ వచ్చుచుం బోవు చుంట మేలు,నీకు మే మెంతవారము నీతి దెలుప.

క. చేయం జేయఁగఁ బొం దగు, పాయం బాయఁగ నెడలు బాంధవ మెందున్
మీయన్న గారికై యిడి, మాయందులఁ బొందు నిలుపుము విప్రవరా! 212

క. నా వివి మానసమున మో,దావేశము నివ్వటిల్ల ధ... ...మిత్రిం
డానెలఁదితోడ నిట్లను, ప్రాపిణ్యావిలాససంసఘటితులు చెలఁగన్. 213

క. ఇంటికి వచ్చినఁ జుట్టము, లింటికి రాకున్నఁ బరులె? యొనసినచోదలో
నంటినమచ్చిక గల్గినఁ, గంటం గనఁగొంటకేమి? (కమలద)ళాక్షీ! 214

చ. అది యటులుండనిమ్ము కమలానన! నీప్రియపుత్రి యవ్వనం
బొదవి విలాససంపదల నుజ్జ్వలయై విలసిల్లురేఖ చూ
చెద నని వచ్చితిన్ బిలువఁ జెప్పెద నొక్కరహస్య మున్నదియున్
(గొదువ కొఱంత)లేక సమకూరెడు నీమదిఁ బచ్చియుండినన్. 215

క. శాతోదరి నీకూఁతుం, జూపెము రప్పింపు మనుఁడు నుదతియుఁ బుత్రిన్
దోతెచ్చి యంకసీతికఁ, జేతో మోదమున నిల్పి చెన్నలరారన్.) 21

సీ. (కలికి)బంగరుబొమ్మ కందర్పబాణంబు, తొలకరి మెఱుంగు వెన్నెలలనిగ్గు
పగడంపుఁదీగె సంపంగిక్రొన్నన చిన్ని,హరిణాంకురేఖ కప్పురపుపెరము
జాతిరత్నశలాక సాకారమధులక్ష్మి, (రతిసాలజిగితేట) అతనురాణి
పెంచినచిల్క జీవాంచితాలేఖ్యంబు, కస్తూరివిగరంబు కళలకరువు

గీ. ననఁగఁ గమనీయమహితమోహనవిలాస,భాసమానాంగి యగుకూఁతుఁ బట్టిచూపి
పలుకు బలుతియ్య మింపులు గులుకునట్లు,(వేషమూదివేశ్య)వరభావవేదితోడ.

గీ. నీకు నాతోడునను మ్రవనీను రేంద్రి!,మెచ్చు మింగఁదలంచిన మృదునియాన
నిజము చెప్పుము మత్పుత్రి నీలవేణి,నవతు పూఁబోఁడి గలదె యిజ్జగమునందు.

ఉ. చక్కనివానిఁగా వయసుచాలినవానినిగా ప్రదాతగా
తక్కనివానిఁగా విటులధర్మ మెఱిఁగినవానిఁగా సిరిం

పెక్కువవానిఁగా సొబగుఁ బేరును బెంపును గల్గువానిఁగా
నొక్కనిఁ జూడుమీ యరసి యుగ్మలి కన్నెతనంబు విడ్వఁగన్. 219

ఆ. ఎదిగి పసితనంబు ప్రిదిలిన నామైన, తగవు గాదు నిల్పఁ దలిరుఁబోండ్ల
నట్లుగాన దీని కనుకూలుఁడగు నొక్క,విటశిఖామణిని వెదకు మీవు. 220

శా. నేపాళేంద్రుఁడు మాళవేశ్వరుఁ డవంతిస్వామియున్ మున్నుగా
భూపాలోత్తము లెందఱేని ధన మింపుం బెంపు దీపింపఁ దా
రీపద్మాననకిచ్చి పొందు గొనుకో నేమేమొ యంచున్నవా
రా పృథ్వీపతు లిచ్చు నీవి చెన నా కాకాంక్ష లే దింతయున్. 221

క. మనసును మర్మంబు నెఱిం,గినవానికిఁ దగినవానికిని బొందుగ నీ
తనజానను జేసెద నే, నని నాయున్నతి తలంతు వనసీదేవా! 222

వ. అనవుడు నది యతనిచెలికానిమనోరథంబునకు ఫలకాలం బని యమ్మహీదేవుం డావేశ్యమాతకు ని ట్లనియె. 223

గీ. మంచిపని సేసితివి నీవు మహిపసుతుల,తోడిజట్టును జొరక రోయ తోయజాక్షి!
మనము సంసారులము గాన మనకుఁ దగిన,వారితోడను బొందు భావ్యంబు చేయ.

మ. ఒకఁ డున్నాఁడు మదీయబాంధవుఁడు గణ్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాణండ యంచున్ దనున్
బ్రకటింపన్ భవదాత్మజాతకుఁ దగున్ భామా యతం డీను బు
చ్చుకొ సామర్థ్యము గల్గుఁ జేయ సమకూర్చున్ నీకు నైశ్వర్యముల్. 225

చ. అనవుడు నింతి యిట్లనియె నట్టిదయేని ధరానిలింప! నీ
తనినరసజ్ఞుతో సరసిజాననఁ గూర్పుము మాకు వచ్చు న
ర్తనములెల్ల నిచ్చి యుచితజ్ఞత నావుడు నియ్యకోలుమైఁ
జనియె నతండు నెమ్మనము సంతసమొంద వయస్యపాలికిన్. 226

క. చని తనపోయినయంతయు, వినిపింపఁ బ్రమోదవార్ధివీచులలోనన్
మునిఁగి మదాలసుఁ డాలిం,గనమున సఖు గారవించి కడు నగ్గించెన్. 227

సీ. పొసఁగ నీగతి మదాలసునిచేతఁ గూర్మి సం,భావితుం డయి పరభాసవేది
తదనుమతంబునఁ దపనీయరత్నవ,స్త్రము లాదిగాఁ బదార్థము లసంఖ్య
ములు సానిజననికిఁ దలఁపుకోరికకంటె, నినుమడిగా నిచ్చి కనకరత్న
సంబంధమునుబోలె సరసులు గొనియాడ, ఘటియించెఁ జెలికానిఁ గనకలతను
గీ. కుసుమవల్లరి నలదేఁటిఁ గూర్చుమలయ,పవనుకైవడి నంత నాబ్రాహ్మణుండు
మన్మథాద్వైతసుఖవార్ధిమజ్జనమునఁ, దోఁగి పరితాపమంతయుఁ దొలఁగఁ జేసె.

చ. ఉడుగని కామతంత్రముల నూని మనోజ్ఞము పల్లవింపఁగాఁ
గడఁగి వశావశేభపతి కైవడి మత్తమరాళికారతిం
బడికెడు రాజహంసపతి పోల్కి మదాలసుఁ డన్మృగాక్షితో
నోడఁబడియుండె సంతతము నొండుతెఱంగుల నుజ్జగింపుచున్. 229

గీ. మాడ లన్నను మాడలు మణివిభూషణంబు లన్నను మణిభూషణంబు లెలమి
వలయు వస్తువు లెల్లఁ గైవసము సేయు, సానితల్లికి నవ్విప్రసూనుఁ డిట్లు. 230

క. భజనచెడి దానిపొత్తున, భుజియించెను మధువుఁ ద్రావెఁ బోల యంటె వెసన్
ద్యజియించెఁ దగిననడవడి, కుజనుండై ధరణిసురుఁడు కుత్సితబుద్ధిన్. 231

ఉ. పాటలభంగశోభిమధుపానవశుం డయి చొక్కి మిక్కిలిం
బాటున మేది భూసురుఁడు పాటలగంధికిఁ జిక్కి కాటికల్
హాటకముల్ మణుల్ గలపదార్థము లన్నియు నప్పగించె వే
(యేటికి మోహవార్ధి నశమే) తరియింపఁగ నెట్టివారికిన్? 232

సీ. పతితుని పోఁదు పాపము చుట్టు నని రోసి, ప్రాణబంధువు లెల్లఁ బాసిచనిరి
యొట్టినిప్పులయందుఁ బట్టిచూడఁగ లేమి, యతఁగు నే దొరయును బుడుకఁ డక్క
మింతి (బంధుగు లెల్ల నిటఁ దపాతురిం డంచుఁ), గైకొనరై రొక్కగవ్వకైన
సత్యంబు చాలనిచపలుండు వీఁడంచు, వెచ్చంబు వెట్టంగ వెఱచె బచ్చ

గీ. వలపు గలిగియా జనయిత్రి వలన వెఱచి, కనకలత దక్కి మాఱుమొగంబు వెట్టె
నీతెఱంగునఁ జెడెఁ గాని (యింతపుణ్య, కర్మసం)స్కార మతనికిఁ గలుగదయ్యె.

సీ. ముసు (ముచ్చిలించి తెచ్చినయర్థ మంతయు, నపరిమితము వెచ్చమైనకతన
మనము నిల్పక పోఁబు మగువపొత్తునఁ దిన్న, గని తన్ను జనులు గైకొననికతన
(తనకష్టసుఖములఁ గను) చుట్ట మెవ్వఁడు, మానుగ నెచ్చోట లేనికతన
నున్నతభోగంబు లన్నాళ్లఁ గన్గి బిట్టొకసారె నవియెల్ల నుడుగుకతన

గీ. ప్రాణపదమైన యొలనాఁగఁ బాయుకతన
తొంటితేజంబు నుఱవేచి (దుఃఖి యగుచుఁ)
బురములోపల వసియింప వెరవుమాలి
యరిగె నెందైన నాబ్రాహ్మణాధముండు. 234

క. ఈచందంబునఁ జని యా, నీచాత్మకుఁ డొక్కచోట నిలిచి మనములోఁ
జూచును విత్తార్జన మెల్లైచేయుటొ యేమిభంగి నగునో యనుచున్. 235

చ. వసమరి విత్తహీనుఁడగువాఁడును బ్రాణములేనివాఁడు ధా
త్రి సములుగాఁగ నెన్నుదురు ధీనిధు లట్లగు గాన నాకు వె

క్కసముగ విస్తుమేకరణిఁ గన్గొడిఁ బ్రాణమువోలె దాన నా
వసముగఁ జేయనొక్క ప్రియభామిని రూపమనోజకామినిన్. 236

గీ. కనక మార్జించు నెన్నిమార్గముల నైనఁ, గనక మార్జించుకొని కొందుఁ గనకలతను
గనకలతఁ గూడ నీమాఱు గలిగెనేని, వేయు నేటికి త్రిజగతీవిభుఁడఁ గానె.

శా. ఆవింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు నానాధన
శ్రీవాసంబుల నాఁగ వింటను జనశ్రేణుల్ ప్రశంసింప నే
నే వేగం జని తద్ధరాస్థలము పృథ్వీపాలకాగారముల్
ప్రాప్రీణ్యంబునఁ గన్నపెట్టి సకలార్థవ్రాతముల్ దెచ్చెదన్. 238

క. కడియును గత్తియు నాచే, వడి యుండినయేని పద్మభవునిల్లైనన్
వడిఁ జొచ్చి కన్నమున వెస, వెడలింపనె మిసుకకుండ వేదండంబున్. 239

క. అని కృతనిశ్చయుఁ డగుచున్, జనియెన్ గహనంబు త్రోవ సాహసవృత్తిన్
మనమునఁ గొంకక దక్షిణ,మునకై ధనకాంక్ష దన్ను మునుకొని తివియన్. 240

చ. ఘనరగులింతితోఁ బెరసి నీడమెఱుంగున నున్నవాఁడు గా
వున నడవంగలేక తనువుం గలచెమ్మటల్ దూలఁ జిక్కి విం
ధ్యనగసమీపకాననమునందుఁ బథిశ్రమ మోర్పఁడింపఁ ద
త్కనకలతావిటుండు వెడగాడ్పు రవిప్రభఁ గూడి వీవఁగన్. 241

క. వడదాఁకి దప్పిగొని యా, చెడుపాఱుఁడు పెదవు లెండఁ జెదరి పదంబుల్
వడవడ వడఁకఁగ వింధ్యపు,నడుతెరువునఁ బడియె నొక్కనగపతినీడన్. 242

శా. ఆవేళం ధరణీశుఁ డొక్కఁడు విద్యాపారుఁ డన్వాఁడు వి
ద్యావాణీవిభుఁ డొక్కభూమిపతిచేతన్ నిష్కముల్ రత్నముల్
దేవగ్రాహ్యములైన వస్త్రములు తృప్తిన్ దానరూపంబుగా
శేవం గైకొని వచ్చెఁ బాఱుఁ దనపట్టిం గూడి యాత్రోవకున్. 243

గీ. శైవరత్నంబుచే ధరాదేవుఁ డతఁడుఁ
దానుఁ దనయుండు వడదాఁకి తాపమొంది
యామ్రదాలను వసియించునట్టిచెట్టు
నీడ కేతెంచె నొక్కింత నిలుచుకొఱకు. 244

క. ఆచెట్టునీడ నప్పుడు, చూచె మహీదేవవరుఁడు క్షోణీశయనున్
వాచావిహీనముఖు గళ,గోచరజీవున్ విబోధకుంఠితు నతనిన్. 245

వ. చూచి వీఁ డెవ్వఁడొక్కొ? అగమ్యంబగు నీమార్గంబున కేమికారణంబున వచ్చిన
వాఁడో వీని కేమియైనదొక్కొ? తెలియవలయుఁ గాక యని చేరంజని యరసి

యుతని వడ(ద్రాఁకినవాని)ఁగావివేకంబున నిశ్చయించి కృపాళుండై విద్యా
పాలుండు. 246

చ. తనకరదీప్తిలోనిహిమధామసుధావిమలంబులైన తి
య్యనిసలిలంబు లొయ్యనఁ బ్రియంబునఁ బాణిసరోరుహంబునన్
... ... ;...ల గోముఖమండలి మున్నుగాఁగ వా
తనికి నతండు గొంత పరితాపభరం బెడలించె నందునన్. 247

ఆ. ఇట్లు నేదదేతి హీనస్వరంబున, నతని కనియె నమ్మదాలసాఖ్యఁ
డనఘ! కొంత మానె నాటాటము..., ... ...దగులు వాపు. 248

చ. అన విని సంభ్రమంబున దయాకరమూర్తి మహీసురుండునుం
దనమది హెచ్చరింప మును దత్తనువుం దడవంగఁ గొన్నిని
ల్చినసలిలంబులన్ దనవఁ జిల్కుచుఁ గుత్తుక డెక్కు (నంతసం
తన సరిచేసికొంచును యథాస్థితి నూనఁగఁ జేసెఁ బ్రాణమున్. 249

ఆ. అట్లు నేదదేతి యల్లన చే గాలు, గదలనిచ్చి వదనకమల మెత్తి
కనులు విచ్చి చూచి గ్రక్కున లేచి కూ, ర్చుండి మాటలాడుచుండె నంత. 250

సీ. తెలిసి యం(తట ధరిత్రీదేవకులనాప,కుండు)విద్యాపాలుఁడండవినతి
చేతఁ బ్రీకునిఁ జేసి చేవోయి మొగుడించి, వినయావనమ్రుఁడై యనియె నతని
ననఘాత్మ! నీకతంబున నిప్పటికిఁ (బ్రాణ,మున నుండ గంటి నీమూర్తి చూచి
సకలాంగకంబులు చల్లనయ్యెను నాకు, (నిజస్ఫూర్తి మెఱి(గింతు) నీవు వినుము

గీ. జాతివిప్రుండ వాదంబుచేత నోడి, సిగ్గుపడి శాస్త్రపాఠంబు నేయఁ గోరి
పోవుచున్నాఁడ నెట్కైనఁ బోయి పోయి, అగ్గిదాఁకితి నిచ్చోట నైతి నిట్లు.

ఉ. నామదిఁ దోఁచుచున్నయది నాయన! నీవు దలంప సర్వవి
ద్యామయమూర్తి వంచు ధృతి దప్పక నీపదపద్మయుగ్మమున్
బ్రేమ భజించి శాస్త్రములు పెక్కునతోఁ బఠియించి పోదనై
భూమిజనైకవంద్యగతిఁ జొల్చెద నిల్చెదఁ గీర్తిసంపదన్. 252

గీ. కాఁపురము నాకుఁ గడుఁబెద్ద కంచియంత
యిల్లు (శీధాన్యకటకమై హెచ్చు మిత్రు
లరయఁ దలవెండ్రుకలయంద అచ్చికంబు
లేదు గ్రాసంబునందు నోవేదమూర్తి. 253

వ. అనిన విని యట్లుకాక నీవు మాతం గుమారునిమాటు నీ కెవ్విధంబున నుండవ
లయు నవ్విధంబున మాతోడం గలసి వర్తింపు మని ప్రహృష్టలోలుండై విద్యా

పాలుండు నాళీకబాంధవుం డస్తశైలశిఖరం బరుగుటయుఁ దడయక సంధ్యాదికృత్యంబు లవంధ్యప్రకారంబున నొనరించి యథోచితంబుగఁ దృణాస్తరణంబగు ధరణీశయనంబునం బవ్వళించి నిద్రించుసమయంబున. 254

గీ. ఆకృశోదరుండు బ్రాహ్మణునందుఁ జాలధనము గలుగుట వీక్షించి తత్తఱించి
అది నరుస్తంబు మృచ్ఛిల నాత్మఁ దలఁచి ప్రబలసంతమసార్ధరాత్రంబునందు.

మ. తనుఁ జాకుండఁగఁ బోరిచినాఁ డనక వృద్ధబ్రాహ్మణుం బిన్నవాఁ
డని కొంకింతయు లేక తత్తనయునిన్ బ్రాణంబులం బిట్టు వా
పి నయుం బింతయు లేక చేరి పెఱజెం బేల్లైనతద్విత్తముల్
ధనకాంక్షాపరుఁడైన వానికి నిషేధంబేల చూపట్టెడిన్. 256

గీ. వెతకఁబోయినతీఁగ వేవేగఁ గాలఁ జుట్టికొనినట్లు కోరినయట్టిదూగ
మిట్లు దొరకిన సంతుష్టహృదయుఁ డగుచుఁ గనకలత కిత్తు నని నిరాఘాటగతిని.

క. ఆవేళఁ గదలిచనఁగా, దైవగతిం దెరువు దప్పిఁ దనపురితోవన్
బోవిడిచి కాశినగరికి, నై వచ్చె నతండు గొన్నియహములు పోవన్. 258

సీ. ఏవీడు విలసిల్లు శ్రీవిశ్వనాథజూటపినద్ధముగ్ధేందువిపులకాంతిఁ
జెన్నొందు నేపురం బన్నపూర్ణాఘనస్తనభారకాశ్మీరసౌరభముల
వెలయు నేనగరంబు విబుధకల్లోలినీకల్లోలమాలికసకములకలిమి
నేపట్టణం బొప్పు హేలామయూఁడు డుంఠివిఘ్నేశదానాంబువిభవలబ్ధిఁ

గీ. బెరిమఁ జూపట్టు నేపుటభేదనంబు, హృద్యకైవల్యలక్ష్మికి నిక్క యగుచు
నట్టియవిముక్తమునకు దినావసాన,సమయమునఁ జేరె వాఁ డదృష్టంబుకతన. 259

ఉ. అదురితాత్ముఁ డిట్లు మదనాంతకుపట్టణ మల్లఁ జొచ్చి బె
ల్లిదయయు వానయుం దమము నేడ్తెఱఁ గూడి జనావరోధముం
బ్రోదిగఁ జేయఁగాఁ గడచి పోవ వసంబటి ప్రాలుమాలి స
రోవ్పదరమైనయొక్క ... ... ... చొచ్చి శ్రీకాశులాత్ముఁడై. 260

క. నిద్దురకుఁ గన్ను మోడ్చునం, దద్దవిడిం దెక్కియున్న యంగోరగమ
హ్వద్ధవానజ్వాలావళి, నద్దినకోఱలకు వతని నాప్తునిఁ జేసెన్. 261

మ. ఘనహాహారవిషాగ్నిదగ్ధుఁ డయి తాపం బందుచున్నట్టిభూ
దివిజుం జేరి హరుండు విశ్వవిభుఁ డాదిస్వామికన్యాధవుం
డనధానంబున దక్షిణశ్రవణ మెయ్యన్ దారకబ్రహ్మవి
ద్యావిశేషప్రతిభోపదిష్టముగఁ జేయం బూనుకాలంబునన్. 262

మ. అరుణాక్షుల్ గురుకేశులున్ వికటదంష్ట్రాభీలవక్త్రాంతరుల్
శితబాహుల్ కరవాలహస్తులు ఖరచ్ఛాయోర్ధ్వకేశచ్ఛటుల్
భరితాహంకృతు లంతకానుచరు లాపాపాత్ముఁ బాశంబు న్మహో
ద్ధురవేగంబునఁ బట్టి తేరఁ జని రెంతో వంతము ల్పల్కుచున్. 263

గీ. ఒకనిఁ బట్టఁగఁ బనుగు రిట్లొత్తిపోయి, యమ్మహాబాలను కడ నున్నయంతకారి
దేరకొనిచూచి వచ్చిన తెరువు పట్టి, రంతకునికింకరులు భయభ్రాంతు లగుచు.

చ. తమపని కాకపోవుటక తంబున నప్పుడు విక్లబాస్యులై
యముఁ గని తద్భటుల్ వడిఁ బ్రయత్నవిఘాతముఁ దెల్పి చెప్పుచున్
శమనుఁడు కాలుఁడుం గినిసి సైరిభరాజము నెక్కి బ్రాహ్మణా
ర్భకుఁ గొని తేరఁగా నరిగె దట్టపుఁగింకరసేన గొల్వఁగన్. 265

మ. ఆక్రూరాత్ముఁడు మహోగ్రభావుఁడు త్రిలోకారాధ్యుఁ డీక్షింప తా
నలఘుస్ఫూర్తి ననుగ్రహించు నిది దా నాశ్చర్య మూహింప విం
తలు పుట్టెన్ మతి త్రిప్పవర్తనకున్ దాఁ గూర్చునే యుగ్రుఁ డ
ట్టుల దీనం జెను నెల్లధర్మములు చోటుం దప్పి త్యక్తంబులై. 266

క. అని సందేహింపుచుఁ దాఁ, జని కాశికలోనఁ గాంచె శమనుం డనసూ
తునిసరిగద్దెయఁ గూర్చుం, డినభూసురపుత్త్రి నతులనిర్మలగాత్రిన్. 267

గీ. చూచి మానుగ వీనులఁజూచుతోడవు
వేల్పునకు మ్రొక్కి యొకవంక వినయనమ్ర
దేహుఁడై నిల్చె నమ్మహాదేవునాజ్ఞ
శిరముపైఁ జేర్చి తలవంచి తరణిసుతుఁడు. ‘68

గీ. ఒదిగి యత్యంతదీనుఁడై యడఁగి మడఁగి, సిగ్గుపడియున్నజము నిరీక్షించి మున్నె
యతనిరాకకుఁ గారణం బాత్మఁ గాంచి, యమ్మహాదేవుఁ డీక్రియ ననియె నగుచు.

ఉ. వచ్చితి వేల? దండధర! వచ్చియు మూసినముత్తెమట్లు మో
మిచ్చి యొకింతయుం బలుక వేమి? మనంబున శంకఁ దక్కి నా
కిచ్చమా నావుడున్ హరునకున్ వెస నంజలి యాచరించుచున్
వెచ్చన యూర్చి యిట్లనియె వెల్లదనంబున వాకృతాంతుఁడున్. 270

ఉ. ఏమని విన్నవింతుఁ బరమేశ్వర! విశ్వజనాంతరాత్మవై
ధార్మికవృత్తి జంతువులఁ బట్టి వినోదముపోలెఁ ద్రిప్పుచున్
భూమగుణప్రభావమునఁ బొల్చినమేటివి నీవు మన్మన
స్తామరసంబు సందురువిధంబును గాన విదేమిచిత్రమో. 271

మ. విధురేఖావిలసత్కపర్ద! విను మావిప్రుండు దుష్టాత్ముఁడై
విధికిం బాసి నిషేధముం దవిలి వేవే లుగ్రపాపంబులన్
బాధలెల్లన్ హసియింపఁ జేసి పిదపన్ బొందెన్ భవద్రూప మీ
యధికారం బిఁక నాకు నేమిటికి ధర్మాధర్మముల్ లేనిచోన్. 272

సీ. మొదల బ్రాహ్మణకర్మములపట్టు వదలించి, జారుఁడై కులటలఁ జంకఁ బెట్టి
తల్లిదండ్రులమాట తలమీఱి వర్తించి, కైదువ ధరియించి జూదమాడి
చోరుఁడై శంకరుసొమ్ములు దొంగిలి, హత్తి వారాంగనపొత్తు దొడఁగి
గంజాయి భక్షించి కలు త్రావి నంజుఁడు, నమలి కృతఘ్నుఁడై వట్టడవిని

గీ. శాంతు వేదాంతవిద్యావిచారనిపుణు, నిరపరాధు మహీసురవరుని నతని
పుత్త్రికుఁ జంపి తుది నిన్నుఁ బోలినాఁడు, వీఁడు నేనేమియనువాఁడ విశ్వనాథ!

ఉ. కూరలు గూర్లఁగాఁ గుడిచి కోరిక లీరిక లెత్తనీక కాం
తారములోఁ దపంబు లతిదారుణభంగి నొనర్చువారికిన్
జేర వశంబుగానినినుఁ జేరి శుభాకృతిఁ దాల్చియున్నవాఁ
డేరికి నాటరానిఖలుఁ డీతఁడు చోద్యము ప్రోవు శంకరా!. 274

క. ఇఁక నేల ధర్మసంగతి, యిఁక నేఁ? పరోపకారహేలావిభవం
బిఁక నేల విధినిషేధము, లిఁక నేల వివేక మాత్మ నెఱుఁగుతలంపుల్. 275

క. వలసినలాగులు గ్రిమ్మరి, బలహీనుల వెఱవులేక పరిమార్చి తుదిన్
జలనంబు లేనినిన్నున్, గలయుట పనిగాదె తలఁపఁగా దేహులకున్. 276

ఉ. తొల్లియు శ్వేతుఁ గాచితివి తుమ్బుఁడు వీఁడని చూడ కాత్మ నో
ళిల్లుదయారసంబు గల ప్రేమ దగం గని బ్రహ్మఘాతుకున్
గల్లరి ...నిన్నుఁ బోల్చితిని కల్మషమూరుఁగఁ జేసి తద్రిజా
వల్లభ! యొల్ల నివిషమవర్తనమైన నిజాధికారమున్. 277

ఉ. నావిని మోముపైఁ జిఱుతనవ్వుదలిర్పఁ గృతాంతుఁ బల్కెన
ద్దేవుఁ డభంగురామృతవిధేయములౌ పలుకుల్ చెలంగఁగా
నో యిఁక భానుపుత్త్రి! మది నిల్పకు మీతమకంబు నీమహా
దేవుఁడు నేన తా నగుట తెల్లముగా వివరించి చెప్పెదన్. 278

శా. లోకు ల్గాడనుచుండఁగా నవనిలో లోలాత్ములన్ విప్రులన్
బాల్గానాథగవాదులన్ గెడపనీ పట్టంతు ... ...
... ... పుత్త్రి! మానవుఁడు మల్లీలానివాసార్హమౌ
నీకాశీనగరంబునం దొనవచో నెచ్చెన్ ననుం బోలుచున్. 279

సీ. పౌరుషంబు కొఱంతపడుట మేనసెకాని, కలుగదు వానివంగడమునందు
నెద్దుచందం బెల్ల నెక్కిరింతసెకాని, తగులదు వానివర్తనమునందు
రెండునాలుకలౌట పెంజారమునఁగాని, మత్తదు వానివాక్యములయందు
... ... ... దుప్పుడొంకెసెకాని, పరగదు వానిపాత్రిభవమునందు
గీ. భంగపోవుట తలపూవుపైనె కాని, నాటుకొన దింత వానిమానసమునందు
నెవ్వఁడేఁ గాశికాపురి కేఁగుదెంచి,బొంది దిగఁద్రోచు భాగ్యంబుఁ బొందెనేని.

గీ. ... శిద్ధితుఁడు పుణ్యుం డటన్న,పాపకర్ముండు సుకృతంబుపాలఁ బోవు
కాశి కేఁగినఁ బాపంబు గడప దన్న,పుణ్యమూర్తియు దురితంబుపొంతఁ బోవు.
గీ. తేఁటిమొక్కంటఁ బువ్వు తదీయరూప, మొందుగతి సిద్ధరసమున నూని యినుము
కాంచనం బైనకైవడిఁ గాశి నిల్చి, పాపకర్ముండు దనుఁ బోలు భానుతనయ. 282
క. ఈపుణ్యక్షేత్రంబున, నేపుణ్యుఁడు జడత వాయనిడి మల్లింగ
స్థాపనముచేయు నాతఁడు, ప్రాపించును బొందివారఁబట్టక ముక్తిన్. 283
మ. కడు నగ్రాహ్యమునైన యొండుమతముల్ ఖండించి యీకాశి నే
ర్పడరన్ నన్నుఁ బ్రతిష్ఠసేయుభువుఁడున్ బ్రాణంబులం బాయకే
జడలంగట్టు శశాంకపోతము శిరస్సవ్యాపిసిపోతమున్
మెడలం జుట్టు భుజంగహారముఁ బ్రభానిర్ధూతనీహారమున్. 284
గీ. ఇనజ! కైవల్యలక్ష్మికి మనికి యగుచు, వెలయు విందుల మన్మూర్తి నిలిపి నుమ్మ
వృత్రవధసంభవంబైన విషమకలుష,భరముఁ దిగఁద్రోచె దేవతాభర్త మున్ను.
క. వరపుణ్యజలజదివసే,శ్వరమగు నిట నన్ను నిలిపి చంద్రుఁడు మును త
ద్గురుకాంతాసంగమభవ,దురితం బెడలించి కీర్తిఁ దొడికెఁ గృతాంతా!. 286
గీ. ఒనర లింగప్రతిష్ఠచేనొండె మేను, విడిచిపెట్టుటచేనొండెఁ దొడుకవచ్చు
నిమ్మహాక్షేత్రమున ముక్తి యెట్టిపాప,కర్మునకునైన నిక్కంబు కడమ లేదు. 287
ఉ. కావున సర్వకల్మషవికారనిబర్హణ మైనయుప్పురిన్
జీవము నుజ్జగించిన విశిష్టుఁడు గావున దుష్టుఁడయ్యు భూ
దేవుఁ డితండు నేన యయి తేజముఁ గాంచెన కాక తక్కినన్
దావకదండఘాతములు దప్పునె వీనికి భానునందనా?. 288

ఉ. నీవు మదాజ్ఞ మాళివయి నిల్పి యథాస్థితి నుండు మంచు న
ద్దైవతసార్వభౌముఁడు ముదంబునఁ గాలుని వీడుకొల్పి భూ

దేవునిఁ గాంచి విశ్వాసము సతింప నిరంతరభక్తిరక్షణ
శ్రీ వెలయంగ నుండె సురసిద్ధవరాసురపూజితాంఘ్రియై. 289

సీ. కావున శ్రీకాశికామహాత్మ్యముఁ గొని,యాడ నెంతటివాని కలవియగునె?
నీవు నాకాశవాణీమార్గమున విశ్వపతి నవిముక్తేశు భక్తవరదు
సేవింపు నీకోర్కి సిద్ధించుఁ దడయక, యంచు దీవించి పొమ్మనిన నృపతి
కౌండిన్యమునిపాదకమలంబులకు (నెల),నాఁగయుఁ దాను వినమ్రిఁ దగుచుఁ

గీ. గాంచనస్యందనం బెక్కి కతిపయాను
చరులు దనుఁ గొల్వ వేడ్క నక్షణమ్మ కదలి
సరవిఁ బొడకట్టుననుకూలశకునములకుఁ
గరము హర్షించి విశ్వేశుపురికి నరిగె. 290

సీ. ... నరదంబుఁ జేర్ప నొక్కపురంబు,నందు నుండఁగఁ జేసి యాక్షణంబ
సురభాగ్యవతి ప్రభావతి పేరిమఁ దనమేని, నీడకైవడి వెంటఁ గూడి నడుచఁ
గైవల్యలక్ష్మికిఁ గంఠహారంబైన,విశ్వేశునగరంబు వెసఁ బ్రశస్త
మగు సన్మహాద్వారంబునందుఁ బ్రవేశించి, జహ్నుకన్యాయలోన జలకమాడి

గీ. యగ్నికృత్యంబు లొనరించి యతులహేమ,దానముల భూనిలింపులఁ దనిపి పూత
చిత్తుఁడై ధరణీకాంతుఁ డుత్తముండు, గుడికి గమనించె నతిభక్తి గొనలుసాఁగ.

శా. (స్వర్గంగాలహరీపరంపరా)హారమహాశ్చంచద్యశశ్చంద్రికా
సార్ద్రాలంకృతదిగ్వధూవదన దీవ్యత్తొండపీఠీమహా
దుర్గాధీశ్వరగోపభూవరకృపాధూర్లబ్ధసామ్రాజ్య స
న్మార్గాధీనమనస్క భూభరణహ ... ... గ్రణీ. 291

క. ఆశ్చర్యధుర్యధైర్య! వి,పశ్చిజ్జనకమలతరుణభాస్కరమూర్తీ!
నిశ్చలమానస! సత్యహ,రిశ్చంద్రనరేంద్ర! మతిసరీసృపవర్యా! 293

పంచచామరము. కలాకలాప! కృష్ణమాంబికాకుమార! ధీరతా
చలాచలాధినాథతుల్య! సత్ప్రతాపనిర్జితా
నలా! బలాహకప్రధానసవ్యమాపచాతురీ
సలా! హలాయుధేందుసన్మృణాళధిగ్యశోనిధీ!. 294

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభరణ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్ర కుమారభారవి(త్రి?)
బిరుదాభిరామ రామలింగయనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

దేవునిఁ గాచి విశ్వము నుతింప నిరంతరభక్తరక్షణ
శ్రీ వెలయంగ నుండె సురసిద్ధవరాసురపూజితాంఘ్రియై. 289

సీ. కావున శ్రీకాశికామహత్త్వముఁ గొని,తోడ నెంతటివాని కలవియగునె?
నీవు నాకాశవాణీమార్గమున విశ్వపతి నవిముక్తేశు భక్తవరదు
సేవింపు నీకోర్కి సిద్ధించుఁ దడయక, యంచు దీవించి పొమ్మనిన నృపతి
కౌండిన్యమునిపాదకమలంబులకు (సెల),నాఁగయుఁ దాను వినమ్రుఁ డగుచుఁ

గీ. గాంచనస్యందనం బెక్కి కతిపయాను
చరులు దనుఁ గొల్వ వేడ్క నక్షణమ్ము గదలి
సరవిఁ బొడకట్టు ననుకూలశకునములకుఁ
గరము హర్షించి విశ్వేశుపురికి నరిగె. 290

సీ. ... వరదంబుఁ జేర్ప నొక్కపురంబు,నందు నుండఁగఁజేసి యాక్షణంబ
వరభాగ్యవతి ప్రభావతి పేరిమఁ దనమేని, నీడకైవడి వెంటఁ గూడి నడువఁ
గై సల్యలక్ష్మికిఁగంఠహారంబైన,విశ్వేశునగరంబు వెసఁ బ్రవేశ
మగు సన్మహాద్వారంబునందుఁ బ్రవేశించి, జహ్నుకన్యయాలోన జలకమాడి

గీ. యగ్నికృత్యంబు లొనరించి యతుల హేమ,దానముల భూనిలింపులఁ దనిపి పూత
చిత్తుఁడై ధరణీకాంతుఁ డుత్తముండు, గుడికి గమనించె నతిభక్తి గొనలుసాఁగ.

శా. (స్వర్గంగాలహరీపరీత)హరమహాశ్చంచద్యశశ్చంద్రికా
వర్గాలంకృతదిగ్వధూవదన దీవ్యత్తొండపీటీమహా
దుర్గాధీశ్వరగోపభూవరకృపాధూర్లబ్ధసామ్రాజ్య స
న్మార్గాధీనమనస్క భూభరణహ ... ... గ్రణీ. 292

క. ఆశ్చర్యధుర్యధైర్య! విపశ్చిజ్జనకమలతరుణభాస్కరమూర్తీ!
నిశ్చలమానస! సత్యహరిశ్చంద్రనరేంద్ర! మతిసరీసృపవర్యా! 293

పంచచామరము. కలాకలాప! కృష్ణమాంబికాకుమార! ధీరతా
చలాచలాధినాథతుల్య! సత్ప్రతాపనిర్జితా
నలా! బలాహక(ప్రధానసవ్యమాపచాతురీ
నలా! హాలాయుధేందుసన్నిభప్రకాశదిగ్యశోనిధీ!. 294

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాధరణ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్ర కుమారభారవి(తి?)
బిరుదాభిరామ రామలింగయనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీ

# ఉద్భటారాధ్యచరిత్రము.

## తృతీయాశ్వాసము.

క. శ్రీస్తనపాళీశరధిప,దాస్తోకపరిదరదళితహరిహయరిపుశం
భుస్తుతిపరధురీణను,ధీస్తుత్యా! యన్నమంత్రిదేచామాత్యా! 1

వ. విన్నవింపుము. 2

గీ. ఇట్లు కృతకృత్యుఁడై యమ్మహీశ్వరుండు, వృషభకేతనరథ్యవీథి యేగుచుఁ
బ్రబలువిశ్వేశ్వరునిమందిరంబు డాసి, యతులపులకాభిరాముఁడై యతివతోడ. 3

శా. స్నిగ్ధాష్టాపదకుంభదీప్తి రవి నాశ్లేషింప శుభ్రాంబుద
స్రగ్ధావళ్యముఁ గేలిఁబెట్టుశిఖరప్రాంతచ్ఛటాశోభలన్
దుగ్ధాంభోనిధి దీటుకొల్పఁగ సుధాంధోనాథకోదండస
మ్యగ్ధామాశ్రియతోరణద్యుతులు నేత్రానందముం జావఁగన్. 4

సీ. ఉత్తాలతరపతాకోజ్జృంభణంబుల, జలజాప్తుహరులమే నులుకఁజేయ
రత్నగవాక్షనిర్యన్నిర్యన్మహాగరుధూపము(లును) నుత్కారవముఁ బెనుప
నిర్దయాస్ఫాలితోన్నిద్రఝల్లరీభూరి,ఝాంకారముల మిన్ను బధిరితముగ
సేవాసమాగతసిద్ధసీమంతినీ,తనురోచి మెఱుఁగులు తళుకులాడవ

గీ. సకలశాస్త్రక్రియంబులఁ చర్చసేయు,నాగమజ్ఞులకలకలం బనువు మిగుల
యోగవిద్యావిలాసప్రయోగపరతఁ, దగుపరివ్రాట్టు లంచితవర్తనలు సూప. 5

శా. ఆకుంబచ్చల ముద్రిచ్చిలిఁచుమణికుడ్యస్ఫూర్తి దూర్వాదళ
శ్రీకిం జాలి కురంగశాబకమనఃప్రీతిం బ్రసాదింపఁగాఁ
బ్రాకట్యాంచితసంచరత్కరిముఖప్రత్యగ్రదానాంబుధా
రాకల్లోలితగంధముల్ దశదిశాప్రాంతంబు వాసింపఁగాన్. 6

మ. అతఁ డబ్జాక్షుఁ డతండు దా వటి సురాధ్యక్షుం డతం డంతకుం
డతఁ డంభోనిధిభర్త యాతఁ డతఁ డాయక్షేశ్వరుం డంబికా
శ్రితవామాంగ! మహేశ! విశ్వపతి! వీరిం జూడు మీ విప్పుడిం
దతిచిత్తేశ మహాప్రసాద టంచు పనివెంటన్ నంది భాషింపఁగాన్. 7

ఉ. ఎక్కడఁ జూచినం బ్రమథు లెక్కడఁ జూచిన యోగిమండలం
బెక్కడఁ జూచినన్ ఖచరు లెక్కడఁ జూచిన సిద్ధయావతం
బెక్కడఁ జూచినన్ సుకృతు లెక్కడఁ జూచిన మూర్తితోడఁ బెం
పెక్కిన వేదము ల్గలిగి యొల్లసమృద్ధులఁ దేజరిల్లుచున్. 8

క. దీపించు విశ్వపతిగుడి, భూపాలుఁడు చేరి చొచ్చి పొలఁతియుఁ దానుం
జూపులు విలసిల్లఁగఁ దద్గోపతిగమునకు మ్రొక్కె గురుతరభక్తిన్. 9

వ. లేచి పులకితతనుఫలకుండై యాలికతలంబున నంజలిపుటంబు ఘటియించి
యిట్లనియె. 10

గీ. జయ మహాకాళ! విశ్వేశ! జయ మఘారి!
జయ మురాంతకసాయక! జయ మహేశ!
జయ విరూపాక్ష! ధూర్జటీ! జయ గణేశ!
జయ చతుర్వ్యూహ! జయ చంద్రశకలజూట!. 11

క. అలికాక్షుఁ బార్వతీధవుఁ, గలికాలవికారదూరు గణవరు మల్లీ
కలికాపక్ష్మ ధనేశ్వరు,చెలికానిని నిన్నుఁగొల్తు శివ! ఫణివలయా! 12

గీ. నీకు మ్రొక్కు లొనర్చెద నీలకంఠ! కంఠభాగకరీశ్వరదుంఠిజనక!
జనకముఖయోగిజనగేయ! సరళభావ! భావజాంతక! హర! యీశ! పంచవదన!

సీ. కామాహితుఁడ వయ్యుఁ గరుణతో నెట్లు భక్తులపాలిటికిఁ గామసుండ వైతి
పుగ్రిలక్షణరేఖ నొందఁజాలియుఁ సర్వమంగళాన్వితమూర్తి మనితి వెట్లు
భవరోగవైద్యవిభ్రమముఁ దాల్చియు నెట్లు,మాననితలయేఱుఁ బూనినాఁడ
వరసిచూడఁగ దిగంబరుఁడ వయ్యును నిరంతరవిభూతిస్ఫూర్తిఁ దనరి తెట్లు

గీ. తొడరి యింతంత యనరానిపొడవు నయ్యుఁ
గుదురుకొంటివి యేరీతిఁ గొమ్మచంట
నిట్టి నీసొంపు వర్ణింప నెవ్వఁ డోపు?
ఫణిలాంఛనజూట! పశ్శల్లలాట! 14

చ. అని శివుఁ బ్రస్తుతించి వసుధాధిపచంద్రుఁడు సద్గురూపది
ష్టనియమపద్ధతిం దవిలి చామయుఁ దానుచితస్థలంబు గై
కొని బుధపూజనాదుల నకుత్సితభక్తి నొనర్చి చేసె నం
దనఫలసిద్ధికై తపము తత్పరతన్ జగదద్భుతస్థితిన్. 15

మ. బహిరుద్భాసితశంభుమూర్తిని మనఃపద్మస్థితుం జేసి భూ
మహిళాభర్త జితేంద్రియత్వమును సౌమ్యస్ఫూర్తియుం బూని లో
కహితవ్రాతముదగ్రముగ్ సడలఁజేయగ్ జాలి చేయుం దపం
బు హరిత్పాలురు మౌనులుం జనులు నుద్భూతాద్భుతుల్గా మదిన్. 16

గీ. కొన్నినాళ్లు హవిష్యంబు గుడుచుఁ గొన్ని
నాళ్లు ఫలములు దినుఁ గొన్నినాళ్లు త్రావు
నారములు గాడ్పు లొకకొన్నినాళ్లు గ్రోలు
నొల్లఁ డెవ్వియు మఱి యంతనుండి నృపుఁడు. 17

క. పతి యేక్రియ వర్తించును, సతియును వర్తించు నట్ల సన్మార్గమునన్
బతియట్ల మెలఁగవలదా, పతిదేవత లైనపుణ్యభామల కెల్లన్. 18

సీ. నిర్మేఘమగు మింట నిర్గమించిననీరు, ధరణిపరాగంబుఁ బరిహరించుఁ
బరిమళంబును మందభావంబు గల్గిన,గంధవాహము శైత్యగతుల వీచుఁ
బుష్పాపచయవేళఁ బొడవులయ్యును గరాం,బురుహంబునకు నందుఁ దరులు వేగ
నన్యోన్యవైరంబు లడఁచి సత్త్వంబులు, వాత్సల్య మమరఁ బాంధవ్యములఁ దిరుగు
గీ. నార్తవం బగు గుణమెల్ల నవనయించి, మేని కింపైనగతిఁ బర్వ భానురశ్మి
యతిమునీశ్వరుఁడగు నృపాలాగ్రగణ్యుఁ, డతులనిష్ఠఁ దపోలక్ష్మి నందుకొనుడు.

ఉ. వాడను మేను నిట్టు లుపవాసములుండిన ధైర్య మింతయుఁ గ్
వీడదు సారెకున్ బొడమువిఘ్నములం గని యింద్రియంబులన్
గూడదు నెమ్మనంబు సముకూరినవిష్ఠఁ గురంగపాణిపై
నూడనిభక్తి గల్గి తప మొప్పఁగఁ జేయునృపాలమౌళికిన్. 20

క. పరిమితదినములలోపలఁ, జిరకాలతపఃఫలంబు క్షితిపతి గాంచెన్
హరకరుణాసంపన్నుల, కరుదారఁగ నందరానియట్టిది గలదే? 21

సీ. మండువేసవినాఁడు మార్తాండుఁ గనుఁగొంచు,నుండునగ్నులచుట్టు మెండుకొనఁగ
జలువానకాలంబు చలన మింతయు లేక, పద్మాసనస్థుఁడై బయట నిలుచు
దుస్సహంబైన శీతువునందు కంఠ,దఘ్ననీరంబులఁ దవిలి యకలు(?)
హరుఁడు శిఖరిమునఁ బ్రత్యక్షంబు గామిని, శంకింపఁ డాత్మ నిస్తంద్రుఁ డగుచు
గీ. పూర్వభోగంబుఁ దలపోసి పొరయఁ డింత,చాపలము మానిపరద్రష్టసరణియందు
నడుచుఁ దక్కినకుచ్ఛంపునడక యొందఁ, డీశ్వరాసక్తుఁడగు బ్రమథేశ్వరుండు.

క. శివరతికలిమి ధరణీ,ధవుఁ డుగ్రతపంబు నేయఁ దత్తేజముచే
రవిదీప్తి గుంటుపడియెన్,బవనంబులవీఁక నడలెఁ బ్రభచెడె నగ్నుల్. 23

ఉ. చెంగనిభక్తిచేఁ గొడుకు వేఁడుక ఘోరతపంబు సల్పురా
జుం గరుణింపఁగాఁ దలఁచె సోముఁడు విశ్వవిభుండు కాశికా
రంగమహానటుండు గుణరాజిఁ దట్టిదకాదె చూడఁగా
జంగమకల్పభూజము భుజంగవిహారుఁడు కొల్చువారికిన్. 24

సీ. చిగురుటెన్నెలగాయు చిన్నిచుక్కలరాజు, తలవాఁకకును నావసాలుపు నిలువ
మెడకప్పమించు గ్రిమ్మినచేతిపై జింక, మూర్వ్యాదళశ్రీఁ దొంగలింపఁ
బొడనైన తెలిమేనిపూఁతదావులఁ దావు, దరలి ఫాలాక్షంబు దమకపడఁగఁ
గటిసీమ దిండుగా గట్టినచేలకుఁ, గాక యెక్కినగిబ్బ కడఁకఁ ద్రొక్కఁ

గీ. బాఁపసామ్ములు నలుమోము పాలుకాడ
మూఁడుమోముల పెనుపోటుముట్టుఁ దాల్చి
పూనికయుఁ గ్గి కనుపట్టె భూతభర్త
పరమకారుణ్యమున మహీపాలుమౌళి. 25

క. సురగరుడయక్షవిద్యా,ధరకిన్నరవరులు బలసి తహతహతోడన్
హరుఁ గొలిచివచ్చి రంభో,ధరరవములఁ దెగడునుతివిధాధ్వను లమరన్. 26

ఉ. లోపలఁ దోఁచుచున్నయతిలోకుఁడు విశ్వవిభుండు ముందటన్
రూపముఁ దాల్చి నిల్చిన సరోరుహవైరికులాబ్ధిచంద్రుఁ డ
బ్బాపతి దండరూపమున భోరున మ్రొక్కి సముద్ధితాంగుఁడై
యాపురుషత్రయాత్మ మదనాంతకుఁ బ్రస్తుతిసేయు నీక్రియన్. 27

దండకము. శ్రీమన్మహాదేవ! దేవస్రవంతీపయోజాతసుస్నిగ్ధరుగ్ధాత్రిచంచజ్జటా
బృంద! బృందారకేంద్రాదిసాంద్రోరుకోటీరకోటీతటీరత్ననిర్యత్ననిర్యన్మరీచిచ్ఛ
టాటోపకిమ్మీరితాంఘ్రిద్వయా! అద్వయుండైన నీయొప్పు హృత్పద్మవీధిన్ విత
ర్కించి దుస్తర్కబంధంబులం ద్రుంచి ప్రజ్ఞానసుజ్ఞానసుల్లాళి విజ్ఞానసిద్ధిం
బ్రసిద్ధాత్ములై యుండఁగా లేక యేకాలమున్ జీకులై త్రిప్పుచున్ దుర్వివే
కుల్ ఖిలాచారసంచారులై చేగలే రెన్నఁడున్ నిన్ను నున్నిద్రచిద్రూపరూ
పాతిగా! నాగకేయూర! మాయూరపింఛచ్ఛవిస్ఫూర్తిపాటచ్చరోచ్ఛూననానా
దిగంతౌఘుడంభూలసీరంధ్రిధూమంబులన్ గీలికీలాకరాళోజ్జ్వలత్కీలసారాల
ఘుజ్జ్వాలలం బేర్చి కోలాహలోదగ్రమై క్రాలుహాలాహలంబున్ జగద్భీతితోఁ
గూడఁ గొంకూడి వేక్రీడమూఁబోలెఁ గేల న్వడిం బట్టి బిట్టెత్తి చిత్తంబు మ
త్తిల్ల నుత్తుంగహస్తంబునన్ గ్రమ్మ భక్షించి లోకంబు రక్షించి యక్షీణతేజం
బునం బొల్చుసద్రక్షకున్ నిన్ను నెన్నన్ దరంబా ధరంబాపరేణాంత యత్యం

తపఃశాలికిన్ శూలపాణీ! గణాధ్యక్ష! దక్షుండు మాత్సర్యదీక్షాత్ముఁడై క్రొవ్వి వీక్షాప్రహారైకమాత్రవధూతాంతకు న్నిన్నుఁ గన్నాని రప్పింప కుపాంగి దర్పించి క్రీఁచుందనం బొందుచున్ మందభాగ్యోదయత్వంబునన్ బన్ని జన్నంబు సేయంగ నంగీకృతోద్యోగియై యున్న మిన్నందికందర్ప దుర్వారదోర్గర్వ పర్వస్వసంహారవిద్యాసముద్యుక్తనేత్రంబుతోఁ జిత్రచిత్రోన్నతిం బొల్చి పెల్చున్ జగత్కంపనశ్రేణియై తూలునుద్యజ్జటాశ్రేణితో నేణభృత్ఖండమల్లీప్రసూనోల్లలత్ఖండభాగంబుతో భోగిపట్టాంచలోదంచదుద్దండమాణిక్యరేఖామయూఖావళీకీర్ణనిర్ణిద్రచతుశ్శ్రవోహారపుంజంబుతోఁ గంజగర్భాండగర్భప్రభేదక్రియాభీమభూమాదిక స్వామజోద్దామశుండాభ చండోజ్జ్వలన్మండలాగ్రాదిదీప్తాయుధస్తోమసమ్మోహితారాతిదృగ్వ్యూహబాహాసహస్రంబుతో దుస్సహంబై మహోత్సాహమై సాహసాధిష్ఠితంబైన శ్రీవీరభద్రాకృతిం బొల్చి సన్మానముం గన్నని న్నెంతవాఁడైన నింతంతనం జాలునే కాలకంఠా! నృకంఠీరవోద్రేకవిద్రావణామర్త్యవిద్విట్ఛిరఃపద్మపూజావిరాజత్పదాంభోజ! యంభోజసంభూతమూర్ధంబు భిక్షాటనప్రక్రియాపాత్రగా గోత్రభృత్త్యక్తకంకాళముం దాల్మియై యొప్పు చేమొట్టుగా దిట్ట యాశీవిషాధీశుఁ డంఘ్రిస్థలిన్ గండపెండేరరాజంబుగాఁ దేజముల్ గ్రమ్మ శార్దూలపుందోలు పైఁ జాలఁగాఁ గ్రాల ఫాలాక్షివారంబు లోకంగ రవన్ సుహోవాహముఖ్యంబుగా విశ్వచక్షుర్భయాపాదియౌ శ్మశానంబు ధామంబుగాఁ జేసి యొయ్యారికిం దేరిచూడంగరానట్టి దట్టంపురూపంబు ధరింపించియున్ ముక్తసంగుండవై భక్తియుక్తాంగుఁడై కొల్చుధీశాలికిన్ సౌమ్యవిస్ఫూర్తివర్తింతు వార్తార్తహారీ! పురారీ! విరూపాక్ష! పక్షోజచక్రంబులన్ జారునేత్రాసితాబ్జంబులన్ వక్త్రపద్మంబునం గుంతలోత్తాలశైవాలజాలంబునన్ బాహువల్లీమృణాళంబులన్ బంధురోష్ఠాచ్ఛబంధూకపుష్పచ్ఛటన్ మందహాసామృతస్యందడిండీరసారంబునన్ నిమ్ననాభీశుభావర్తగర్తంబునన్ రోమలోచ్చైర్వళీచ్ఛేదవీచీసముల్లాససౌభాగ్యయోగంబునన్ నిత్యలక్ష్మీనివాసోన్నతిం బన్ స్ఫురత్సైకతాభ్యున్నతిం బాదకూర్మస్థితిన్ బేర్మి మత్తిల్లు నీహార శైలాత్మజాకాసరోజాకరంబున్ మహాకేళిహంసంబవై లో రితం సాంగతుల్ గ్రాలఁ గ్రీడించుపోరిడం బ్రసూనేషుకోట్యర్బుదామందసౌందర్యధుర్యు న్నినుం గొల్చుపుణ్యుల్ విపశ్చిద్వరేణ్యుల్ గదా చూడఁ జూడాంశలస్యూతనీహారధామా! సుధాధామ! రామాకుచాభ్యంతరంబెట్లు నీ కున్కిపట్టై యొప్పెనే నీకుఁ గట్టన్ దదేభేంద్రచర్మంబె శర్మప్రదా! నిర్మలాత్మా! భవా

సీమహత్త్వంబు నిక్షిప్తముంజేయ గిర్నాథుఁడుం, జాలునే? నేత్రానీశతల్పాంకు

గా! భక్తకల్పా! సుధావిస్ఫురజ్జల్ప! అదృశ్యం బచింత్యం బనింద్యం బభేద్యం

బసాధ్యం బబాధ్యం బనూనం బహీనం బనంతంబునై యొప్పు మత్స్వప్నపాకం

బునం జేసి యాలోకసాధ్యంబుగాఁ జే.చె వాచంయమిధ్యేయమూర్తీ!

కృపాధారకీర్తీ! నమస్తే నమస్తే నమస్తే. 28

చ. అని కనుఁ బ్రస్తుతించుమనుజాధిపు మెచ్చి యుమాకళత్రుఁ డి

ట్లనియె ధరాధినాథ వినుమా యనుమానము మాని నీవు కో

రినవర మెట్టిదైన వివరించి రయంబున నిత్తు సత్తుగా

వను నలరించుభక్తులు గనం దగరే తమచింతితార్థముల్. 29

మ. అనినం బ్రాంజలియై నృపాలుఁడు దయాయత్తు స్మరారాతిదేవుఁ బ

ల్కె నుమానాథ! గిరీశ! చంద్రధర! నాకుత్ సద్వరం బిచ్చితే

ని విరాఘాటశరప్రతాపుని హిమానీశుభ్రకీర్తిప్రియుం

జనతారక్షణదక్షు నిమ్ము తనయుత్ సత్యాకరుత్ శ్రీకరుత్. 30

క. అనియడుగు శివుఁడు నీమనమునఁ గలకోరిక ఫలించు భూవర! కో నీ

వనితకు నిమ్మని కల్పక, జనితంబగుఫల మొకండు జనపతి కొసఁగెన్. 31

చ. ఒసఁగినఁ బుష్పలంబు మనుజోత్తముఁ డాదరమొప్పఁ గంటి పె

క్కసముగభక్తి మ్రొక్కెఁ గటాక్షముగనశ్ సతతోదయ నంత న

ర్యాసమవిలోచనుండును సురాసురయక్షసమన్వితంబుగా

వినవిన నక్షిగోచరతకి వింబగుచందము మానె నయ్యెడన్. 32

మ. వరదత్తంబగు కల్పవృక్షఫల మార్యస్తుత్య! విశ్వంభరే

శ్వరుకాంతామణి పాణివల్లభునిజాజ్ఞాసంగతిన్ నేమ మొ

ప్ప రుచిన్ లోఁగొనియెన్ సదాశివు మనఃపద్మంబునం జేర్చి శ్రీ

కరమై యొప్పుదినంబునన్ దనయుకాంక్షాయుక్తి మత్తిల్లుచున్. 33

వ. ఇట్లు సఫలమనోరథుండై యమ్మహారథుఁడు నిజనగర్యోన్ముఖుండై

యొక్కనాఁడు. 34

సీ. భక్తవత్సల! విశ్వభర్త! శంకర! నాదు, కోర్కి యీడేర్పుమీ కొంతలేక

అన్నపూర్ణాదేవి! యంబ! శైలతనితం, బిని! నన్ను రక్షించుమీ ప్రియమున

డుంఠివిఘ్నేశ! యుత్కటనుమ్ముఖప్రవృత్తి, నొందుమీ ననుఁ బ్రోచునొరిమ గలిగి

యఖిలలోకనమస్య! యాకాశగంగ! నిర్మలమూర్తి! యొసఁగుమీ మహిమ నాకు

గీ, రమ్యమతులార! యోపవిత్రాత్ములార!, యొరిమన కల్పసిద్ధి చేయుండు మిమ్ముఁ
గొలిచి యున్నాఁడ చల్లఁగా నిలిచినాఁడ, నరుగుచున్నాఁడ మీ యాజ్ఞ నాత్మపురికి.
గీ. అనుచు నా బాలగోపాల మవనిభర్త, యనుగు కాశికలో నున్న నందతికిని
బెద్దపిన్నతరంబునఁ జేరుగ్రిచ్చి, చెప్పి గమియించెఁ దా [illegible] మఁగుతిచి. 36
సీ. నలినాక్షితోఁ గాంచనస్యందనం బెక్కి, పెంపెక్కి భూజభభేదనుండు
వారణరథహయవరభటాత్మక మైన, బలము పార్శ్వంబుల బలసి కొలువఁ
గౌండిన్యమునిలోకమండలాధిపుసకుఁ, దనదువృత్తాంతంబుఁ దగినయట్లు
తేటతెల్లఁగఁ జెప్పి దీవించి యమ్మహా, మహుఁడు హామ్మన సంభ్రమమునఁ గదలి
గీ, చని మనోహరరత్నకాంచనవిచిత్ర, బహుపతాకాభిరామంబుఁ బటువినోద
పూరితము నైన తనపురంబునకు వచ్చి, మరల వహియించె గహ్వరి గురుభుజమున.
ఉ. సాగరసప్తకీవృతరసాసరసీరుహలోచనం గృపా
సాగరుఁ డానుధాంశుకులచంద్రుఁడు క్రిమ్మఱ నేలుచుండె నా
శాగజదంతకాంతముల సారెకు నాత్మవిశుద్ధకీర్తి నా
నాగతులన్ విలాసవశనాట్యము చూపుచునుండ నంతటన్. 38
క. గిరిజావల్లభకరుణా, పరిణామసమగ్ర యగుచుఁ బతిదేవత భూ
వరురాణి గర్భవైభవ, పరిశీలిత యయ్యె సకలబంధులు నలరన్. 39
మ. పలుకం బారెఁ గపోలపాళికలు పైపైఁ దోఁచె జాడ్యంబు చ
న్నులఁ బొంకంబు ఘటిల్లె సోగలగుకన్నుల్ వెల్లగాఁ జొచ్చె న
గ్గులు విచ్చెన్ వళిభంగముల్ సరులపైఁ గోర్కుల్ తమింబాసె వె
గ్గలమై చిట్టము లుట్టగాఁ దొడఁగె గాఢాచంద్రబింబాస్యకున్. 40
మ. కలగాంచుం దమురతిశూలధరుఁడై కన్పట్టు బాలుండు పొ
త్తుల నున్నాఁడని యాలకించు బయలం దోతెంచు గంధర్వగీ
తులు కైలాసవసుంధరాస్థలమునందున్ గొల్వు గూర్చుండఁగాఁ
దలఁచు బాలిక చంద్రశేఖరకళాదర్పస్ఫురద్గర్భయై. 41
మ. సరిదంభోనిధిశోభితాఖిలధరాచక్రాభిరక్షావిధా
చరణుం బుత్రుకుఁ గానఁగాఁగలసరోజాతాస్యకుం దోఁచు ని
ర్భరతన్ జిత్తమునందు శత్రువనితాఘాలస్థలీకుంకుమో
త్కరముద్రాహరణప్రవీణఖరఖడ్గప్రాప్తిపైఁ గోరికల్. 42
చ. కలుచరిసొమ్ములన్ వెలుకఁబారుముఖాబ్జముఁ గ్రమ్మనార్పులన్
బొలకల నిండుకుక్షియును దువ్వెనబోదలతో డితమ్మి వెం

స్తల నగునీలమాచుకయుగంబునఁ బొల్చుపయోధరంబు ల
త్యాలసకటాక్షము ల్గలిగి యంగన చూపలరించు భ్రాంతికన్. 43

సీ. అమృతాంశుకలనాయతవసంతాగమం, బరివీరజయగర్వహరణముద్ర
నిఖిలబంధుసరోజనీరజాప్తమరీచి, శాంభవతేజఃప్రచారవీధి
అహిరాజభారనిగ్రహముక్తికారణం, బాశాధిపతినిజాశాప్తతంబు
ప్రియసఖీవీక్షణోచ్ఛ్రయనవసంపల్లక్ష్మి, కల్పభూప్సితలతాపల్లవంబు

గీ, ననఁగఁ జూపట్టి పొదలె నొయ్యన దినంబు
దినమునను వృద్ధిఁ బొందుచు గొనబు మిగిలి
సాధుసంస్కారసంగతిసంస్కృతంబు
వనితగర్భంబు సౌభాగ్యవర్ధకంబు. 44

ఉ. ఐదు శుభగ్రహంబు లరుణాంశుని గూడుక యుచ్చగంబులై
పొల్పిది వహింప సొంపుగలపుణ్యదినంబున రాజురాణి శా
తోదరి గాంచెఁ బుత్త్రి నతులోగ్రవసిద్ధిణిమిత్రు విశ్వర
క్షాదితిజారిమూర్తి ప్రభుశక్తిసమాశ్రితభానుకైవడిన్. 45

వ. అంత. 46

సీ. వినుతపావనజలంబున మజ్జనము చేసి, కమనీయశుద్ధవస్త్రములు గట్టి
మౌహూర్తికులచేత మార్తాండముఖశుభగ్రహములయునవద్యగతులు దెలిసి
తరతమభావంబుఁ బరికించి పుడమివేల్పులకు సువర్ణంబు భూరిపెట్టి
పంజరంబుల నున్నపక్షుల బందీలహస్తుల విడిపించి యర్థాభంగి

గీ, వినుతదానంబు లొనరించి యనుఁగుఁజెలుల, యాట్ల నట్టింటఁ బగవారి నాదరించి
నగరదైవతముల నర్చనాసమృద్ధిఁ, దనిపె నుతజన్మదినమున ధరణివిభుఁడు. 47

ఉ. సంచితపుణ్యశాలి నృపచంద్రకళాభరణుండు దా విశే
షించియు శేషవాసనకుఁ జిత్రమణీకృతతోరణంబులన్
గాంచనదీపపాళికలు గ్రామములున్ బహువస్త్రపేటికల్
చంచలనేత్రలన్ దనయుజన్మదినంబున నిచ్చె వేడుకన్ 48

సీ. ఘుమఘుమనురుము నంకురితమౌ నూతనమణి వహించువిదూరమహి విధమునఁ
జెలుతపాత్రము తోడి శీతాంశువునిసొంపు,దలుకొత్తునపరదిక్కటి తెఱఁగునఁ
[illegible] విహరింప,చెలువంబుఁ దలమోచుకోలనికరణి
నవ[illegible]లంబుచే, వలులువెలాననకల్పవల్లిపగిది

గీ. భానురోంకారమును గూడి ప్రజ్వరిల్లు, విపులపంచాక్షరీమంత్రవిద్యరీతి
భగ్నకళ ప్రాణి దీపింపు బాలుఁ బొదివి, కూర్మిఁ దనరారె నృపురాణి కువలయాక్షి.

చ. జగతి నరిష్టములు దలఁగఁ జాలి భుజాభుజగాధినాథుపై
నిగుడుచుఁ గల్గుపుణ్యగుణనిర్మలమూర్తి కరిష్ట మింతయున్
దగులునె పాయుఁగా కనువిధంబున వీడె నరిష్టసంగమం
బగణితభాగ్యలక్షణవిహారికి భూపతిముద్దుపట్టికిన్. 50

మ. పురుడుం బుణ్యముఁ దీర్చి శంకరపదాంభోజాతభృంగంబు భూ
వరచూడామణి పల్లికీపతి నభోవాణీవశస్వాంతుఁడై
సురధాత్రీసురులన్ భజించి పిదపన్ సూనున్ బ్రభాభాను వే
దరవం బొప్పఁగ ముంజభోజుఁ డని యంతం బెట్టెఁ బే రున్నతిన్. 51

శా. గీర్వాణావాతమర్దలధ్వనులు గర్జిల్ల సర్వదిగ్వీథి గం
ధర్వీగానము తానమానములతోఁ దా స్థితిం దోఁచె స
త్పార్వత్యోత్సవము నిర్మలంబగుచుఁ గాయం జొచ్చెఁ బాథోధియం
తద్వైశ్వానరతాపమున్ వదలెఁ దజ్జన్మోక్తికాలంబునన్. 52

సీ. ఆపాదమస్తకం బంగసంధులవెంట, దుసికిల నూనియ దోఁగ నంటి
ప్రత్యగ్రబింబికాపత్రి చుంబితములుగాఁ, బలుచగా నెమ్మేన నలుగువెట్టి
గాజుఁగొప్పెరలలోఁ గమ్మనీరున నూరు, తలమునలపైఁ జేర్చి జలకమార్చి
శివరక్ష యంచు మచ్చిక జలంబులు గొన్ని, చుళుకమాత్ర మొగంబుచుట్టుఁ ద్రిప్పి

గీ. యొయ్యనొయ్యనఁ దడియొత్తి యొగ్గుచూపి
తిరుగఁ దలయంటి చనుబాలఁ దేలివిగొలిపి
నేత్రముల నంజనము నించి నిదురవోవఁ,
బాడుఁ బొత్తుల సవరించి బాలుఁ ధాత్రి. 53

శా. నీలస్తంభవిజృంభితోజ్జ్వలహిమానీశుభ్రసౌధంబులో
నాళోలంబగుతొట్టిమంచమున నొయ్యం జేర్చి జోకొట్టి యా
య్యాలో జోంపల యంచు నూఁపుదురు శుద్ధాంతాబ్జపత్రాక్షు లా
బాలుం బాలశశాంకశేఖరకృపాపారీణు గారామునన్. 54

చ. తగినవిభుండు గద్దె నని ధారుణి హర్షమునొందెఁ గల్వపూ
మొగడలవిందువంగడము మొంపటికిన్ మొనసాఁగె నేనికిన్
బెగడుపిశాచభావమునఁ జేష్టలు మానెఁ గృపావిలాసవ
న్నిగమహాశాస్త్రశిక్షావగుణానిశ్చితుఁడై నృపసూతి రా

ఉ. ఉగ్గననిట్టునట్లు విమలోష్ఠపుటంబులు విచ్చి సారెకుం
బుగ్గనవ్వు రెప్పకవ పొందఁగఁజేయక చూచు దిక్కులన్
డగ్గఱ జోలవాడెడుపడంతులపాటలు నాలకించు స
మ్యగ్గుణశాలి యైనమనుజాగ్రణిపుత్త్రుఁడు బాల్యసంపదన్. 56

మ. జడలై తూలెడుపుట్టువెండ్రుకలు రక్షామాలికాబంధముల్
మెడ శార్దూలనఖంబు ముద్రికలచే మేకొన్నహస్తాంగుళుల్
కడుఁ జూపట్టినమద్దికాయలును గల్గల్లనుఁ బాదంబులన్
నడుమం బల్కెడుగజ్జెలుం గలిగి కన్పట్టున్ గుమారుం డిలన్. 57

సీ. అలికపట్టికమీఁద నతులముక్తాఫలశ్రీకరంబగు రావిరేక మెఱయఁ
బాలబుగ్గలకాంతి మేలంబులాడుచు, మద్దికాయలతళ్కు ముద్దుగురియ
మణిబంధములయందు మట్టసంబగుచేతఁ గనుపట్టుహస్తకంకణము లమర
సిగ్గెఱుఁగని కటిసీమ నడ్డిగలు గ్రుచ్చినగట్టితాయెతు కాంచి జిగిదొలంక

గీ. తొక్కుఁబల్కుల నమృతంబు పిక్కటిల్ల, తారిపమంతయు లావణ్యగరిమ గాఁగ
నద్దులకు మద్దులాగ్రుంగ నల్లనడుమఁ, బడుచువకంబు మీఱినపాయమునను.

సీ. ఇంతవైభవ మెట్టి హిమశైలవందనాప్రముఖనాథులు గన్నకొమరుసామి
కిమ్మహాసౌభాగ్య మెద్ది పులోమజాహరిహయుల్ గన్నజయంతసూరి
కీపాటిసిరి యెద్ది యిందిరామధుకైటభారులు గన్నపుష్పాయుధునకు
నీలాగుగారవం బెద్ది కౌసల్యాదశరథేశ్వరులు గన్నఖరవిరోధి

గీ. కిట్టిగోమున నున్కిపట్టెట్టు దేవ
కియును వసుదేవుఁడును గన్నకేలిమనుజ
విగ్రహుండగు త్రైలోక్యవిభున కవఁగఁ
బెరుఁగుచుండెను జనమనఃప్రియ మెలర్ప. 59

గీ. అరఁటిపండన నడుగెత్తు నవనమూర్తి, చెఱకుఁగోలకుఁ జేసాఁచుఁ జిన్నితండ్రి
యనుచు శుద్ధాంతకామినీజనులు చెలఁగి, నడపు దిద్దంగ నడుచు భూనాథసుతుఁడు.

గీ. నడుమధర్మంబు పుడమిపై నడుపవేని, తొలుకుఁబలుకువిరోధులబలము లొలుకఁ
బ్రోది నేనేకకొమ్మన దాటిటొమ్మ, నశివివర్ధిల్లెఁ బ్రమథేశ్వరునినుతుండు. 61

గీ. జలధరమునకు సురధనుర్విలసనంబు, కుంభిరాజంబునకు మదోజ్జృంభణంబు
చంద్రునకు శారదారంభసౌష్ఠవంబుఁ, బోలె జవ్వన మారాజపుత్త్రుఁ బొదివె.

సీ. మాంసలాంసద్వయీమహిమ మున్కొంటినం, దెనమూఁపురమునకు నను గనంగ

దిగిభశుండాదండదీర్ఘహస్తంబులు, భూమిజాయాస్తంభములో యనంగ
శాస్త్రదృష్టికృతార్థచారులోచనములు, సిరికిఁ బద్మంపుఁబొట్టేపరులో యనఁగ
సాలమానమున నుత్తాలోచ్ఛ్రయంబైన, రూపు పౌరుషగుణప్రౌఢి వఱంగ

గీ. క్షత్రధర్మంబు దాన సాక్షాత్కరించి, యుజ్జ్వలాకారసంపద నొందె ననఁగ
సర్వజనతావిలోచనపర్వ మయ్యె, రాకుమారుండు యౌవనారంభవేళ. 63

సీ. లబ్ధవర్ణశ్రీవిలోలంకారశేఖరుఁడై, భాసిల్లు నాడినభూషణంబు
హరిణలాంఛనజూటచరణాంబుజములకు, రోలంబపాకమై వ్రాలు మనసు
హరిదంతకరిదంతపరిఘాతరములకు, ఘనవెండితొడవులై వెలయుఁ గీర్తి
దర్పితాహితరాజదావానలమునకు, ఘనవర్షధారయౌ ఖడ్గధార

గీ. ప్రీమరయాచకలోచనోత్పలములకును, విమలచంద్రాతపంబగు వితరణంబు
గండుమీఱుచు నారాజగంధకరటి, భాగ్యసౌభాగ్యవైభవోద్భాసి యగుట. 64

చ. చదువక వేదశాస్త్రములు సమ్మద మొప్పఁగఁ జెప్పె సాహసం
గదియఁగ హెచ్చి వచ్చె నసికార్ముకచర్మముఖాస్త్రకౌశలం
బొనరె నొకప్పుడుం జదువకుండినఁ గానకళావిలాసముం
గొదువ యొకింత లేక ఫణికుండలుపంపున రాజసూతికిన్. 65

సీ. ఎఱ్ఱిపల్కులనైన నీశశంకరకథా, సౌరభం బుండిన సమ్మతించు
నేచందమున నైనఁ గాచి చక్కనిజేతఁ, శితికంఠుధర్మంబు కతలపడినఁ
బనుబిడ్డనికినైనఁ బట్టి తత్త్వముఁ జెల్పు, హరుఁడె దైవంబని తెరవు ద్రొక్కు
నీశభక్తుఁడు కోరి యీరాని దడిగినఁ, ద్రోయక యిచ్చుఁ బ్రాణప్రాయముగను

గీ. వారినిధిఁ దోఁచు బుద్బుదప్రాయమగ్ను, త్రిజగములు భర్గతేజోబ్ధిఁ దేలనెఱుఁగు?
గర్భశైవుండు కలిదోషగర్వహరణ, భూరిసత్కీర్తి శ్రీమంజభోజమూర్తి. 66

శా. మత్తారాతినృపాలకంధరలఁ దుంపం బుట్టి క్రొన్నెత్తురుల్
పాత్తుల్ జిప్పిలు చెమ్మఁగ్రమ్ము నసిధారాధ్వంబులే మెట్టి యా
ద్వ్యాత్తిన్ వచ్చను జిక్కువారక సమిద్వీథిం జయశ్రీతదా
యత్తత్వంబు వహించి చిత్రఘటనావ్యాపారపారీణయై. 67

సీ. తడవిండ్లవగ మాని తడవిండ్లవగ పూని, మందోదరయుండయ్యె మగధభర్త
పదమంచు నడవంగఁ బదమంచు లవియంగ, గను కభ్యసించె నాకురువిభుండు
అలము వెత్తుటడించి యలములొప్పఁగఁ బొంచి, వనవాటికటు నేఁగె వత్సరాజు
కలను సేయుచుబంబు కలనులేక బలంబు, నెఱదప్పి దిటచెప్పె నిషధనాథుఁ

గీ. అహహా! ఫాలాక్షశూలధారాగ్రజాత, మఖమహాఖడ్గవల్లరీసఖభుజాహి
సార్వభౌముఁడు ధైర్యసుపర్వకాద్రి, రాజకంఠీరవుఁడు ముంజభోజు కలిమి. 68

శా. మెట్టం డెన్నఁడు నుగ్రధాటి రణకుంభిన్యగ్రభాగంబులన్
బట్టం డెన్నఁడుఁ గేలఁ జావలతటిత్ప్రకూరబాణంబుతో
ముట్టం డెన్నఁడు మండలాగ్రము జయాంభోరాశి భూభర్త దా
వెట్టం గొట్టము చేయుచుండుదురు నిర్వీర్యాత్ములై శాత్రవుల్. 69

గీ. స్ఫటికశిలయందుఁ గలయంగఁ బ్రతిఫలించు
దాసనప్రసూనకెంజాయతనువువోలెఁ
దండిగుణసారవిస్ఫూర్తి తనయునందు
నాఁడునాఁటికిఁ బర్వఁగొనంగవచ్చు. 70

చ. భసితముఁ జామువేరుసులఁ బచ్చికరీశ్వరవృత్తి వేఁడిబ
ల్విసముఁ గపోటిపాత్రికయు వృద్ధగరంబగు నుక్షరాజమున్
నొసలివిలోచనంబు విడనూకి శుభోజ్జ్వలలక్షణంబులన్
బస నటియించుశంకరునిభాతి మనోహరమూర్తి పొల్పుగన్. 71

సీ. పరమపావనమనఃపంకేరుహమునకు, హంసగాథ శుచియశోవ్యాప్తి గాఁగఁ
గమనీయసత్కీర్తికల్పవల్లికి సన్న, విభుఁడు పెన్నూఁకటివేరుగాఁగ
మానితనిజభుజామందారశాఖకు, దానోదకము పూవుఁదేనె గాఁగఁ
బ్రణుతసానానూత్నగుణరత్నముల కీశ, భక్తసస్యములు నిక్కపట్లు గాఁగ
గీ. మండలాగ్రలమునకు మత్తవైరి, గేహినీబాష్పధారలాజ్యాహుతులుగ
వసుమతీశ్వరకోటీరవజ్రకలిక, రాజనందనుఁ డొప్పు హేరాళముగను. 72

శా. ఆరాజన్యకులావతంసము భుజాయత్తాసికాలాహిచేఁ
గ్రూరారాతులప్రాణవాయుభరముల్ గ్రోలించుచో నెక్కుఁ త
న్నారీలోచనపద్మపత్రములలోనం బల్విషం బిట్టించి
తాప్రారంభం బతఁ డందెకాక మఱి యొందైనం గనం బోలునే. 73

గీ. జలజవదనలు మీనలోచనలు చక్ర, వాకవక్షోరుహలు సైకతవసుమతీశ
కన్యకాసింధువులు ప్రేమ గదలుకొనఁగఁ, జెట్టవట్టిరి లక్షణశ్రేష్ఠ నతని 74

చ. వినయమునన్ వివేకమున విక్రమసంపద సాధులక్షణం
బునఁ గొఱంతలేక ఫణిభూషణు సత్కృప గల్గి విశ్వభూ

జననుతిపొంతుఁ, నిండలర సాగరకాంచికి నాథుఁ జేసెఁ ద
జ్జనపుఁడు శైలదంతికిటిసర్పవిభుల్ ప్రమదంబు నొందఁగాన్ 75

క. పాలియమునఁ గొంచెమయినన్, న్యాయము భుజశక్తి నరవరుఁడు మిగులన్
గాయము దవానలకీలా,పాలియుపాలిబలప్రతాపబహుళాతపముల్. 76

గీ. ముదియఁవటభూజమందున మూలబలము
పదిలముగ నూడ లాయువ గదియురీతి
జరతనృపుఁ బాసి తన్నృపుఁ దరుణుఁ బొడవు
మూకపాలిపయి యుండంవ మట్టి కొలువ. 77

క. తల్లిగల వలిజలక్షెవడి, బల్లిఁడగు నతనిబాహుబలమున ధరలో
పెల్లజనులు మోదించిరి, చల్లనగు రామరాజ్యసౌఖ్యముఁ గనుచున్. 78

క. నరవరుఁ డేల "శతాయుః,పురుష" యనెడువేదవాక్యమునఁ బ్రజ బలిమికన్
ధరఁ గొంద్రవేయఁ బండున్, దొంగుకన్ వర్షంబు సావితో సెయ్యేడలన్. 79

క. వృత్తప్రథమేచక యత్యాగ్యతు, దతిప్రథ పుష్టయాప్తి ధనశతమశ్రీ
సుతాప్పదించున్ బలిధిరి,పూర్వంగంధిస్మృతంబు నగిలె నమ్రకియున్. 80

క. హరుఁడు జగంబుల నుండఁగ, హరునందు జగంబు లుండ నాత్మ నెఱిఁగి భా
నురవిజ్ఞానాంబుధి భూ,పుఁండరుఁడొ యునఁగ నుంజభోజుఁడు వెయున్. 81

క. సుతనుగుణశాలి యగుతన ,సుతునకు ధరిత్రి నిలిసి సాంగోంగ... ...
ద్గతిఁ గనుఁగొని వలిమహేశ్వరుఁ, డతిపయుఁ డాఁ గాశికకును నరిగెడునెడలన్.

క. భవసంభవసౌఖ్యంబుల, చవు లొల్లక కుబుస మూడ్చుపర్నముపోలెన్
దవు లూడిచి వలిమహేశుఁడు, సవినయనుఁ బల్కె సుస్తవందనముతోడన్. 83

చ. చదివితి నాల్గువేదములు శాస్త్రము లాఱుఁ దదన్యవిద్యలన్
సదభిమతోక్తదక్షిణల జన్నములన్నియు నాచరించితిన్
దుది నిను గూర్చి బంధుజనతో యజనూర్యనిఁ గంటిఁ బుత్రుఁగాఁ
గొదువ యొకింత లేక కనుఁగొంటి నిహంబునఁ గల్గుసౌఖ్యముల్. 84

గీ. చాలఁ దనిసితి నిందుల సౌఖ్యలబ్ధి
గతిమతోఁ గాలుకే లాడుకాలమునసె
విశ్వపతి నీకుఁ గాశికాఃభు భజించి
యుల్లమునయున్న యడు కాతి యుండవలయు. 85

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగనక్తియు వార్ధకమున మునీంద్ర

వృత్తి నిలుపఁబడును మీఁద విపులయోగ
కలన నైన దొరకుటయు మనసులమునఁ దక. 86

ఉ. కావున నేను గాశిఁ గఱకంఠు భజించి సమస్తపావని
ద్రాక్షాజాహ్నవీసలిలధారలఁ దోఁగెదఁ బుట్టువుం దిగం
ద్రావుటకై మదుద్యమము దప్పదు నిక్కము మామకాజ్ఞ నీ
భూవలయంబు తొంటినృపపుంగవులట్టులఁ బ్రోవు నందనా!. 87

క. దోఁకు నిరంతరపుణ్యము, పరోపకారమునఁ గరము పాపము వచ్చున్
బరపీడనంబుచే నని, పరువడి నయశాస్త్రవిదులు పలికిరి వత్సా!. 88

క. కావున పరోపకారమె, చేవిధములఁ జేయుబుద్ధి విడువకు పాపై
కావాసము పరపీడన, మా పీడనము తప్పి సక్తి యార్యస్తుత్యా!. 89

మ. నయకావ్యున్ మతిగెప్పతిన్ బ్రిబలసేనాపోషసేనాని స
త్యయగాంభీర్యపయోనిధాను శుచితావ్యాసక్త గాంగేయు స
త్యయమప్రోద్భవు ధైర్యహేమగిరి సంభావ్యామదగ్వ్యం దయో
దయారాముఁ సచివాగ్రణిన్ బెనుపు తత్తత్కార్యసంసిద్ధికిన్. 90

గీ. గోపకుం డావు నట్లనఁ గుస్తరించి, యొక్క నొయ్యన దుగ్ధంబు లొడుచుకరణిఁ
బ్రజలచిత్తంబు గందనివగిది నడచి, ధర్మవర్తనమునఁ గాంచు ధనము లనఘ! 91

గీ. ఎంతయుపరాధ మంతయు నెగ్గుచేయు, విధివిధం బెట్టులట్లనె వేల్పు లగ్ని
ఫలము చేకొను నందాఁకఁ బట్టినట్టి,పరి విసర్జింపఁ గార్యసంభావ్యబుద్ధి 92

వ. ప్రమత్కోశ్వరం డనేకప్రకారంబులఁ దనకుమారునికి నీతివిద్యాప్రకారం
బెఱింగించి తనయుద్యోగంబునకుఁ బరితపించునతని నుచితవచనంబుల నూఱడం
బలికి ధర్మపత్నితో నకముక్తంబునకు నవిముక్తప్రయత్నంబునం జనియె నంత.

ఉ. తండ్రి విరక్తుఁడై మునిమతంబునఁ గాశికిఁ జన్నపిమ్మటన్
దాక్షిణ్యుఁ దగ్గినయం గురుఁడు దాతయు దైవము నై మహీప్రజన్
దీఁద్రక్షింపఁ బ్రోచు నరదేవశిఖామణి వైరిమండలం
బాల్గడ్రిమ బిడ్డలన్ విడిచి యద్రిమహాగృహముల్ భజింపఁగాన్ 94

ఉ. ఆదిమశైవలక్షణసమాచరణాత్ముఁడు ముంజభోజభూ
మీఁదయితుండు వారిధులు మేరగ మర్త్యములోక మేలుచున్
శాదులఁ జేదలన్ విభవసాంద్రులఁ జేయుచు నండి యొక్కనాఁ
డాదివిపన్నాదిమకుటు నాత్మఁ దలంచుచుఁ బల్కె నీకిరిచున్. 95

క. ఈకాంతలు నీతనయులు, నీకాంతనగాను లెల్ల నెన్నఁడు ధ్రువముల్
గాకుండుట తెలిసి బుధుఁడుకుఁ, గాకోదరరాజహారుఁ గని మనవలదే?. 96

క. చదివియు వివేక మెఱుఁగక, వాదమున బరకథలు చదువ మఱచినమూర్ఖుల్
గుడియించవె యమకింకర,పదభిదురకఠోరఘోరపాతములు తుదిన్. 97

క. శ్రీకంఠపదజలజా,లోకనవిముఖాత్ములైనలోకులమొగ మా
లోకించినపాపిష్ఠుల కా,లోకింపఁగవలదె లోకలోచనమూర్తిన్. 98

క. అని తోఁపు మన్నయది నా,మనమున నల్లాఁడు మమత గానదు సుతదా
రనికాయంబులమీఁదట, మును కొని మున్నెట్టికర్మములు సేసితినో. 99

క. ఈవిషయానుభవంబులు, పోవిడు మని తెలిపి చెప్పి ప్రోవఁగ నాలువన్
ద్రోవ కనుపించుపుణ్యాత్ము, దేవుండాఁ జూతునొక్కొ ధీమార్గమునన్ 100

క. సద్గురునాథకటాక్ష, సముద్గతకారుణ్యలాభమునఁ గాక తగన్
హృద్గోచర యెట్లగు దివ్య,పద్గంగాధరపదాంబుజద్వయి నాకున్. 101

క. ఆహికంకణుపాదాంభో,రుహములు గనువాఁడ సద్గురుకృపకతనన్
విహరింపఁగ నోపనిదు,స్సహసంసృతి యుడియు నొక్కసౌఖ్యముకొఱకే! 102

గీ. అరసి యెంతటివారికి నందరాని, నీలలోహితపదమహానిధిఁ గనంగఁ
దత్త్వవిదుఁడైన దేశికోత్తముని సదయ,మగు కటాక్షాంచలంబు దివ్యాంజనంబు.

గీ. చేవ సంసారభవముఖక్షితిజమునకు, దావ కలుషాంబునిధితారణంబునకును
ద్రోణి దుర్లభపరముక్తిదుర్గమునకు, శ్రీమదారాధ్యపాదరాజీవసేవ. 104

ఉ. కాయము రోగదాంబుదలికాయము వోలెఁ దలంప నధ్రువం
బాయువు భిన్నకుంభగతమైనజలంబుగతిన్ నశించు నీ
ప్రాయము సత్తి నాఁ దగను పంచమ(ి)వాసరభోగ్య మింక నా
కాయజవైరిఁ జేరుటయె కర్జము నాకు గురూక్తిపద్ధతిన్. 105

క. ముక్కంటిమూర్తి యిదియని, నిక్కంబుగఁ దెలిపి చూపనేర్చు గురుఁడు నా
కెక్కడఁ గలిగెడి దైవమ!, అక్కట నాప్రార్థనంబు నాలింపఁగదే! 106

గీ. అనువిచారంబుతోడ దినములు నెవ్వి,యును సమీక్షింప నోర్వక మనసులోనఁ
దగినదేశికు నరయుచున్ధరణినాథుఁ, డొక్కరే యిట్లు తలఁగాంచె నక్కజముగ.

గీ. అక్షమాలావిభూషితుం డరుణజటుఁడు
సాంద్రభసితాంగరాగుండు శైవుఁ డొకఁడు
తెరువుఁ జూపంగ నరిగి భూపవరుఁడు నడిచె
ఖండపరశునినగరంబు వెండికొండ. 108

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండల నెల్ల నధిరోహణంబు చేసి తదీయంబులగు
బహువిశేషంబులకుఁ బ్రతోషంబునఁ బొంగుచు దొరిచి చని యథోచితపరి
వారంబున నందికేశ్వరానుగ్రహంబు వడసి జ్యోతిర్మయంబగు తేజోజదమను
దివ్యభవనంబున సొచ్చి సప్తకక్ష్యాంతరంబులు గడచి యగ్రభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వా,నరదీప్తుల ధిక్కరించి నానాదిశలన్
బోరింబోరిం బొరివెడియొకభీ,కరతేజము గాంచి ధరణికాంతుం డంతన్. 110

గీ. అధికతరసంభ్రమంబున నంగకములఁ, బులకజాలంబు చెమటయు నెలకొనంగఁ
బొగడ నగ్గలలోఁగి యబ్భూమివరుఁడు, చిత్రరూపంబువోలె నిశ్చేష్టుఁ డయ్యెఁ

గీ. ఇట్లు నిర్వాణకందియు నెట్టకేల,కు నరనాథుఁ డచలభక్తనుఁడు గాఁగ
నమ్మహోదారతేజంబు నక్షిమార్గ,మునకుఁ గోచరముగఁ జేసి యనుపదంబ.

సీ. చందనోజ్జ్వలశివాస్తనమండలముఁ బోలు, వెలిగుబ్బమూపురంబలమువాని
కొండికుబ్బలిచక్కి నుండి నాఁ గఖిలంబు, దారుణ్య యున్నచందంబువానిఁ
జనుబాముపేరిగంటలు మించి తయోచలాన్వితశక్తివోలె నమరువాని
భసితచర్చావిభాసితుఁడై చంద్ర,కాంతహిమాచలమూర్తి హెచ్చువాని

గీ. జడలఁ దుఱిమిన రేఁగొనియొడల నడిమి
నమృతసేకంబుచేతఁ బ్రాణములు వడయు
విధుశిరోమాలికలు చేయు వేసపాఁత
మునకు మోడించువేల్పుఁ గన్గొనియెఁ నృపుఁడు. 113

ఉ. ఆమునిమానసాంబుజవిహారమరాళు వరేంద్రకన్యకా
స్వామిఁ ద్రియామనాథముఁ బారుపత్రియమూర్తి జగన్నివాసు నా
కాముకిస చరద్బహుళసాంద్రశరీరమహాస్వరూపు ఫా
లామృతభానుపాళిఁ గొనియాడె మహీరమణుండు మ్రొక్కుచున్. 114

క. తనుఁ బ్రస్తుతించుభూవిభుఁ, గని కరుణారసము దొలుక గౌరీవిభుఁ డ
ల్లనఁ జేరఁ బిలిచి యిట్లని,రయ నిబిడదశనాంశువులు వదనేందునిఁ బొదువన్.

క ఇట్లు ర మ్మర్భక! నీమది, ఘటియిల్లినచింత విడువు కలిగెడు నీకున్
గుటిలభవబంధపాశ,త్రుటనసమర్థుండు సద్గురుఁడు వెలవసమీ! 116

క. నాచేతఁ బనుపువడి శై,వాచార్యవతంసుఁ డుద్భటాహ్వయుఁ డిపు డీ
భూచక్రంబున నున్నాఁ, డాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

క. అనవ్యస్తోత్రంబుం గలి,గినకలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం
బున నానందాద్భుతములు, కనుపట్టఁగ నుండె నంతఁ గడచెను నిశయున్.

శా. ప్రాతర్వేళ సమస్తకృత్యములు నిర్వర్తించి ధాత్రీవిభుం
డాతారాధిపమౌళి రాత్రి కలయం జాడాయుచందంబులం
బ్రీతిం బల్కినపల్కు లార్యులకుఁ జేపన్ జెప్పినన్ వారలున్
జేతోవీథుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుఁగాన్. 119

ఉ. పలుకుదు రిట్లు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ వీవు భవదీయమనోరథముల్ ఫలించుటల్
తలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తులైనవా
రల కరచేతిలోనిసురరత్నము గొంగుపసిండి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జంద్రశ,కలభూషణుఁ బవుట యొక్కకడిఁదియె నీకుం
గలశంభుభక్తి యేరికిఁ, గల దిప్పటికాలమున జగన్నుతచరితా! 121

వ. ఈవు కృతపుణ్యుండవు వీవు తలంచినసంకల్పంబు నిర్వికల్పంబుగా ఫలియించు సం
శయంబు వలవదని ధరాబృందారకులు భూపురందరుచేత సంభావితులై యథే
చ్ఛంబుగా జని రంత నాజభోజుండు దాఁగన్నసుస్వప్నంబునకు నచ్చెరువందు
చు నిది నిక్కంబగునో కాదో యనుచు శంకరుండు నాపాలం గృపాలుం డగునో
కో యనుచు ననేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రుండై యుండె
నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటియానతిఁ దలమోచి. 122

సీ. పుట్టె నేగురుభర్త భువనాద్భుతము గాఁగ, నాగేంద్రహారుమానసమువలన
నుండె నేయాచార్యమండలేశ్వరుఁడు భూ,మండనంబగు ముదిగొండయందుఁ
గట్టె నేదేశికాగ్రణి చేతఁ గంకణం, బలఖేచరులు దైన్య మపనయింపఁ
గాంచె నేయారాధ్యపంచాననుం డన్య,మతవిభేదక్రియాచతురబుద్ధి

గీ. గరిమ నెలకొల్పె నేయయ్యగారి ఱేఁడు
శరభకుంతంగ ధర శైవధర్మవృత్తి
యట్టి శ్రీమదుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు మంజభోజుఁ గలఁచి. 123

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బస చేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లుట న్మూర్తి శ్రీం
తపసుల్లాసము నాఁ దలిర్చి యట ధాత్రీనాథునాస్థానరం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై. 124

క. చట్టులుఁ గా నరక భువిం, బుట్టినక్రియఁ దేశికిల్లుపుణ్యుని గురురా
ట్పట్టాభిషిక్తుఁ గన్నుల,పట్టుపుణ్యపు ఫలము గాఁగ భూపతి గాంచెన్. 125

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండల నేలి నధిరోహణంబు చేసి తదీయంబులగు బహువిశేషంబులకుఁ బ్రతోషంబునఁ బొంగి పుచ్చుకొని దర్శించి చని యథోచితపరి వారంబున నందికేశ్వరానుగ్రహంబున వడసి జ్యోతిర్మయంబగు తేజోజనము దివ్యభవనంబున సొచ్చి సప్తకక్ష్యాంతరంబులు గడచి యగ్రభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వానరదీప్తుల ధిక్కరించి నానావిశాలన్ బొరిఁబొరిఁ బొదివెడియొకభీకరతేజము గాంచి ధరణికాంతుం డంతన్. 110

గీ. అధికతరసంభ్రమంబున నంగకములఁ బులకజాలంబు చెమటయుఁ గెలకొనంగఁ బొగడ దగ్గఱిలోఁగి యబ్బాభిపరుఁడు చిత్రరూపంబువోలె నిశ్చేష్టుఁ డయ్యెఁ

గీ. ఇట్లు నివ్వెఱగందియుఁ దెట్టతేల కు నగనాథుఁ డచలభక్తినముఁడు గాఁగ నమ్మహోదారతేజంబు నక్షిమార్గమునకుఁ గోచరముగఁ జేసి యనుపదంబ.

సీ. చందనోజ్జ్వలశివాస్తనమండలముఁ బోలు వెలిగుబ్బమూపురంబలమువాని మెండుకుబ్బచక్రమండితముఖంబుల నఖిలజగంబునుఁ దాఁటియుఁ బండంబువానిఁ జెనుబాముతెరగుననుమించి లయోపచ లావణ్యలక్షితివోలె నమరువాని ధవళచర్మానముల్లసితుఁడై చంద్రకాంతిహిమాచలమూర్తి హెచ్చువాని

గీ. జడలఁ దుఱిమినరేకునియొడల జడిసేయు నమృతసేకంబుచేతఁ బ్రాణములు వడయు విధుశిరోమాలికలు చేతులు జేసంపాద మునకు మోడించువేల్పుఁ గన్గొనియె నృపుఁడు. 113

ఉ. ఆమునిమానసాంబుజవిహారమరాళు నరేంద్రుఁడిన్నకా స్వామిఁ బ్రియాముతాత్ముఁ డరుణాంఘ్రియుగామూర్తి జగన్నివాసు నా కాముకసంచరద్బహుళసాంద్రశరీరమహాస్వరూపు ఫా లామృతభానుహారిఁ గొనియాడె మహీరమణుండు భక్తిమున్. 114

క. తనుఁ బ్రస్తుతించుభూవిభుఁ గని కరుణారసము దొలుక గౌరీవిభుఁ డ ల్లనఁ జేరఁ బిలిచి యిట్లనియె నిబిడదశనాంశువులు ముఖేందునిఁ బొదువన్.

క. ఇటు రమ్మర్భక! నీమది ఘటియిల్లినచింత విడువు కలిగెడు నీకున్ గుటిలభవబంధపాశస్ఫుటనసమర్థుండు సద్గురుఁడు వెలయుసుమీ! 116

క. నాచేతఁ బనుపువడి శైవాచార్యవతంసుఁ డుద్భటాహ్వయుఁ డిపుడీ చక్రంబున నున్నాఁడు నాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

...తంబుం గలిగినకలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం బానందాద్భుతములు కనుపట్టఁగ నుండె నంతఁ గడచెను నిశయున్.

శా. ప్రాతర్వేళ సమస్తకృత్యములు నిర్వర్తించి ధాత్రీవిభుం
డాతారాధిపమౌళి రాత్రి కలయం బాదాయిచందంబులం
బ్రీతిం బల్కినపల్కు లార్యులకుఁ జేపన్ జెప్పినన్ వారలున్
జేతోవీథుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుఁగాన్. 119

ఉ. పలుకుడు కిట్టు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ నీకు భవదీయమనోరథముల్ ఫలించుటల్
దలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తులైనవా
రల కరచేతిలోనిసురరత్నము గొంగుపసిండి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జంద్రశ,కలభూషణుఁ బనుట యొక్కఁ డిదియె నీకుం
గలశంభుభక్తి యేరికిఁ, గల దిప్పటికాలమున జగన్నుతచరితా! 121

వ. ఈవు కృతపుణ్యుండ వీవు దలంచినసంకల్పంబు నిర్వికల్పంబుగా ఫలియించు సం
శయంబు వలవదని ధరాబృందారకులు భూపురందరుచేత సంభావితులై యథే
చ్ఛంబుగా జని రంత మంజభోజుండు దాఁగన్నసుస్వప్నంబునకు నచ్చెరువందు
చు నిది నిక్కంబగునో కాదో యనుచు శంకరుండు నాపాలం గృపాలుం డగునో
కో యనుచు ననేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రుండై యుండ
నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటియానతిఁ దలపోచి. 122

సీ. పుట్టె నేగురుభర్త భువనాద్భుతము గాఁగ, నాగేంద్రహారుమానసమువలన
నుండె నేయాచార్యమండలేశ్వరుఁడు భూ,మండనంబగు ముదిగొండపురముఁ
గట్టె నేదేశికాగ్రణి చేతఁ గంకణం, బలఖేచరులదైన్య మపనయింపఁ
గాంచె నేయారాధ్యపంచాననుం డన్య,మతవిభేదక్రియాచతురబుద్ధి

గీ. గరిమ నెలకొల్పె నేయయ్యగారి కోఁడు
తరలకుండంగ ధర శైవధర్మవృత్తి
యట్టి శ్రీమదుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు మంజభోజుఁ గుఱిఁచి. 123

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బసచేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లుట న్మూర్తిశాం
తిస ముల్లాసము నాఁ దలిర్చి యట ధాత్రీనాథునాస్థానరం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై. 124

క. చట్టలుఁ గా నురక భువిం, బుట్టినకరియఁ దేజరిల్లుపుణ్యుని గురురా
ట్పట్టాభిషిక్తుఁ గన్నుల,పుట్టువునకు ఫలముగాఁగ భూపతి గాంచెన్. 125

గీ. పాయకుండినవాఁడొ ప్రాగ్భవమునందు
వసుపురారాతి తెలిసినఁ దెలిసినాఁడొ
అట్లు వచ్చిన గురుమూర్తి నపుడ యూర్ధ్వ
టూహ్నామునఁ గాఁగఁ దలఁచె నయ్యవనివిభుఁడు. 126

మ. మన మానందరసామృతైకకలనన్ మత్తిల్లఁ గంకీరవా
ననముం బూర్ణనగంబుడిగ్గరవిరోజాజం డిగ్గి సాపోఘము
ర్దనమున్ దద్గురుపార్శ్వభూమిపదద్వంద్వంబుఁ గోటీరర
త్నానీకాయోజ్జ్వలదంశుమంజులచేతన్ గప్పె రాజిమ్ములన్. 127

గీ. పరిణతుఁడై యిట్లు మఱి పాహి పాహి పాహి
యనుచుఁ బులకాంచితాంగుఁడై పలుకునృపతి
దేవ నియమించి యాగురులింగమూర్తి
పెట్టె శివరక్ష యంచు సంప్రీతి భూతి. 128

క. ఆహితాంతకుఁడగు ధరణీ,మహిళారమణుండు శంభుమానసపుత్త్రిన్
విహితపవర్గరచనా,ప్రహృష్టఁ గావించె శివయభానురుఁ డగుచున్. 129

సీ. శరదిందుచంద్రికాచారుప్రభాలబ్ధి, యఖిలదిక్కులు నిండి యామరువాని
నిత్యప్రసాదమానితదేహసంపత్తి, మించి చూపరుల బొంకించువాని
అతిశాంతనిజకటాక్షాంచలసామగ్రి, తలఁపులోపలిశుద్ధిఁ దెలుపువాని
అమృతధారార్ద్రవాక్యశ్రేణిఁ బశువుల, నైనఁ దజ్ఞులఁ జేయఁ బూనువాని
గీ. పాపపుంజంబు శిథిలింప నోపువానిఁ, బుణ్యములప్రస్తైనిల్లనఁ బోల్చువాని
సకలశైవాగమార్థలక్షణధురీణు, నలఘువిజ్ఞాను నుద్భటుఁ బలికె నృపుఁడు. 130

క. వింటి నటగున్న యామ,క్కంటికృప నిన్నుఁ జేఁతు కౌతుక మొదవన్
గంటి భవాంబుధి గుల్ఫము,బంటి సుమీ నాకు నింకఁ బరతత్త్వనిధీ! 131

శా. ఆదిబ్రహ్మకపాలభూషణుఁ జంద్రిమూర్త్యాత్మున్ శివున్ వహ్నిచం
ద్రాదిత్యానిలభూమిపత్కథపయోయజ్వస్వరూపున్ జిదా
మోదున్ శంభు భజించి యోగిజనతాముఖ్యుండవై యున్న నీ
పాదాబ్జంబులు గంటిఁ బాశములచేఁ బట్టూడి శైవాగ్రణీ! 132

క. అజతుల్యాపారమహత్త్వము, నిజముగఁ దెలియంగనోపు నేర్పును గనమిన్
గుజనుఁడగు నాచిత్తంబు జనస్తుత! బుద్ధి చెప్పి ప్రోవవె నన్నున్. 133

క. అఖిలాత్మవేది ఇంద్రియ,సుఖదూరుఁడ వాదిశైవచూడామణి వు
న్మఖమంత్రఫలుఁడ వాగమ,సఖబుద్ధివి దేవ! నీవు సామాన్యుఁడవే? 134

ఉ. ఏమితపంబు చేసి పరమేశ్వరు నేక్రియఁ గొల్చినాఁడనో
యే మును పంటిపుట్టువున నిట్టిగురూత్తము నిన్నుఁ గంటి మ
త్కామిత మబ్బెఁ బాపములు గ్రాఁచితి ముక్తికురంగలోచనా
కోమలదృగ్విలాసములు గొల్లలు వట్టుదు నింక మీఁదటన్. 135

క. శివలింగము ధరియింపని, యవివేకికి నిహముఁ బరము నంద దనుచు వే
దవిదులు చెప్పఁగ విని విని, తపులుదుఁ జింతాభరంబు తత్త్వార్థనిధీ! 136

వ. కావున లింగధారణప్రకారంబును గురుశిష్యవర్తనంబును శివార్చనావిధానం బును సవిశేషంబుగాఁ జెప్పి నన్నుఁ గృతార్థుఁ జేయు వే యనుచుఁ బునఃపునః ప్రణామంబులు గావించు నృపసార్వభౌమునకు గురుసార్వభౌముం డిట్లనియె.

క. క్షితివర! నీయత్నము మెచ్చితి మల్ల తలంపు పలయు శ్రీకంధరుపైఁ
గృతపుణ్యుఁడ వీవు మహా,మతిగణ్యుఁడ వీశుభక్తి మరగినకతనన్. 138

క. ఈయంగన లీయాత్మజు, లీయర్థము లీదళంబు లిన్నియును దృణ
ప్రాయములు సేసి మదిలో, నాయిందూత్తంసు నిలిపి తద్భుత మధిపా! 139

ఉ. భూరిసువర్ణపుష్పములఁ బూజ యొనర్చినవాఁడ వీవు కా
మారి మురారిబాణుఁ ద్రిపురారి మఖారి గజారిఁ జాపసం
హారి ననేకజన్మముల నష్టవిఘం బొనగూడకుండినన్
వారిజసూతికైనఁ గనవచ్చునె శంకరభక్తి భూవరా!. 140

సీ. హరున కర్పింపనియన్నంబుఁ గుడుచుట, కుచ్ఛితోచ్ఛిష్టంబుఁ గుడిచినట్లు
భవుని కర్పింపనిపానీయము ద్రావుట, మానక యాసవం బానినట్లు
శివున కర్పింపనిపుష్పదామ గ్రోలుట, కుణపధూపం బోలిఁ గ్రోలినట్లు
శంభుభక్తుఁడు గానిజడబుద్ధి నంటుట, గెంటక చండాలు నంటినట్లు
గీ. పశుపతికిఁ గానిపుణ్యంబు పట్టుటయును, బాపములు సేయుయత్నంబు పట్టినట్లు
లనుచుఁ బ్రాజ్ఞులు విజ్ఞానమతిశయిల్ల, నన్నితెఱఁగులఁ బూజింతు రష్టమూర్తి.

క. ఉత్తమకులజుండై గుణ,వత్తముఁడై వేదశాస్త్రవరశబ్దార్థా
యత్తమతి నిజముగల లో,కోత్తముఁ గురుఁ జేరవలయు నుర్వీనాథా! 142

క. శ్రద్ధాభక్తిసమృద్ధిఁ బ్రసిద్ధుండై చెప్పినట్లు చేయుచు నెందున్
గ్రుద్ధుండుగాక శాంతియు, సిద్ధాంతము వేయువాఁడు శిష్యతకుఁ దగున్. 143

క. శివదీక్ష లేక మోక్షముఁ, దవులఁడు జనుఁ డెంతవాఁడుఁ దనయుక్తిచే య
ట్లవుఁగాన భక్తిగలిగిన, భవదూరుఁడు లింగదీక్ష భజియింపఁ దగున్. 144

సీ. ధరణీశ! విను లింగధారణంబునకును, వివరింతుఁ గాలంబు విశదఫణితిఁ
గడుయోగ్యములు శరత్కాలవైశాఖముల్, జ్యేష్ఠఫాల్గునమార్గశీర్షసంజ్ఞి
తంబులు నెలలు మధ్యమములు మాఘంబు, నాషాఢమాసంబు నగుఁ గనిష్ఠ
ములు చైత్రమును బుష్యమును భాద్రపదమును, శ్రావణంబును నవరంబు లయ్యె
గీ. నుత్తమంబగు సూర్యచంద్రోపరాగ
కాలముల నిందిరంబకుకాలమైన
ధవళపక్షంబు బహుళపక్షవశమైనఁ
బంచమియును గ్రాహ్యములు సుమ్ము భవునిఁ బూన. 145

గీ. చవితి నవమిని షష్ఠి నష్టమిని బున్నమను జతుర్దశి దీక్షకు నను వు గాదు
కడమతిథు లుత్తమములు శంకరు భజింప, నింకనక్షత్రయోగ్యత నేర్పరింతు.

సీ. మంచిది రోహిణి మఖ లెస్సయది యుత్తమము పునర్వసువు పుష్య మగుహితంబు
మృగశీర్షమును గ్రాహ్య మగు హస్త పరిస్తుత, పఠితంబును మ్మనూరాధ యుత్త
రోత్తరాఫల్గును లుత్తరాషాఢయు, శాస్త్రోక్తములు సాధుసమ్మతములు
రేవతి ముఖ్యంబు భావింప మూలయు, న్స్వాతంబు హరదీక్ష కవనినాథ
గీ. కానులందునఁ జరమైనరాశి విడిచి, మానితంబగు నచలితంబైనయుదయ
గురుబుధోదయకాలంబు లురగహార,ధారణమునకుఁ దగఁ బాపదూరగతుల. 147

చ. ధరణిప! ఇట్లు దోషరహితంబగుకాలమునందు నంబికే
శ్వరు ధరియించుపుణ్యుఁడు రసాస్థలిఁ జేతిఁడుబంటి డొల్చి పెం
పరయఁగఁ బూర్వపాంసువున నాసుషిరాస్యముఁ బూడ్చి యందుపై
నిరవుగ నొక్కవేది రచియింపఁదగున్ నలుమూలల లేర్పడన్. 148

క. ఆయరుఁగుమీఁద వాఁకి,ళ్లాయతముగ నాలు గమర నతిరమ్యముగాఁ
జేయందగు శృంగారా,ధేయంబగు మంటపంబు ధీరవిచారా! 149

క. విలసితగోమయజలముల, నలికినతన్మంటపమున నైదగువర్ణం
బుల బియ్యముచే స్థండిల, ములమఁ బఱఁగవలయు సుజ్వలాలంక్రియతోన్. 150

గీ. మహితపుష్పోపచారసామగ్రిచేత, నిగ్గుదేరెడి ముత్యాలముగ్గుచేత
ధూపదీపాక్షతాదిబహూపచార,రచనచే నొప్పనందు సంరంభ మెసఁగ. 151

ఆ. కనకకల్పితములొండెఁ గాక వెండివయొండెఁ, గాక రాగివొండెఁ గాక మృణ్మ
యంబులొండెఁ గల్గినవి పంచకలశంబు, లమరమూర్తి నిలుపవగు నరేంద్ర! 152

ఉ. ఆలఘునవాంశుకాక్తృతములై తగుతత్కలశంబు లన్నిటిం
గోలఁకునఁ జెయ్వనం గలయఁగుత్సితతోయములందు వేళకుం
గలయఁగ మంత్రపూర్వకముగాఁ గొని నిండఁగఁ బోసి తానిలో
పల మణు లెవ్వియైన నిడి పై నవతంతుగవాక్షముద్రికల్. 153

క. సవరించి చూతపల్లవ,నవదూర్వాంకురకనత్కనకవారదళా
దివిశేషభద్రవస్తువు, లవిరళముగ నిడవలయు నందులలోనన్. 154

వ. ఇట్లు తీర్థాంబుపూరితంబుగాఁ దత్సమంచితకలశపంచకంబున «ఓం మాపస్సర్వా»
యనువేదమంత్రం బావహించి సకలమంత్రసారంబును మునిజనమనఃకమలకర్ణికా
పుష్పంధయంబు నగుపంచాక్షరం బున్ముఖంబుగావించి యీశానతత్పురుషాఘోర
వామదేవసద్యోజాతంబు లనంబరఁగువామదేవవదనంబులకు నలంకరణంబులై
యైదును నాలుగు నెనిమిదియుఁ బదుమూఁడు నెనిమిదియు ననఁగలుగుసంఖ్యాం
ప్రఖ్యాతంబులై విశిష్టంబులగు నయ్యష్టాత్రింశత్కళాసంస్మరణంబు సేయుచుఁ
బూర్వోక్తంబగు తండులస్థండిలంబున నుత్తరాభిముఖుండై గురూత్తముండు కృ
తహోముండును, స్వస్తికపరిస్తుండును, విభూతిపట్టభాసురుండును నగుశిష్యు
నకు నంగన్యాసకరన్యాసంబు లాచరించి త్రివారంబు తత్కలశవారి నతనియుత్త
మాంగంబు ప్రోక్షించి యాక్షణంబ. 155

సీ. ఆపంచకలశంబులందు నొక్కటి శివకుంభంబుగాఁ బూని కోరి తీర్థ
సలిలధారలు చల్లి తొలఁచి గంధాక్షతంబులచేతఁ బూజించి నలుచెఱఁగుల
నాల్గుకుండలు నించి నడిమికుంభంబున, క్షీరంబు పోసి ప్రాచీస్థితంబు
దక్షిణస్థితము నుత్తరసంస్థితంబును, బశ్చిమస్థితమునై పరగువాని
గీ. లోను బెరుఁగును నెయ్యిని తేనియయును,బలిచదారయుఁ గ్రమమునఁ జాలఁ గొల్పి
హెచ్చ యష్టాంగధూపంబు లిచ్చి శంఖ,కాహళాదికములు మ్రోఁతగడలుకొనఁగ.

వ. స్వస్తికవిస్తృతంబగు కూర్మాసనంబు నిర్మించి ప్రాణప్రతిష్ఠాగరిష్ఠంబులగు మం
త్రంబులు తంత్రపూర్వకముగా నువన్యసించుచు శంఖముద్రాముద్రితకరాంబు
జుండై తచ్ఛిష్యు నుద్దేశించి «ఆవయో ప్సిద్ధిర» స్త్వనుచుఁ దన్మస్తంబు హ
స్తంబునం గుస్తరింపుచు «నమస్తే హస్తో భగవా» ననువేదమంత్రంబుతోడ
నీరంధ్రతేజోవిరాజితంబును అశేషపాశతుంటనాకర్తృణిమూర్తియును, విజ్ఞా
నపరిజ్ఞాపరిదర్శనదీపాంకురంబును, గంధపుష్పాద్యుపచారపూజితంబును హృద్య

నైవేద్యప్రశస్తంబునగు జ్యోతిర్లింగంబును "నకదాచిద్వియోజయేత్" త్తనుమం
బుష్పాంజలిపూర్వకంబుగా వినయైకధురీణుండగు శతనిక నగ్గురుండు ప్రాణలిం
గంబు చేయవలయు నివి లింగధారణప్రకారంబు. 157

క. అన విని హర్షాశ్రులు కనుఁగొనలం దలుకొత్త రాజు గురురాజునకున్
బునరభివాదనములు భక్తి, నొనరిచి యిట్లనియె వినయనమితాననుఁడై. 158

చ. తెలిసితి లింగధారణవిధిన్ గురువల్లభ! గుర్వనుజ్ఞకున్
దొలఁగక శిష్యుఁ డెల్లప్పుడు ధూర్జటిలింగము నెట్టితావులన్
నెలకొనఁ జేయఁగావలయు నీమది న గ్గరుణించి యాదరం
బొలయఁగఁ జెప్పవే యనుడు నుద్భటుఁడున్ నృపుఁ బల్కె నీ క్రియన్. 159

గీ. పొక్కిలందునైన భుజమధ్యమునైనఁ, గేలుదమ్మినైన మౌళినైనఁ
గంఠసీమనైనఁ గటికంత ధరియింపఁదగు నృపాల! నాభిదిగువఁ దక్క. 160

క. నావుడుఁ దద్గురుమణితోఁ, భూవిభుఁ డిట్లనియె భోగిభూషణ యమృత
ప్లావిత యగునీవచన, శ్రీ వీనులఁబొరసెఁ గంటిఁ జిరసౌఖ్యంబుల్. 161

గీ. భక్తులకు వారిరోఁడఁ గల్పపాదపంబు, పాదత్రగనియున్న నొత్తిలాడంగ వెలుఁగ
భసితరుద్రాక్షధారణప్రాప్తమైన, పుణ్యమెట్టిదో వివరించి ప్రోవు మనుడు.

క. సర్వావస్థలయందును, సర్వేశుని లింగమూర్తి సౌభాగ్యకళా
నిర్వాహకు ధరియించిన, సర్వజ్ఞుల కెంద నంతు సౌఖ్యము దొరకున్. 163

సీ. హరకంఠముఖులు సంయములును మనువులు, నెలకొల్పి రీశాను గళమునందు
బ్రహ్మవిష్ణుసురేశపావకాదులు దాల్చి, రుత్తమాంగంబుల నూర్ధ్వరేతు
లత్రిపాదశిలాదహరదత్తముఖ్యులు, వహియించిరి మదుల్లో వామదేవు
శక్తులు నందికేశపరిభృత్యాస్త్రవేసులు పూని యురముల నలికనయను

ఆ. కొమరుసామి భృంగి కుంజరాస్యుఁడు మొదలైనభక్తవరులు హరు ధరించి
రధికభక్తియుక్తి నాత్మీయకరపద్మపుటములందు భూమి భువననాథ! 164

ఉ. అన్నృపుతోడ నిట్లనియె నాగమతత్త్వవిదుండు దేశికుం
డెన్నఁడు నేర్చినాఁడవు మహీవర! శైవరహస్యముల్ గనన్
మున్నిటివాఁడ వింతియ విమూఢుల కీసమయంబు దుర్లభం
బెన్న మహావివేకనిధి వీవు కృతార్థుఁడ వెన్నిరీతులన్. 165

గీ. కపిలవర్ణను గృష్ణవర్ణయు గంబునిభయు
ధూమ్రవర్ణను జాతపల్లవతామ్రరుచియు

నైనగోవులు గడినేట్ట నందితెచ్చి
భూతి చేయంగవలయుఁ బ్రభూతవహ్ని. 166

సీ. సంతతైశ్వర్యముల్ సమకూర్చుటకుఁ దానె, హేతువై యునికి విభూతి యనఁగఁ
గవిసి పాతకములఁ గడిసి మెసఁగఁ జాలి, ప్రఖ్యాతి గలుగుట భస్మ మనఁగ
శరదిందుచంద్రికాసారకాంతులు మీఱి, భాసనంబొందుట భసిత మనఁగ
శాకినీడాకినీసర్వాదిభయముల్ చేరఁగనీక రక్షింప రక్ష యనఁగ

గీ. నాపదలనెల్ల క్షరణంబు నందఁజేయుఁ, జాలుమహిమఁ బ్రకాశించి క్షార మనఁగ
బూది యాహ్వయపంచకంబునఁ దలిర్చు, ఫాలలోచనఫాలనేపథ్యకలన. 167

వ. వెండియుఁ గపిలకృష్ణధవళరక్తధూమ్రవర్ణంబులఁ దగుపూర్వోక్తధేనువులు నం
దయు సుభద్రియు సురభియు సుమనయు సుశీలయు ననఁబరగు పేరిగర్భంబు
ల నావిర్భవించి ప్రఖ్యాతయగుట విభూతి భూతనాథుండు సద్యోజాతంబున
వహియింపుట విభూతి యనియును, వామదేవంబున ధరియింపుట భసితం బ
యును, నఘోరంబున ధరియింపుట భస్మంబనియును, దత్పురుషంబున నవధరిం
పుట క్షారంబనియును నీశానంబున నెలకొలుపుట రక్ష యనియును బేర్కొనియుండె
వర్తిల్లుచు వాక్షలక్ష్మీదరహసితసుధానిష్యందంబు నానందం బగు వినుము 168

సీ. కైశానదగు సర్వకాలంబుల విభూతి, నైమిత్తికములఁ బూనఁగవలయు
భసితంబు రక్ష దాల్పఁగ యోగ్య మాయాయి, యార్షాకృత్యంబులయందు భస్మ
మనువగుఁ బూదఁ బ్రాయశ్చిత్తముల మోక్ష, విధుల సంభావ్యమై వెలయు క్షార
మిది భూతినిర్ణయం బిఁక విను రుద్రాక్ష, మహిమ యిర్ణింతు నిర్మలగుణాఢ్య!

గీ. అలికనయనుండు మున్ను పురారిపురము
లోరదృష్టి కిరాఁ జూచుచుండ నతని
నయనముల రాలుబాష్పసంతతులు ధరణి
వ్రాలి రుద్రాక్షములుగాఁగఁ బ్రబలె నధిప!. 169

సీ. శిఖ నొక్కటియు మూఁడు శిరమునముప్పది, యాఱు మస్తముచుట్టునందుఁ గంఠ
పీఠి ముప్పదిరెండుఁ బ్రభులకో వీథి, నేఁబది పదునొండు నేను బాహు
శాఖల నెద్ద్వియసంఖ్యలఁ జేతుల, నొండొండు నాఱాఱు నొండు చెవుల
నవతియుం బదియును నాల్గు రెంతుల సుప, నీతసూత్రింబున విధిసముక్త

గీ. మార్గమున రుద్రమణులు ధీమంతులైన, వారలకుఁ దాల్పవలయు భూపాలసాధ
యెన్ని దాల్చినఁ దత్ఫలం బెన్నఁ దరమె?, ... .. 170

ఉ. తలఁచినఁ గన్నఁ విన్నఁ గరతామరసంబుల నంటినం దనూ
ఫలకముసంగుఁ దాల్చిన నభంగురమౌక్తికురంగలోచనా
చలదలసప్రసాదితలసద్వలమానకటాక్షవీక్షణం
బులఁ బవిత్రుఁగాఁ జేయుఁ దుదిఁ బూరుషు రుద్రమణుల్ నృపాగ్రణీ! 171

క. అన విని చరితార్థుండై, జననాథుఁడు గురుకులాబ్ధిశశి నుద్భటు న
ర్చనలఁ దనియించి దీక్షకు, ననుకూలుం డగుచునుండె నక్కాలమునన్. 172

చ. కుసుమితకాశ మంబుధరగోపనదూరనభస్సకాశ ము
ల్లసితమరాళి సస్యఫలలాభవిజృంభితపామరాళి శ్రీ
కసృమరసారసంబు హృతవిభ్రమసింధురసారసంబునై
యసదృశలీలఁ బొల్చె శరదాగమ మాగమనాప్తమార్గమై. 173

గీ. కలువపూఁగోల యలరేఁటికలికినారి, సెనయుపుండ్రేక్షుధనువుతో నెక్కుద్రోచి
దర్పకుం డేచి విరహిచిత్తములు గలఁచి, గారవెట్టుచునుండఁ దక్కాలమునను.

గీ తొల్లి కలఁగినకొలఁకులనెల్లఁ దేర్చి, తనరుకుంభజునున్నతి ధార్తరాష్ట్ర
వినుతమై యొప్పెఁ గుంభజవిలసనంబు, ధార్తరాష్ట్రలచేఁ బ్రస్తుతంబుగాదె.

చ. కలమకవప్రదావి నొడికంబుగఁ గైకొని పద్మకాననం
బులకడ గుంపుగట్టి కనుమోడ్చినయంచలకెక్కుమొత్తముల్
జలితములయ్యెఁ గావునఁ బ్రచారముఁ జూపి పరిభ్రమించి తా
తులిల శరదాగమంబున మనుచ్చిళవృల్ విధురశ్మిఁ దోఁగుచున్. 176

క. కురిసెన్ గరిమద మంచులు, మెరసెన్ రాజనము దోఁడముక్కువడియె వే
విరిసెం జలదంబులు దివి, నెరసెన్ యామినులఁ జంద్రనిర్మలరోచుల్. 177

గీ. హెచ్చి పగరలమీఁద దండెత్తు నృపుల
సైన్యహాయముఖఖురజశ్చయము డమకుఁ
బ్రాఁకవిభుఁడైన వారాశి నలుగఁ జేయఁ
గాంచి చిక్కినగతి నదుల్ కార్శ్యమొందె. 178

చ. సెలుఁగులు దీటుకొల్పుచనుమిట్టలఁ గమ్మజవాదితావులన్
చిటిఁదికిఁ ద్రోచువాసనల బేడిసమీలహసించుకన్నులన్
పలుకృషీవలాత్మజలవారణఁ బాడుచు రిందువక్షఁజాత్
చెలువము దాజనంబుఁ గలచేలకడన్ శరదాగమంబునన్. 179

గీ. సకలజనులకు లోచనోత్సవము సేయఁ,జాలుతఱిఁ గాలమున రాజచంద్రమూర్తి
ముంజభోజుండు శివలింగమును ధరింప, యత్నమొనరించె నుద్భటునకుమతమున.

శా. పాటింపందగు నామవిశ్వవము హృత్పద్మంబులం జాహ్నవీ
జూటుం దాల్చెడ శుద్ధసంచమి మహీశు ల్వేగ మీ ర్వచ్చి నా
చోటన్ సత్కృప సేయఁగావలయు నంచున్ విశ్వవిశ్వంభరన్
జాటంబంచె నతండు గాలరులచే శైవోత్తమశ్రేణికిన్. 181

ఉ. అన్నృపువిన్నపంబు హృదయంబుల మిక్కిలిఁ బూని ప్రాప్తపం
చాననసన్నిభుల్ శమదమాఢ్యులు దేశికపుంగవుల్ దృఢ
జ్ఞానులు నేలయీనినపరిచారములన్ జనుదెంచి రాత్మతే
జోనిశాతంబులై నొరిగి సూర్యమరీచులు విన్నవోవఁగాన్. 182

ఉ. మిక్కిలికన్ను చేత నొకమేటితిరిశూలము పాఁపసొమ్ములున్
జక్కఁగవింటిజోదుమయుసానసురాచితచందనంబు తే
నిక్కవగాఁగ నుండునొకయింతియుఁ గల్గినవేల్పు దామయై
యక్కమనీయమూర్తులు ప్రియంబున పల్లకి కేఁగి రయ్యెడన్. 183

క. ఈయందమ్ముల వచ్చిన, యాయయ్యలపదసరోరుహములు గడిగి భూ
నాయకుఁడు పూజచేసె ము,దాయత్తస్వాంతుఁ డగుచు నంచితభక్తిన్. 184

గీ. ఇట్లు భయభక్తు లమర విధీరితార్చ,నములఁ దము సంతసిలఁ జేయునలివనైరి
కులశిఖామణిమగేశునికొడుకు సకల,దేశికులు దీవనలఁ బరిస్తుతింతు రిట్లు. 185

సీ. సింధుబల్లహుకీర్తి శ్రీపతిపండితు,మరియాద భూపదమాచిదేవు
నట్లు మహాకాశునతువున వల్లక,ల్కనబరిహ్మా శేవఁ గక్కయవిధమున
శూలదబరిహ్మయ్యచోష్ఫన బిబ్బబా,చనలీల వీరనాచాఁకుపోల్కఁ
కదిరెరేమ్మయగారికై వడిఁ దెలుఁగేశు,మహాణయ్యచందాన మాచిరాజు

గీ. కరణి మాళిగమారయ్యగతిఁ దెలుంగు
జొమ్మనార్యునివడువున నురియచౌడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తి
శంభుఁ బూజించి బ్రదుకు రాజన్యచంద్ర! 186

గీ. అనుచు దీవించి భూపాలు నాదరించి
మహిమ నిల కేఁగి రస్తరుమండలేశు
లమ్మహీభర్త తమ కిచ్చునమితవస్తు
సముదయమునను మదిఁ బ్రహర్షంబు నిండ. 187

క. అంతట సాగరకాంచీ,కాంతుఁడు శ్రీకంఠుఁ బూనఁ గల్యాణవిధా
కాంతమగుదినము చనుదే, నెంతయు హర్షించి పురి సమిద్ధవిభూతిన్. 188

వ. అలంకరించుటకు ఫణిహారులచేతం జాటంబంచిన. 189

క. కట్టిరి మణితోరణములు, పెట్టిరి ముత్యాలముగ్గు పృథులధ్వజముల్
చుట్టిరి సౌధంబులఁ ద,త్పట్టణమునఁ బౌరులెల్లఁ దమతమయిండ్లన్. 190

క. ఆవేళ బహుళశృంగా,రావాసములై చెలంగె నద్భుతభూతిం
దేవాలయనగరు లెల్లను, దేవాలయములును భక్తిదేవాలయముల్. 191

సీ. ఆపుణ్యదినసమయంబునందుఁ బ్రభావతీ,స్తంభవుం డవితథారంభుఁ డగుచుఁ
గమనీయతీర్థోదకములఁ దానంబాడి, వెన్నెలనునుఁగుల విన్నఁబుచ్చు
రమణీయశుభ్రవస్త్రములు మెచ్చుగఁ గట్టి, భసితాక్షమాలికోద్భాసి యగుచు
నవమాత్రుఁ బ్రతివచ్చు నతులమూర్తుల శైవ,లాంఛనధరుల నల్లన భజించి

గీ. శంభులింగంబులను బ్రపూజలు ఘటించి
తనగురూత్తంసుచేఁ బ్రసాదంబు వడసి
యరిగె బహుతూర్యరవము లంబరము వొదువ
భర్గనికేతనమునకు దగుమంటపంబు గుఱిచి. 192

వ. అట్లు చనిచని యాఖండలకోదండదండంబునం దొరఁగుపరిభామండలంబు గండ
డంచునగణితతోరణంబులవలనను శాతమన్యవశిలాశకలకీలితంబులై యకాలతమో
జాలంబు విశాలంబుగాఁ గలిగించు నలఘువలభులవలనను, మధ్యందినమార్తాండ
మండలంబు గోడగించి విజృంభించుశతకుంభకుంభంబులవలనను, నాకావకాశంబు
లు వాసించు కాలాగరుధూపమాలికలవలనను, నలుమిగిలి విశుద్ధకామధ్వజాంచల
గంధాఘ్రాతసుధాంధస్సింధుపయోభంగంబును, జగద్వారభాసురంబును, జతురశ్ర
విస్తృతవేదికంబును, సమస్తప్రశస్తతీర్థోదకపరిపూరితకలశపంచకంబును, నాం
తాకరార్పితకర్పూరనీరాజనాదివిరాజితంబును, నమూల్యమపల్లవపరిమళనిఖిలభ
ద్రపదార్థసార్థప్రేక్షణీయంబును నగుదీక్షామంటపంబుఁ బ్రవేశించి యథాకా
లంబును యథాశాస్త్రంబును నగునట్లు విభూతిపట్టహోమాదికృత్యంబులు గుర్వ
నుజ్ఞ నఖర్వభక్తి నొనరించి వినిద్రాస్యాంతుండై ధరణీకాంతుండు మహితమం
త్రధారాసారంబుఁ గన్నపునీకుటుంబిగా నాకాంక్షించుచునవసరంబున. 193

క. సాక్షాదలికాక్షుం డగు,నక్షయపుణ్యాత్ముఁడైన యాగ్గురునాథుం
డక్షుదప్రమంత్రవిద్యా,నక్షీణుఁ జేయం దలంచి రాజోత్తంసున్. 194

సీ. వామాంకవిన్యస్తవామేతరకరాంబుజయు నవరక్తోత్పలయుతవామ
హస్తయు...నగుతనప్రియకాంత, మెఱుఁగారుపాలిండ్లమీఁదిచాయ
డాకేలు తా మెడ(?)మైకొల్పి చొక్కుచుఁ, బరశువు మృగమును వరము నితర
శయముల ధరియించి సాంద్రరసర్వాకల్ప,భాసమానాంగుఁడై పరిఢవిల్లి
గీ. లలితమాత్కారణాంకులు తొలుకరించు, మేనఁ బుష్పాస్త్రవిలసనోన్మేష మమర
హరిపద్మాసనాసీనుఁడైన, పార్వతీశుఁ బ్రాసాదపంచాక్షరీశుఁ బొగడి. 195

చ. పరశువు ఖడ్గముఁ నిశితబాణము శూలము దక్షిణస్ఫుర
త్కరములపైఁ దనర్ప హితఖండనఖేటధనుష్కపాలముల్
బరువడి వామహస్తములపైఁ జెలఁగన్ నలుఁవారుమేను ధీ
కరపదవంబుఁ ద్ర్యక్షములు గాంచనవర్ణజటల్ తలిర్పఁగాన్. 196

చ. కరయుగళంబునన్ భుజయుగంబునఁ గర్ణయుగంబునం బదాం
బురుహయుగంబునం గటిని బొల్పుగళంబునఁ బార్శ్వసీమలన్
శిరమునఁ గుక్షి నాల్గుపది జిహ్వఁ గరాబ్జములన్ వహించుశ్రీ
భరితు నఘోరమూర్తి మనుభర్త నఘాంతకుఁ బ్రస్తుతింపుచున్. 197

వ. వెండియుఁ దక్కినశివమంత్రంబులం గలసారంబుఁ బరిగ్రహించి గురుండు
శిష్యునకు నుపదేశించిన. 198

చ. ఒనర నిశావసానసమయోదితభాస్కరునందు నుండి చ
య్యన దిగి దీప్తి పుల్లజలజాంతరమూం దగఁ జొచ్చునట్లు పు
ణ్యావిధి యనంగ నొప్పు గురునాథుమొగంబున నుండి మంత్రవి
ద్య నృపుమొగంబుఁ జొచ్చె విమలాకృతి నగ్నికణావదాతమై. 199

క. గురుమంత్రవిద్యచే నృపు, కరస్థలాధీనకాలకంధరలింగో
దరముఁ బ్రవేశించె మనో,హరమగునొకదివ్యతేజ మద్భుతశోభంగన్. 200

వ. ఇట్లు కృతలింగధారణుండై ధరణీరమణుం డజగవబాణాసనపూజాపరా
యణుండై. 201

క. త్రినయన! భక్తసులభ! స,త్వనిలింపాత్మక! దయావివర్ధన! నాపై
ననురాగం బొదవఁగఁ జయ్యన నీలింగంబునందు వసతుమ వేడ్కన్. 202

క. అలధరణీధరకరవర,నిలయ! మహైశ్వర్యధుర్య! నిటలాక్ష! విని
ర్మలతేజ! పార్వతీప్రియ!, సెలకొను మాయాననమున నెయ్యముతోడన్. 203

క. గానప్రియ! విష్ణుకళత్రా! నిరుపమ! నిత్య! రాజరాజసఖ! హరా!
సూనాశుగహర! గైకొను, భానుశశాంకాగ్నినేత్ర! పాద్యము దీనిన్. 204

క. మధుమథనదృగర్పితపద, విధిశీర్షసరోజభేదవిధిచణహస్తా!
విధుకాంతవర్ణ! శివ! జగ,దధినాధ! పరిగ్రహింపు మర్ఘ్యము దీనిన్. 205

క. అణిమాదిగుణాన్విత! భవ!, ఫణివల్లభహార! దివిజభర్తృనమస్యా!
గణనాథ! నీలలోహిత!, ప్రణుతాచమనీయకంబుఁ జాటింపు దయన్. 206

క. తుహినగిరిసుహితృపాణి,గ్రహణప్రీతాత్మ! భూతగణవృతరాజీ
వహితశతకోటి తేజో,మహిత మదిం బొడలు విహితమజ్జనలబ్ధిన్. 207

క. అజ్ఞానతిమిరభాస్కర!, విజ్ఞానవిలాసజనక! విశ్వేశ్వర! స
ర్వజ్ఞ! నిజభక్తవత్సల!, ప్రాజ్ఞాధిక! కొమ్ము వస్త్రరాజము దీనిన్. 208

క. విపరీతవికృతఫణివర!, ఉపనిషదర్థస్వరూప! యోగిజనధ్యే
యపద! సువర్ణకృతం బగు,నుపవీతముఁ దాల్పు మిదె సముజ్జ్వలమూర్తీ!. 209

క. జన్మజరామృత్యురహిత!,చిన్మయ! లోకేశ! యీశ! శీతాంశుకళా
భృన్మకుట! గంధ మిదె ప్రే,మన్నమ్ము మన్నించి కొనుము మఖవిధ్వంసీ!. 210

క. పవనశిఖితరణిశశిజల,సవనకృదాకాశభూమిసంభృతమూర్తీ
భవభూధరభిదుర! సదా,శివ! యీయక్షతలమీఁదఁ జిత్తం బిడవే. 211

క. పంచానన! రుచిధిక్కృత,పంచానన! విజిత! దేవపతిసంస్తుత్యా!
పంచాననావతర! హర!, పంచప్రేతేశ!పువ్వు లుంచెదఁ గొనుమీ!. 212

క. శ్రీకంఠ! దివ్యవైభవ!, ప్రాకట... మనూత్తరనివేశరతా!
లోకాధీశ్వర! సురసిం,ధ్వాకల్ప!ప్రధూప మిది ప్రియంబునఁ గొనవే!. 213

క. పాపహర! దేవదేవ! విరూపాక్ష! కృపాకటాక్ష! రుద్ర! మహేశా!
తాపత్రయ సంహారక!, దీపము లర్పింతు దయ మదిం గనుఁగొనుమీ!. 214

క. చండభరమథన! కుండలి,కుండల! దివిషన్మహీధ్రకోదండ! సుధీ
మండలనీరజవనమా,ర్తాండా! నైవేద్య మిది మోదంబునఁ గొనవే. 215

క. లంబోదరజనక! బుధా,లంబ! విరూపాక్ష! మోక్షలక్ష్మీప్రద! చ
ర్మాంబర! యంబరకుంతల!, తాంబూలము మీకు నర్పితంబగు మా చేన్. 216

క. అక్షీణపుణ్య! పవనా,ధ్యక్ష!మహోక్షేంద్రవాహ! ధరణీరథ! ప
ద్మాక్షాశుగ! నేఁ జేయు ప్రదక్షిణములు చిత్తగింపు దయ నిగమమయా!. 217

క. శ్రీకంధర!మునివల్లభ!, మాకాంతిపనీవసంత! మలహర! రమణీ
యాకార! నమోవాక్యము, చేకొను నే నీకొనర్తుఁ జిరతరభక్తిన్. 218

క. అని షోడశోపచారములఁ నిటలనేత్రుని భజించి లాలితపుణ్యాం
బునిధి యగుమంజభోజుఁడు, గనుఁగొనియెన్ దత్క్షణంబు కల్యాణంబుల్.

క. జితపాశదేశికోత్తము,కృతదీక్షుం డగుట నిట్లు కృతకృత్యుండై
క్షితివల్లభుండు రేడవ,శితికంఠుఁడు పోలె నఖిలసేవితుఁ డయ్యెన్. 220

గీ. ఉక్తదక్షిణ నారాధ్యు భక్తిఁ దలఁచి, సకలజంగమగురురాజశైవసమద
యములఁ నర్చనపర్యల నలరఁజేసి, నిత్యసౌభాగ్యమయమూర్తి నెగడె నృపుఁడు.

ఉ. మానితమూర్తి భూపతి యుమాపతి నీగతిఁ బ్రాణలింగముం
గా నొనరించి పుణ్యములకందునఁ గాంచి దయార్ద్రచిత్తుఁడై
మానుషలోకముం బెనుచు మంజులకీర్తులు మిన్నుముట్ట వి
ద్యానిధి నుద్భటుం గురుకులాగ్రణి రాజ్యధురీణుఁ జేయుచున్. 222

క. ఫలు దుది విధాత యాదిగఁ, గలవిశ్వమునందుఁ గాలకంఠుఁడు గౌరీ
లలనామనోహరుని మదిఁ, దెలిసి యతం డేలు వసుమతీవలయంబున్. 223

సీ. భూరివివేకంబు పుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
బుధపోషకేలియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
పుణ్యంబుఁ దెలివియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ,గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
భూతదయాప్తియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
గీ. బుద్ధియును బుట్టినప్పుడె పుట్టె నెనరుఁ, గలసి కాకున్న నొరులకుఁ గలదె యిట్టు
లనుచు నఖిలంబుఁ దనుఁ గొనియాడుచుండ, బల్లహోదులరీతిఁ బ్రాభవముఁ దాల్చె.

శా. కామక్రోధములం ద్యజించి మమతన్ ఖండించి శైవాగమ
ప్రామాణ్యంబు పరిగ్రహించి ధరణీ భక్తాళిసంరక్షణన్
సామర్థ్యంబున యోగివర్తనమునన్ సంపూర్ణవిజ్ఞానసం
ధామాన్యస్థితి మించె భూపతి సమస్తంబున్ మఱిన్ మెచ్చఁగాన్. 225

మ. అరిసంహారము శైవనిర్ణయకథావ్యాసక్తియున్ సద్గుణ
స్ఫురదత్యద్భుతధర్మసంగతియు నేపొద్దున్ వెలిన్ లోన ని
ర్భరతన్ బెంపువహింప రాజసమునన్ భాసిల్లునావల్లకీ
పుర మింపొదఁగ ముంజభోజుఁడు బుధాంభోజాతహంసాకృతిన్. 226

క. నలినీపత్రము వంటని, సలిలకణంబట్లు తగులు చాలించి ధరా
స్థలి నిల్లు ప్రోచుహిమకర, కులసంభవ్రుఁ డైనరాజగురుఁ డీకరణిన్. 227

క. సుక్షేత్రంబునఁ బదమున, నిక్షిప్తంబైనవిత్తు పెటి నీయెడ నా
యక్షీణమంత్రవిద్య మ,హాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్టి శిష్యులిం జూచి గురుం డిట్లనియె. 229

చ. నమనుఖమోదియై వినయసంగతుఁడై శుచితాభిరాముఁడై
యమరిననీ తెఱంగు సుగుణాఢ్యువశం బగు మాదృశేరితా
గ్రహమనువు మీఁదనుం బ్రబలినట్టి తెఱంగును గూర్చు నాశికే
శమునకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమపక్షపాతనిశ్చలభక్తియుక్తిధ, ర్మార్థకామంబుల నాదరించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, నిత్యకృత్యములుగా నిర్వహించి
సక్చందనాదిపారవిదూరభోగంబు, లొలసి యుల్లమిగాఁగ నొందఁ జాలి
అపరిమత్తత్వంబు నందె బాహ్యేభ్యంత,రములశాత్రవులగర్వం బడంచి

గీ, జలధివలయితవసుమతీస్థలము నొక్క, పురముఁ బ్రోచు తెఱఁగునఁ బ్రోవ నేర్చి
యొప్పు నినుఁ బోల నేర్చునే యొక్కరుండు, భూరిరుచిరాజ! శ్రీమంజభోజరాజ!

క. నీవంటిశిష్యుకతమున, నావంటిగురుండు నిత్యవశ్యయశశ్శ్రీ
శ్రీవంటియఘుపయోనిధి, నావంటినకరణిఁ గడుచు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన, దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువీఁకన్
శిష్యుఁడు పుణ్యము సేయ న,దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువీఁకన్. 233

వ. కావున శిష్యునిపుణ్యపాపంబులు గురునితలయవియు కాన యుత్తమశిష్యుండు
గలుగుట గురునిభాగ్యంబు శిష్యుం డనుత్తముం డగుట గురునిదౌర్భాగ్యంబు
యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటంజేసి మా కదృష్టంబయ్యె
ననియుమంగాక. 234

ఉ. ఏ్లరె? మున్ను భూపతుల నేకులు రామయయాతిముఖ్యు లీ
నేలయ నీవు ప్రోచునది నేలయ యిట్టియశంబు నిట్టియు
త్తాలతరపరిభావమును దన్వర్థతఁ బొందిరె నీక్రియన్ మహీ
పాలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే? 235

శా. నీవున్ శరమభూనరాదులగతిన్ నేత్రక్రియోద్భాసిలో
కావాసుల్ గరిచర్మవాను భవనైకారాధ్యు నిమ్మేనితో

క. నళినీపత్రము నంటని, సలిలకణంబట్లు తగులు చాలించి ధరా
స్థలి నిట్లు ప్రోచుహిమకర, కులసంభవుఁ డైనరాజగురుఁ డీకరణిన్. 227

క. సుక్షేత్రంబునఁ బడమున, నిక్షిప్తంబైనవిత్తు నెటి నీయెడ నా
యక్షీణమంత్రవిద్యా మ్రహాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్టి శిష్యునిం జూచి గురుం డిట్లనియె. 229

చ. సమసుఖమోదియై వినయసంగతుఁడై శుచితాభిరాముఁడై
యమరినసీ తెఱంగు సుగుణాఢ్యువశం బగు మాద్యశేరితా
గ్ర్యమనువు మీఁదనుం బ్రబలినట్టి తెఱంగున గూర్చు సాతికే
శమునకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమపక్షపాతనిశ్చలభక్తియుక్తిధర్మార్థకామంబుల నాదరించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, నిత్యకృత్యములుగా నిర్వహించి
సప్రపంచనాదిపారవిదూరభోగంబు, లొలసి యొల్లమిగాఁగ నొందఁ జాలి
అపరిమత్తత్వంబు నంది బాహ్యాభ్యంతరములఁ శాత్రవులగర్వం బడంచి

గీ. జలధివలయితవసుమతీస్థలము నొక్కపురముఁ బ్రోచు తెఱఁగునఁ బ్రోవ నేర్చి
యొప్ప నినుఁ బోల నేర్చునే యొక్కరుండు, భూరిరుచిరాజ! శ్రీముంజభోజరాజ!

క. నీవంటిశిష్యుకతమున, నావంటిగురుండు నిత్యవశ్యయశశ్శ్రీ
శ్రీవంటియఘపయోనిధి,నావంటినకరణిఁ గడచు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన, దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేఁకన్
శిష్యుఁడు పుణ్యము సేయు న,దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేఁకన్. 233

వ. కావున శిష్యునిపుణ్యపాపంబులు గురునిచెలయునివియు కాన యుత్తమశిష్యుండు గలుగుట గురునిభాగ్యంబ శిష్యుం డనుత్తముం డగుట గురునిదౌర్భాగ్యంబ యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటంజేసి మా కదృష్టంబయ్యె నదెయుఁ గాక. 234

ఉ. ఏల రెరి మున్ను భూపతుల లనేకులు రామయయాతిముఖ్యు లీ
నేలయ నీవు ప్రోచునది నేలయ యిట్టియశంబు నిట్టి రా
త్రాలతరపరిభావమును దక్కపు లొందిరె నీక్రియన్ మహీ
పాలలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే? 235

శా. నీవున్ శరమభూనరాదులగతిన్ నేత్రక్రియోద్భాసిలో
కావాసుం గరిచర్మవాసు భువనైకారాధ్యు నిమ్మైనితో

సేవావృత్తిఁ బ్రసన్నుఁ జేసి దిశలన్ శ్రీపూర్ణకీర్తి స్ఫుర
ద్భావ్యాకాశంబున నిల్పఁగాఁ గలవు తథ్యం బిందువంశాగ్రణీ. 236

చ. అనుడుఁ గృతప్రణాముఁ డయి యగ్గురు నిట్లని పల్కె మంజభో
జనృపతి యిట్లనం దగునె శైవగురూత్తమ! నీకృపారసం
బునఁ దగఁ జెట్టుగట్టి వసువొందుట చిత్రమె మంగళంబు లె
ల్లను సుకృతాధిపుం గొలుచులాభము గల్గినఁ గీర్తి గల్గదే ?. 237

ఆ. వెలఁగి పుత్త్రనిర్విశేషంబుగా నన్నుఁ, బ్రోచునీపరిభావమునను గాద
ఇట్టివైభవంబు నిట్టిసౌభాగ్యంబు, దొరకె నాకు నిఖిలగురువరేణ్య. 238

ఉ. వారక వేల్పు నాకి యుపవాసఫలం బెడలించునట్లు ని
స్సారము లైన యిజ్జగతిసౌఖ్యములన్ మది దూర్వ్యథ మొంది వి
స్తారియఘంబు దూరమని శంక వహించియు మాయనుజ్ఞ కుం
దారక పూనినాఁడ వసుధాభరమున్ గురుచంద్రశేఖరా! 239

ఉ. సేవకలోకమున్ బొదలఁజేటయ యైకై చరకల్పభూరుహా
శ్రీఁ వహియించునీపదముఁ జేరినవాఁడఁ గృతార్థుఁ జేసి సం
భావనఁ బ్రోచు నన్ను భవబంధము పైఁ దగు లూడ్చి నావుడున్
భూవరుఁ గ్రమ్మఱం బలుకు భూనుతుఁ డుద్భటమూర్తి యిట్లు యిట్లు . 240

గీ, అన్న! విశ్వాసమొనరించు మస్మదీయ,వాక్యమున సంశయము మాని వసుధఁ బెద్ద
కాల మభిరక్షణము చేసి కడు భజింపఁ,గలవు కైలాసనాథుం శ్రీకంఠు నభవు.

వ. అని యుద్భటారాధ్యుండు ప్రియశిష్యుండగు పరిభావతీశనయు వైరాగ్యంబునకుఁ
బరిహారంబు గఱపి రాజయోగిలక్షణంబులం బ్రేక్షణీయుండ వగు మని నియమిం
పుడు నప్పుడమి ఱేఁడును "గురో రాజ్ఞాం నలంఘయేత్,, త్తనున్యాయంబున నశేష
భుజాభుజగాధినాథుమై ధరావరారోహ విశ్రమింపం జేసి బ్రజాపాలనసమర్థుం
డయ్యె నిట్లు. 242

సీ. ఇందుశేఖరముచే నేమూర్తి దీపించు, నామూర్తి దానయై యతిశయిల్లి
ఇభచర్మపటమున నేమూర్తి గొమరారు, నామూర్తి దానయై మాయవు చూపి
యిల రథంబుగఁ బన్ని యేమూర్తి జయమొందు,నామూర్తి దానయై యనువుమిగిలి
యిక్షుధనుర్మూర్తి యేమూర్తి పైఁబూయు, నామూర్తి దానయై యయయము గల్గి

గీ, యున్నయుద్భటగురునాథుని గ్రికలువ
కరటికంఠీరవస్వామిచరణయుగళి

తనకు నిహపరఫలసిద్ధిజనని గాఁగ
భూమిఁ బాలించు శ్రీముంజభోజమూర్తి. 243

క. పరహృదయకమలకర్ణిక, గురుచరణద్వయము నిలిపి కువలయరక్షా
చరణమునఁ బొదలుఁ బ్రియమాక్షేశ్వరతనయుండు ముంజభోజజనవిభుఁ డెలమిన్.

క. చరలింగమూర్తియగు నా, గురుదేవుని సింహపీఠిఁ గోరిక నిడి త
చ్చరణాంభోరుహములకును, బరిచర్య యొనర్చు నవనిపతి యనుదినమున్. 245

ఉ. అంత మనంబులోనఁ బ్రియమారఁ దలంచు మహాత్ముఁ డుద్భటుం
డంతకవైరి తన్బిలిచి యాత్మఁ గఠోరతరోక్తి శప్తుఁడై
చింతఁ గలంగు ఖేచరులఁ జేర్పు మదాకృతి నంచుఁ దొల్లి యు
గ్రాంతదయార్ద్రచిత్తుఁడయి యాగతి నాడినమాట లెక్కియున్, 246

మ. నిలిచెం ధారుణి శైవధర్మము సమున్మేషంబుతో దుర్మతం
బులు బౌద్ధాగమముఖ్యముల్ సడలె శ్రీపూర్ణాత్ముఁడై శంభుప
జ్జలజాతద్వయభృంగ మీతఁ డన నోజన్ ముంజభోజక్షమా
లలనాధీశుఁడు నాదుశిష్యుఁ డయి యుల్లాసంబు నొందెం ధృతిన్. 247

క. మఱియుం దక్కినపను లర,మఱి యొకయింతయును లేక మలహరునాజ్ఞన్
నెఱి ఫలియించె ధరాస్థలి, నుఱక వసింపంగ నాకు నుచితం బగునే? 248

మ. పఱదా యింక లలాటనేత్రపటుతీవ్రక్రూరకోపానలా
ర్చులచేఁ బ్రేలుచు నానిమిత్తమున దూరూపంబులం బాయఁగాఁ
గల మంచుం గడుఁ గాంతులన్ బొదలుతద్గంధర్వులన్ బ్రోవ వా
రల నోలిన్ సమయాబ్దముల్ గడపి శౌర్యంబాలి నీచత్వమున్. 249

చ. అని కృతనిశ్చయుం డగుచు నగ్గురుకుంజరుఁ డొక్కనాఁడు పా
వనసలిలంబులం దడిసి వచ్చి విశుద్ధశిరస్థలంబునం
దనుపమభస్మరుద్రమణు లాదిగఁ గల్గిన శైవచిహ్నముల్
తన మెలరంగఁ దాల్చి పురమధ్యనలింగముఁ బ్రాణలింగమున్. 250

శా. హస్తాబ్జంబున సంగ్రహించి వరపద్మాసీనుఁడై జాతవే
దస్తారాధిపభానుభానువులకున్ దానైక్యుఁడై యొప్పుత
న్నిస్తంద్రోజ్జ్వలమూర్తిపై విమలముల్ నెక్కొల్పి యోగంబుచే
మస్తోద్భేదము చేసి జీవితముసంబంధంబుఁ ద్రోచెన్ వెసన్. 251

సీ. అనుపమయోగిబ్రహ్మరంధ్రాంతరంబు, వెడలె శతకోటిరవిదీప్తివిలసనంబు
గలుగుతేజం బొకండు తత్కరతలేశ, లింగమును గూడి హరుఁ బొందె లీల నెగసి.

క. జితభవబంధనులగు తత్త్వవిదు లధికులు శాస్త్రప్రసరణితోఁ దత్తనువుల్
చతురత శైవజ్ఞానాహుతిగా భావించి రంత యోగ్యప్రాజ్ఞుల్. 253

ఉ. అప్రమహనీయమూర్తి తనువందలిధూమము సర్వదిక్కులన్
గ్రమ్ముచు మీఁద రాలు నమరద్రుమనిర్గతపుష్పవృష్టిగం
ధమ్ములతోవి గెల్చి పటధామవిహారుల నప్పిశాచబృం
దమ్ములఁ గప్పె నీలజలదప్రతిపక్షమహాస్వహోత్థమై. 254

గీ. సిద్ధరసమున వేధించుచెనఁటిలోహ,దశమూలములనువర్ణత్వకలన వెలుఁగు
నట్లు ఖేచరు లుద్భటునంగధూమ,సంగమునఁజేసి శంభువేషములఁ గనిరి. 255

సీ. శూలపరిఘాశరకృపాణచ్ఛురంబులౌ,జడల సైంధవకళల్ శిఖలఁగొనఁగ
బంధురపరిణద్ధకంధరాంతరములఁ, బసిమిదేరెడిచేఁదువిసము అమర
ఘనకవాటాభవక్షఃపీఠికలమీఁద, పెరకొన్న పెనుపాఁపసరులు శిరయు
శరదభ్రవిభ్రమాకరవిగ్రహంబులఁ, గంతుభస్మాంగరాగములు గ్రమ్మ
గీ. పజలుడాకాళ్లయందు వైవస్వతప్ర
తాపసంక్షోభకరబిరుదప్రకీర్ణ
ముద్ర లింపొందఁ దద్రుద్రమూర్తిఁ దాల్చి
నిలిచె గంధర్వతతి పెండిరుచులు వెలఁగి. 256

గీ. ఆగురుం డిట్లు దేవరయందు నైన,రాత్రి గంధర్వపతి చిత్రరథుఁడు వచ్చి
తెలివితోడుత నెందైనఁ దిరుగ నటకి,తంబు చని వేమలి పరేంద్రుంబు డాయ.

క. కాయలురాల్చినమావిడి,సోయగమున నిట్లు మిత్రకాన్త్యం బగుచున్
దూయనితద్భూజముఁ గని, హా యనుచున్ గుండె పగిలి యతివిహ్వలుఁడై. 258

మ. పిలుచుం జుట్టల బంటులన్ సుభటులన్ బేర్గ్రుచ్చి యొందంద లోఁ
గలఁగుం దైవము విధాత నన్నుఁ గరుణం గావంగ రావే మరా
చలకోదండ! యటంచు మొఱ్ఱిక్కుఁ జోరలున్ సర్వంసహన్ గన్నుఁగో
నల నశ్రుల్ జడిచూపు బిట్టొరలు గంధర్వేశ్వరుం డంతయున్. 259

ఉ. మోచితి నుగ్రశాపభరమున్ శతదివ్యసమంబు లన్నిఁటిన్
జూచితి నష్టభోగములు చూచినవారలు నవ్వ నుద్భట
శ్రీచరణాంగధూమములు చెందుట గానమి యీమునంతకున్
గాచి వృకాలి కిచ్చినపరీకారము దోఁచె మదీయసిద్ధికిన్. 260

క. తమతలఁచినయత్నంబులు, సమకూరుచునుండు నెప్పుడు సత్కర్మలకున్
దమతలఁచినయత్నంబులు, సమకూరవు దుష్టకర్మగంధములకున్. 261

క. సమ్మతి శంకరువాక్యము, నెమ్మనమునఁ బట్టపాటు నిష్ఫలమయి నా
కమ్మలికంబు ఘటించెఁ బ్రియమ్మగు నీ సన్నుసేఁత పద్మజ! నీకున్. 262

వ. అని యనేకప్రకారంబుల వితథమనోరథుండై చిత్రరథుం డాక్రందనంబు సేయ నయ్యర్ధరాత్రంబునందు గురువియోగవ్యథాదోదూయమానమానసుండై యామ్మ్రలింపుచుఁ బ్రగమ్మ వేదనల నపగతనిద్రుండగు మంజభోజనరేంద్రుం డయ్యాక్రోశం బాకర్ణించి సంచలించి యిది యేమిపరిదేవనం బొక్కో? ఇప్పి తృవనభూమినుండి యుడుగక వడువవిశాలంబై యతిశేలంబగుచు సముద్ర ఘోషంబునుం బోలె భీషణంబగుచు వినిపించుచున్నయది దీని నరయుదముగాక యని కాలభైరవంబగు కరాళకరవాలంబు కేలం గీలించి శైలశృంగంబు డిగ్గు సింగంపుఁగొదమయుం బోలె హర్మ్యంబు డిగ్గనుఱికి పిఱికిదనంబు వోఁడిమి తత్కృపాణప్రభాపటలంబులం దమస్సముదయంబు విరియింపుచు నొక్కరుండ యుక్కుడఁగొత్తి నిర్ణిద్రవేగంబున రుద్రభూమి డాయం జని తత్రోదనంబు నకు హాదికారణంబగు నిశాచరు నుదారప్రభావాతిశయంబునం జేసి కనుంగొన జాలి యతని నుద్దేశించి యిట్లనియె. 263

ఉ. ఎవ్వఁడ వీవు ధైర్యమతి యేడ్చెద విచ్చట నెద్ది కారణం
బెవ్వఁడు నిన్ను నిష్కృపత నింటుముచేసెను నేఁటిదాఁక నే
నెవ్వరి నిల్లు దుఃఖిల కిక్కఁగఁ గన్గొనఁ జెప్పుమన్న వాఁ
డవ్విభుతోడ నిట్లనియె నల్లన గద్గదకంఠనాళుఁడై. 264

క. ఏమని చెప్పుదుఁ జెప్పిన, నేమి యొనర్పంగఁ జాలు దీవిధి భువన
స్వామి యగునట్టియీశ్వరు,చే మును నియమింపఁబడితిఁ జిరపుణ్యనిధీ. 265

క. ఏపుణ్యసాధ్వికడుపున, నోపురుషవతంస పుట్టువొందితి నా
తాపంబు పాపె నీపలు, కాపాదితనవసుధారసావిష్కృతియై. 266

చ. అనఘవిచార! నాదుతెఱఁ గంతయుఁ జెప్పెద నీదు పేరు పెం
పును వివరింపు నా కనుడు భూవరుఁ డిట్లను మంజభోజుఁ డన్
జనపతి నేను విశ్వబాధసంఘనుతంబగు నిష్పురంబు నా
యనిక దగన్ మదీయగురుఁ డుద్భటుఁ డారయ భూతపుంగవా. 267

వ. ఏను గురువియోగంబునం జేసి గాసిల్లి వినుగుచు నిద్రాదుఃఖంబున నిద్రలేక
యేకతంబ యొక్కచోట శిలాతలంబున మేను వైచియుండునవసరంబున నీయాశ్రం
దనం బమందం బగుచు వినంబడిన దీని నరయుదముగాక యని సత్వరంబుగా
వచ్చితిఁ బోచ్చెంబుగాదు నీతెఱం గెఱింగింపు మనుడు నయ్యంబరచరుండు
హర్షాడంబరంబులు మనంబునఁ జెనఁగొన ససంభ్రమంబుగాఁ బఱతెంచి
కృతవందనుండై భూపురందరున కిట్లనియె. 268

క. జనవర! మును వారువలనన్, వినియుండుదు నీప్రశస్తి వినుటకు ఫలమై
కనుఁగవకుం దోఁచితి విఁకఁ, గనుఁగొంటిని శాపమోక్షకల్యాణంబున్. 269

సీ. వినవయ్య! భూప నావృత్తాంతమెల్లఁ, గంధర్వనాథుఁడఁ జిత్రరథుఁ డనంగఁ
బరగినవాఁడ ము న్నపరమేశ్వరున కొక్క, నెపమున ద్రోహినై కుపితుఁడైన
యద్దేవుకినుకఁ జయ్యనఁ బిశాచాకృతిఁ, జేరితి నాతోడివారు నేను
జేరి తత్కృపకల్మి శ్రీయుద్భటారాధ్య,గురుతనుధూమంబు వొరయునాఁడె

గీ. శాపమోక్షంబు గాంచునిశ్చయము పడసి, యావటంబున నుండితి నిన్నివాళ్లు
కర్మమునఁ జేసి యిపుడు స్వర్గంబువారు, ముక్తు లయిరి నా కిట్టి మోసమయ్యె.

ఉ. ఆగురుసార్వభౌమునకుఁ బ్రాణముపాయినను వైననిన్ను హృ
ద్రాగముతోడఁ గంటి వసుధావర! నెవ్వగ లెల్లఁ బాసె నీ
వేగతి నైన నాకయినయీదురవస్థఁ దొలంగఁ జేయుము గు
ర్వాగమదర్శితంబయినయాత్రైజపావనవైభవంబునన్. 271

మ. మదనధ్వంసిమనంబునం బొడమి సామర్థ్యంబుచే సాధుస
మ్మదలక్ష్మిం బొదలించి విశ్వజనతామాన్యస్థితిన్ మించి దు
ర్మదవాదిద్విపసింహమైన భవదారాధ్యుఁడు నాకైనతు
చ్ఛదశం దీర్ప నుపేక్షఁ జేసె నకటా! సర్వజ్ఞుఁ డైయుండియున్. 272

గీ. అది యుద్భటమూర్తి కామారిచేత, నేనుమొదలైన ఖచరులనెల్ల శాప
ముక్తులుగఁ జేయుఁడని తల మోచి వచ్చి, నన్నుపేక్షించె నేఁ డిట్టు నరవరేణ్య

చ. ఎఱుఁగనివాఁడు గాఁడు నిఖిలేంగితవేది భవద్గురుండు తా
మఱచెనొ కాక యేను వటమందిరసీమఁ దొలంగి దిక్కులన్
గుఱిచి బుభుక్షనై చనుట కొంత దలంపక వేగిరించి యే
డ్తెఱ శివునందు నయ్యె జగతీవర! యేమనవచ్చు నాయెడన్. 274

చ. కలుషవిదూర! యేనొకటిఁ గంటి మనంబున మత్ప్రచారమున్
దెలియనివాఁడు గాఁడు భవదీయగురుండు మదీయదుర్దశా

కలనఁ బొలంగఁజేయఁగలకార్యము నీతల మోప నుండి శ్రీ
స్తుతులఁ బొదలింపుమంటె ననుఁ బ్రోవక మానె నివేకి లబ్ధిచేన్. 275

సీ. శరణాగతత్రాణసంరక్షణంబుచే, వచ్చుపుణ్యంబు కైవసము సేయ
దుఃఖాతురత్వంబు దొడికిన నోనాఁడు, నామాటఁజేయుదృఢప్రతిజ్ఞఁ
దగుటకు సకలభూతాళి ప్రభూతహస్తంబున నచ్చెరుపడుచునుండఁ
బ్రిబ్బినకేరబ్బురంబున మజ్జారె!, బళిబళి యనఁగడుపారవేగఁ

గీ. కిన్నరులు పన్నగులు సిద్ధఖేచరులును, బోల విద్యాధరులు గూడి పొగడువలుకు
లురుతరంబయ్యె దిక్కులు నొరసి మించి, చూచుజనులకు నానందశోభ చెందఁ.

వ. ఇట్లు మందానమహీధరమధ్యమాననుధాపయోధిధ్యానంబు విడంబింప నమ్మహీ
మహేంద్రుండు గంధర్వరక్షణార్థంబై ప్రాణబంధంబుతోడ నవంధ్యసంబాధురం
ధరత్వంబు సంబంధింపఁజేసి గురుచరణస్మరణపారీణుండై కరాళకరవాలంబుఁ
గేలఁ గీలించి శశాంకశేఖరుఁగుతించి. 277

శా. ఓకంపర్పవిరోధి! యోపురహరా! యోహస్తిచర్మాంబరా!
యోకాంతాశ్రితదేహ! యోశశిధరా! యోపద్మగర్భార్చితా!
యోశద్రూనుతహార! యోహరిహరా! యోమేరుబాణాసనా!
ఆకర్ణింపుము నాదువిన్నపము దేవా! వామదేవా! శివా! 278

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ, భావజ్ఞుఁడవు నీవ భావ మీవ
జనకుండవును నీవ జన్యవస్తువు నీవ, పాలకుండవు నీవ పాల్య మీవ
ఆధారమును నీవ యాధేయమును నీవ, భోక్తవ్యమును నీవ భోక్త వీవ
రక్షకుఁడవు నీవ రక్షణీయము నీవ, హార్యంబు నీవ సంహర్త వీవ

గీ. పూజకుఁడ వీవ పూజ్యంపుఁబొడవు నీవ, వాచకుఁడ వీవ తలపోయ వాచ్య మీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞాని వీవ, నిటలలోచన! సకలంబు నీవ నీశ. 279

మ. వదనాంభోజము లోచనత్రితయభాస్వల్లీలతోఁ గూడఁ బ
ద్మదళాక్షీమణి యోర్తు మేనఁ జిరమై మత్తిల్లఁగన్ రూపమం
పద సొంపొందిన యాయదూరపరతన్ భాసిల్లుచున్నట్టి ని
న్నిదమిత్థంబని పన్నుతింప వశమే? యీశాన! యెవ్వారికిన్. 280

సీ. నీయంద పొడమెడు నీయంద పొదలుచు, నీయంద విలయించు నిఖిలజగము
సకలచరాచరావస్తుండవగు దీవు, రత్నంబులోనిసూత్రమునబోలె

రజ్జువునందు సర్పభ్రాంతి పొడకట్టు కైవడిఁ బ్రకృతి నీపై వసించు
ననవద్య మచ్యుత మాద్య మనాద్యంతవికారహితమై వెలుఁగొందుమహిమ నీవ

గీ. విష్ణుఁ డన రుద్రుఁ డనఁగ వాగ్విభుఁ డనంగఁ
దగిననామాంతరంబులు దాల్చి నీవు
భ్రమము సమకూర్తు వెఱుఁగని ప్రాకృతులకు
నీమహత్త్వంబు చిత్రంబు నీలకంఠ!. 381

చం. పనివడి మున్ను ఖేచరులపాటులు మాన్పఁ గుతించి కేవలోఁ
గనుఁగొనినాఁడ వుద్భటు జగన్నుతమూర్తి యతండు పూనుని
ష్పని గొడ యయ్యె నేని పురభంజన యేమియనంగవచ్చు నీ
యనుపమపత్త్రిభావ మకటా! వికటాచరణంబు చూపదే? 382

మ. అనుచుం ఖేచరరక్షణార్థ మతిధైర్యస్ఫూర్తి చేపట్టి ప
ట్టిన తెంపుం విడకున్న రాజునకుఁ గంఠేకాలుఁ డిష్టంబు నీ
కనుకూలస్థితితోడ రాఁ దొడఁగెఁ దారాగంబుపైనుండి గొ
బ్బున నుక్షాధిపవల్గనైకవిచలద్భోగీంద్రహారాళియై. 383

మ. నవరత్నద్యుతిపుంజపింజరితనానాదిగ్వితానంబు సి
ద్ధవధూగానవిశేషగుంభితముఁ బ్రోద్యత్కింకిణీకాటకం
బు వినిర్తాంశుకకేతనంబు నగుచుం బొల్పొందుసుస్నిగ్ధహే
మవిమానంబున వచ్చె నుద్భటుఁడు కామద్వేషిపార్శ్వంబునన్. 384

మ. సురవెంటం జనుదెంచి రత్తతి విమానారూఢులై సిద్ధకి
న్నరగంధర్వసుపర్వచారణమహానాగాధినాథుల్ మణీ
హారచామీకరభూషణప్రతతితో నాలోలహారాళితో
గురుకాశ్మీరరసాంగహారములతో నుద్దామహర్షంబుతోన్. 385

వ. వెండియు నక్కాండంబునం దక్షిణయక్షరక్షఃకులవరేణ్యులు ననూనతపస్సార
శరణ్యులగు కుంభనికుంభకుంభోదరనందికేశ్వరభృంగిరిటిప్రభృతిపారిషదపుంగవు
లును నింద్రాణ్యాదిమాతృకలును నింద్రాదిదిక్పాలకులును వామదేవాదితత్త్వజ్ఞు
లును గరుడాద్యండజమండలేశ్వరులును బ్రహ్మాదివిధానదైవతంబులును నద్దేవ
తాసార్వభౌముపిఱుంద నమందానందకందళితహృదయారవిందులై చనుదేర
సరభసకరాస్ఫాలితఝల్లరీభేరీగభీరఝాంకారంబులును రంభాదిత్రిదశపురంధ్రీ
మంథరకల్యాణగానకలాకోలాహలంబును నమరతరుపరిగళితసూనస్యందము

సంభూతసాంద్రమధురసాస్వాదమదాంధపుష్పంధయఝుంకారంబులును దుంబురు నారదప్రముఖముఖనిర్గతనిరర్గళజయజయశబ్దస్తోత్రంబులును దిక్కులం బిక్కటిల్ల మహోత్సాహంబునం బ్రత్యక్షంబైనయుక్షవాహునకుం బ్రదక్షిణప్రణామంబు లక్షీణభక్తి నొనర్చి ధరాధ్యుత్తముండు కరకమలపుటఘటనాపాటనంబు నిటలంబు నలంకరింప నంకురితపులకాంకురుండై యుదారస్వరంబున నిట్లనియె. ౨౮౮

రగడ. శ్రీకంధర! గంధేభముఖజనక, శీతాంశుకళాశోభిజటాభర
కాకోదరవల్లభహారలతా,కలిత! సుధీజనవద్మదివాకర!
నిటలచటులశిఖినేత్రమహోల్కా,నిర్ధూతాంతక! నమదాఖండల
పటుకరుణారసభరితకటాక్షని,పాతకృతార్థీకృతబుధమండల!
శ్రీమత్కైలాసమహీధరవర,శిఖరస్థలవిహరణపారాయణ!
చామీకరభూమీధరబాణా,సన! శిలీముఖనారాయణ!
త్రిపురపురంధ్రీజనఫాలాంచల,తిలకమృగమదహరణశరచ్ఛట!
కపటద్విపరాడ్ద్వీపికులాధిప,కర్కశచర్మపటీవృతకటితట!
వ్రాతభవపాశ మహామునిసేవా, హేవాకసముంచితపదనీరజ
కృత! ఘోరహుంకృతిదక్షాధ్వరదళ,గీర్వాణశ్రీఘటపాటనపటు
భుజగీకృతయువతిమహాసీ,మంతసరణి,సురుచిరసీమాధ్వన్యలసద్గుణ!
చటులహిమాచలజామాతృత్వవ,శంవదబుద్ధిసమూర్జితనుతిగణ
మినమినమనుబలువిసము సెకలను, మెసవంగైకొనఁ గుత్తుక ధరియించితి
నొసల నెసఁగుశిఖిచూపమున మసరుమ,నోభవు మెత్తని మేను నీఱయించితి
బలుపగు పరశువుపరుషముఖంబునఁ, బరశుమహాసురవరు విదళించితి
జలధరపటలము చెలువెము గిరికొను,సామజపతిదర్పం బెడలించితి
పార మెఱుంగక కవిసినమృత్యువు, పాల నలుగుచుఁ గపాలము సించితి
వారిమగంటిమి నెమరుజలంధరు,వాలుఁగొని కడిమి యడుగక త్రుంచితి
వారినిధులు పరిసేకార్ణవమై, వోడియచూపిన వటమైతివి భళి
దారువిపినమునిచపలాక్షులచి,త్తములు గలంచుట కాపట మైతివి
వారివాణీరమణులు నిన్నరియ న,హంకారము చూపిన మిన్నందితి
అరుణజటామండలమధ్యమున ను,రావగ నెలకొనఁ గడుఁ జెన్నొందితి
బహుబ్రహ్మాణ్యము తప మొనరించిన ధన,పతి చెలికారము సుపకృతి చేసితి
మీహాపదమగు సొబగున గినిసిన క్రతు,మృగమును బలు దెగగొని పడ నేసితి

యోగుల మొగంబులఁ గనుపట్టినవిజ్ఞానాధికునిఁ గుమారకుఁగాఁ గాంచితి
వాలుదళంబులమంచికుసుమములన, నలిరాజముక్రియ లలిఁ గ్రీడించితి
వాఁడనం బెన్నకుఁగాఁ దశకంఠప,రిణాధరమున నోహోయనిపలికితి
కడుఁబ్రియమున బాణాసురుమోసలఁ, గాచుటకును నిరవధికృప చిలికితి

బలువిలు గొని నిబ్బరముగ మోఁదిన,బలమర్దననందనుఁ జేపట్టితి
దళవళమనువుమ్ములుకుల మెఱుఁగుల, దట్టపఱుచుశూలము చేపట్టితి
నవముక్తాఫలవర్ణంబున గగ,నము మోచిన నందెన బల్లించితి
అవితథమై సర్వధురావంబగు,నయ్యీశ్వరశబ్దముఁ జెల్లించితి
సకలచరాచరసృష్టిస్థితిలయ,సంధానము నీపాలిదయై తగు
నకలంక మమేయ మనుత్తమమగు,నాపరతత్త్వవిభూతియు నీదగు
నిను చింతించని గురుతింపఁగ నా,నీరజభవముఖ్యులు నేర రఁగ
నువభవపాశనిబద్ధులు మాన్య,గ్జను లర్హింతురె నీమహిమఁ గనఁగ
భక్తజనావనపరతంత్రిత చే,శట్టుము నన్ను గుణత్రయభాస్వర!
భక్తిముక్తిఫలదాయక శంకర!,భూతేశ్వర!యైశ్వర్యవికస్వర!. 287

క. ఈచందంబునఁ బొగడుచు,హీచకాద్రిధీశుమీఁద నీశ్వరుఁడు కృపా
గోచరకటాక్షపాత,ప్రాచుర్యం బొదవఁ బలుకు బలువృషఘణితిన్. 288

క. మెచ్చితి నిను ముమ్మాటికి, నిచ్చెద వర మెద్దియైన నీ వడుగుము శ్రీ
మచ్చరిత యనుఁడు భూవరుఁ, డచ్చంద్రకిరీటుఁ బలుకఁ బ్రాంజలి యగుచున్.

చ. కరుణ యొకింత చిత్తమునఁ గల్గినమేటివి నీవు పార్వతీ
శ్వర! తరుణేందుశేఖర! దివస్పతిముఖ్యనిలింపమాళిని
ర్జరతరుపుష్పనిర్గత పరాగవిరాజితపాదపద్మ! ఖే
చరవిభు నీతనిన్ మనుపు శాపమువాయ ననుగ్రహింపవే. 290

క. నీయంఘ్రు నుద్భవించిన,యాయూర్ధ్వటగురునిపూన్కి యీడేర్పుటకై
శ్రీయుతుఁ జేయుమి ఖచని వ్వాలాయమ్ముగఁ దరుణహరిణలాంఛనమకుటా! 291

మ. అనుచున్ వేదశిఖాశతైకసపదు వయ్యాదీంద్రజాజానిప
ద్వ్యనజాతద్వితయంబుపై నృపుఁడు గంధర్వేశ్వరుం బెట్టి భో
రున దండాకృతి దోఁప శంభుఁడును గారుణ్యంబుతో లెమ్ము లె
మ్మని తత్ఖేచరుమౌళిఁ జేర్చె వరదానాసక్తమున్ హస్తమున్. 292

ఉ. ఆనిఖిలాధినాథుశుభహస్తము మస్తము సోఁచినంతఁ దే
జోనిధియై మణీమయవిశుద్ధసువర్ణకిరీటహారియై
మానితహారగుచ్ఛరుచిమండలమండితుఁడై విభూచ్ఛ్రతుం
డానతవేద్యకోటులఁ బ్రమథాకృతిఁ దాల్చె విచిత్రసంపదన్. 293

గీ. రాజగురుభక్తికిని భక్తరాజపాల, శంకరుఁడు గోరికం డిచ్చె నాత్మఁ
దగుటకును సర్వభూతంబు లౌర, యనుచు, నద్భుతావేశ మొందవంగ నభినుతించె.

సీ. అంతట నిఖిలజ్ఞుఁ డగువిరూపాక్షుఁ డత్యనుపమభక్తిసమగ్రుఁ డైన
క్షితిపతిగురుభక్తికిని జిత్తశుద్ధికి, నూన్నతపాలనస్ఫురణ కార్త
రక్షణశక్తికిఁ బ్రముదితస్వాంతుఁడై, పలుకు నవ్విభు మహీపాలచంద్రు
వినుము నీయనవద్యవృత్తంబునకు మోద,మందితిఁ బటుశక్తి నుర్వి నింకఁ

గీ. గొన్నిసమములు పాలించి కూర్మి వెంచి
దిశల నిర్మలసత్కీర్తిఁ దెలివి నించి
నాదుసాలోక్యలక్ష్మిఁ బొందంగఁగలవు
పొమ్ము మది సంశయము మాని పురమునకును. 295

వ. అనునవసరంబున హర్షోత్కర్షంబున నద్భుతప్రాభవుండగునుద్భటుం డనుకం
పాసంపదభిరామస్వాంతుండై కృతవందనుండగు నమ్మహీకాంతు నమీనాశీర్వా
దంబుల నాదరించె తక్కినసురకిన్నరగరుడోరగాదులు నాదరంబున నభినం
ప్రశంసించిరి చిత్రరథుండును ననుంధరాకళత్రు నగ్గింపుచుఁ గుంభనికుంభప్రభృ
తులగుపరిచారకులం గూడి నర్తించె నంతకాంతకుండు నంతర్ధానంబు సేసె నిట్లు
చరితార్థుఁడగుకుంజభోజుండు నిజనగరంబుఁ బ్రవేశించె నంత. 296

ఉ. నీతియుఁ బెంపు సొంపు నతినిర్మలకీర్తియుఁ దేజమున్ మహా
ఖ్యాతియు వృద్ధిఁబొందఁ జతురంబుధివేష్టితభూస్థలంబు నే
కాతపవారణంబుగఁ బ్రియంబున నేలుచునుండె వైభవో
పేత[illegible]ముఁజభోజుఁడు మహేంద్రుఁడు నాకముఁ బ్రోచుకైవడిన్. 297

వ. అనవుడు నమ్మహర్షులు హర్షంబున నారోమహర్షణి కిట్లనిరి. 298

ఉ. అంచితపుణ్య! లక్ష్మి కిరవై తగనుద్భటమూర్తి నిత్యని
ర్వంచితశుభ్రకీర్తి నఘవారణ! వింటిమి ముక్తికామినీ
చంచలదృగ్విలాసముల సౌఖ్యము గంటిమి పూర్ణశేముషీ
కాంచనగర్భ! నీవలన గాఢతరాఘతమంబుఁ దోలిచుచున్. 299

వ. మా నుద్భటారాధ్యులకు సంతానంబు గలదని తన్నిర్యాణకాలంబునం గొంతవివ
రించితి నమ్మహాంశంబు వర్థిల్లు తెఱంగెఱింగించి మమ్ముఁ గృతార్థులం జేయవే
యనుడు నతం డమ్మహర్షుల కిట్లనియె. 300

మ. వినుఁడీ మామకదేశికోత్తముఁడు సద్విద్యావిమర్శాత్మకుం
డనఘుం డార్యుఁడు సర్వశాస్త్రవిదుఁ డౌవ్యానుండు నానందనుం
దనరన్ నన్నుఁ గృతార్థుఁ జేయఁగను నిశ్రేయం బీశ్వరధ్యానపూ
జనముం దత్పూతభక్తబాంధవకథాసద్గోష్ఠి బంధించినన్. 301

మ. పరమానందరసాబ్ధిఁ దేలి కరుణాపారీణ నా కిష్టమౌ
మారుభక్తావనసత్కథాశ్రేణి మాజ్ఞాపించి జన్మాంబుధిన్
దరణంబొందఁగఁ జేయవే యనిన నాధన్యుండు నేతత్కథన్
బరమంబై తనఁ బల్కె మున్నటుల నే వర్ణింతు మీ కిప్పుడున్. 302

శా. ఆగంధర్వులశాపకారణముచే నార్యాకళాశుభ్రిందుఁ త
త్త్యాగంబున్ పరమిచ్చి వారికిని నాత్మాబ్జోద్భవుం గూర్చి తా
రాగంబందునఁ బల్కె నుద్భట త్రిలోకారాధ్య! నీ విప్పుడు
ద్వేగం బొప్పఁగ మర్త్యదేశికగుణావిష్టుండ వై పొల్పగున్. 303

ఉ. భూనుతమైన కాశి యనుపుణ్యమహానగరంబునందు నన్
నేన్నను విశ్వనాథుఁ డన నిల్చితి మద్ధృదయాబ్జకర్ణికన్
మానుషరూపివై విబుధమానవకోటులు విస్మితాత్ములై
నీనిజదివ్యదీప్తిఁ గని నివ్వెరగందుచు నుందు రందఱున్. 304

వ. అట్లగావున. 305

శా. మాయావంశంబున నుద్భవించి చతురామ్నాయాగమార్థాంతర
స్థాయిప్రస్ఫుటవీరశైవవిధిసిద్ధాంతంబు నర్థిక్షులన్,
వ్యాయామం బొప్పఁగఁ జేసి మానవహృదానందంబుగా శిష్యులు
బ్రాపుం బొందఁగ కటాక్షదీక్షలను సంరక్షించు భద్రాత్మకా! 306

శా. నీవంశం బభివృద్ధిఁ బొందు జగతి న్నీరేజసంతాన
ద్భావం బొప్ప నసేకు లార్యు లతులప్రఖ్యాతకీర్తు ల్మహా
శైవస్థాపితవేదశాస్త్రవిదులై శాసింతు రారాధ్యతన్
శివన్ లోకములందు నాదుకృప రెట్టింపంగ వారందఱున్. 307

క. కావున మదాజ్ఞఁ గైకొని, భావింప వ్రతమౌనిజనపద్ధతి తెలుపన్
గావితపుము గంధర్వులఁ, బ్రోవఁగ శైవాగ్నిధూమమును నైక్యమునన్. 308

గీ. అనిన నౌఁగాక యని శివునాజ్ఞ...తుపాహోయుక్తుఁ డప్రకమ్ము నన్నిరొదలఁ
వనిప నట్లని పర మీయు నతి విశ్వసాధు ఘర్మజలంబున నవతరించె. 309

ఉ. అంతట వేదశేదు అగువార్యు లురస్థితలింగపేటికా
భ్యంతరహేమసూత్రఘటనం...ఖితబర్హిహ్మ తేజమున్
కంతుశతాంగసౌష్ఠవము గర్భగృహస్థితదివ్యరూపమున్
వింతగఁ జూచి చూచి మది విస్మయమొందుచుఁ జిత్రరూపులై. 310

క. ఈమహిమ యెట్టిదో మన, కామికమున్ గూర్చఁ దలఁచి కాశీపతి దాఁ
జేరిమన్ బ్రత్యక్షంబై, పామరులను బ్రోవఁ గుతుకభావముఁ దాల్చెన్. 311

మ. అనుచున్ మానసమందు విశ్వపతి నాత్మప్రసంగానం జేర్చినం
తన గన్నేత్రమ్ము ఘటిల్లె ... ... కు నాధ్యానంబు...తోఁచ ని
ట్లనియెన్ మామకహంతు నుద్భటు సమాఖ్యారాధ్యశబ్దంబు చూ
చిన తద్బర్హిమ్మముఖోద్భవోత్తమముచే విఖ్యాతిఁ జెందెన్ భువిన్. 312

ఉ. శంక యొకింత లేక ద్విజసంఘము తెల్లెడఁ గూడి పాపమూర్
నింక షడక్షరీమను ప్రనిమముతో నుపదేశ మొంది ప
త్త్రైకజపూజలన్ పనిపి పావనమై తగుకన్యకాదిభ
వ్యాంకరదానముల్ ఒసఁగి వర్ధిలుఁ డీగురుమూర్తి దీసనన్. 313

క. అని కాశీవిశ్వేశ్వరుఁ, డనుపమమృదుమధురఫణితి నాడిన మోదం
బున మేలుకాంచి యుద్భటుఁ, గని తచ్చరణముల వ్రాలి కాంక్ష నుతించిర్.

శా. ఆవార్తల్ విని రాజమంత్రిసచివవ్యాపారముఖ్యుల్ ప్రభుల్
శైవోద్ధారుసఁ గోటిమన్మథసమశ్రావ్యాంగునిన్ ఉద్భటున్

సేవిం చీశ్వరమంత్రదీక్షల శుభశ్రీ లొందిరి గ్రామాలయ
ప్రావీణ్యంబున దానముల్ ద్వపగ నారాధ్యప్రభుల్ భక్తిలెన్. 315

ఉ. ఉత్తమశైవదీక్షల గురూత్తము డుద్భటుం డీద్విజాళియం
దుత్తము లిష్టలింగ లని సూక్తులు చెప్పిరయా లింగధారణల్
కుత్తుకలందుం గొందఱుసుం గూర్పంగ రాజులు మంత్రివర్గముల్
చిత్తములుం జిగుర్పంగను శిష్యులునై గురుపూజ చేయఁగాన్. 316

చ. గురుచు లింగపూజ లొనగూర్పంగ నుద్భటు కంతం గంతుసం
హరుఁడు ప్రసన్నరూపమున సన్నిధుఁ డానయి నిత్యనీమముల్
జరుపఁగ వచ్చి తత్క్రియను సాంగముగా నొనరింపఁ జేసి యా
కరణి నదృశ్యుఁడై మెఱఁగఁగా మహిమాన్వితుఁ డయ్యె నుర్వరన్. 317

గీ. తద్బుధులలో సుబుద్ధి యన్ ధరణీసురుఁడు
సుగుణమణిగుణసౌభాగ్య సుందరి యను
పేరుగలిగినకూఁతురఁ బెండ్లి చేసె
నుద్భటారాధ్యునకు నీశ్వరుండు దెలుప. 318

వ. అట్లు గావున. 319

శా. శ్రీకంఠావరమూర్తి దుర్మతలతాశ్రేణీలవిత్రింబు ను
శ్లోకున్ సంతత తత్త్వవర్ణనపరున్ శుద్ధాత్ము నాచార్యమూ
ర్తాకల్పంబు వినమ్రకల్పకము వేదాంతార్థ నేతృత్వల
క్ష్మీకంజాసను సాంద్రభక్తిఁ గొలుతున్ శ్రీయుద్భటారాధ్యులన్. 320

మ. జనియించెన్ మదుమానసంబునఁ బిశాచవ్వంబు మాన్పించి ది
వ్యనికాయంబుల శంభుమూర్తిఁ గనఁ జేయుంజాలెఁ గైలాసశై
లనివాసంబునఁ గట్టెఁ బట్టము బుధశ్లాఘాన్వితస్ఫీతదటన్
జననప్రాభవపుణ్యముక్తి కతని శక్యంబె వర్ణింపఁగాన్. 321

సీ. వరశమాకరలబ్ధవర్ణపుంగవులచేఁ, బోలె విజ్ఞానవిస్ఫూర్తిఁ గాంచి
దృఢసత్క్రియావహతీర్థోదకములచేఁ, బోలెఁ బావనవృత్తిఁ బొందఁజాలి
శారదారంభవిస్మేరేందురుచులచేఁ, బోలె నాహ్లాదంబు చాలఁ దాల్చి
చారుప్రభాసాంద్రజాతిరత్నములచేఁ, బోలె నలంక్రియాశ్రీల మెఱసి

గీ. పరలు నిఖిలజగంబు లెవ్వానివిమల, భద్రగుణములచే నట్టిభాగ్యశాలి
వివిధసేవకసంకల్పవిపినజనురభి, యుద్భటస్వామి యద్భుతోద్యోగి వెలయు. 322

సీ. అన్యసీమలు చతురామ్నాయవీధికి, కాందిశీకులు పరనిందగుఱిఁచి
ధారవాహులు పుణ్యపరిపాకకలనచే, పారదృశ్వులు తత్త్వసారదృష్టి
కర్మఠు లఖిలసత్కర్మకల్పన గూర్చి, దానశౌండులు పెట్టఁ దగినయెడల
జాగరూకులు శంభుసంపూజనాకేళి, నైష్ఠికు లనవద్యనిష్ఠకలిమి
గీ, సకలదేశికరాజన్యమకుటనూత్న,రత్నకోరకమై బుధారాధ్యుఁడైన
యుద్భటారాధ్యసంశోపయోధిఁ బుట్టి,నట్టిగురుచంద్రు లఖిలధర్మార్థవిదులు. 323

వ. ఇట్లఖిలజగద్గీయమానంబగు నమ్మహాభాగువంశం బతిశయసౌభాగ్యభాగ్యజనకంబై క్రమక్రమంబునఁ బహుమాసవర్షాయనసంవత్సరంబు లతిక్రమించి వివేకంబునకు నాకరంబును, విభవంబునకుఁ బ్రభవంబును, ధర్మంబునకుఁ గూర్మియు, భద్రంబులకు మాఁద్రియు, బుణ్యంబునకు శరణ్యంబు నై పినాకశరాసనశాసనంబున నాంగీరసబార్హస్పత్యభారద్వాజగోత్రంబునకుఁ బాత్రంబయ్యె నందు కల్లోలినీపల్లవికునంబు హల్లకోల్లాసకరుండగు వేల్పుపాలుపున విశాలాక్షీవల్లభుండు...మల్లికార్జునగురుం డుదయించు నతండు. 324

మ. ప్రణమద్భూపకిరీటకోటిఘటితద్రాఘిష్ఠరత్నచ్ఛటా
ఘృణికిమ్మీరితపాదపద్ముఁడు బుధక్షేమంకరుం డింద్రవా
రణసంతాంచలరంగరంగదురుసారస్ఫారసత్కీర్తి ని
...మతత్త్వపారగుఁడు శ్రీరమ్యుండు సౌమ్యుం డిలన్. 325

క. ఆమల్లికార్జునగురుస్వామికిఁ బోలియగురుఁడు జనియించి దిశా
సామజకర్ణప్రకటస్థాయియశోమానసాంద్రియశుం డై. 326

సీ. శాంకరీదేవికి షణ్ముఖుండునుబోలె, నాపార్వతీపతి నర్ధాంగలక్ష్మి
యైనశాంకరికి స్వయంభువుగాను జనించు భద్రాంబికానేత యగుచు.
... ... ... శ్రీభవానీభర్తయై మహాప్రాభవమున
గల్గువారలకు శంకరదేశికస్వామి, యావిర్భవించు నాయలఘుమతికి
గీ, గౌరమాంబా ప్రాణనాథుండు కంబుయుక్తుఁడు, సోమనాథయ్య యాయాత్మజానుఁ డొప్పు
లింగనారాధ్యుఁ డారాధ్యలేఖవిభుఁడు, మల్లికావల్లభుఁడు కీర్తి పల్లవుండు. 327

శా. మానాథప్రవణాత్ముఁ డాత్మవిదుఁ డామ్నాయార్థసారైకసా
వనజిహ్వాంచలుఁ డంచితస్మృతికథావ్యాసుఁడు చార్వాకజై
ననదీవల్లభకుంభసంభవుఁడు జన్మంబొందు మన్మయ్యలిం
గనకున్ మల్లమకుం గుమారుఁడయి గంగాంబామనోభర్తయై. 328

చ. పర్వతరాజధైర్యుఁ డనుపర్వతపర్వతవైరి సత్ప్రభా
పార్వణశర్వరీశ్వరుఁ డపారకృపాపరతంత్రబుద్ధి సా
పర్వణసురరత్నతరుభంగదదానగుణాఢ్యుఁ డుర్వరా
పార్వతియైన పార్వతికి భర్త దయన్(న్)మల్లికార్జునుం డిలన్. 329

కం. ఆగమవిద్యాత్మక యాగ,నాగమునకు నాథుఁ డగుచు నానావిధస
ద్భోగమహేంద్రుఁడు పుట్టెను,రాగమహాధైర్యుఁ డాఖ్యుఁడై పతి దానన్.

క. ఆజంపతులకుఁ గలిగెను,భూజనమందారశాఖి పురహరపూజా
భ్రాజిష్ణుఁడు పుణ్యఫల,శ్రీజన్మస్థలము చంద్రశేఖరుఁ డెలమిన్. 331

మ. గంగామాళిపదాబ్జభృంగము మరుత్కాంచీకుచావర్తులో
త్తుంగస్నిగ్ధపయోధరద్వయతటీనోర్మాలవాటీసుచ
ర్యాంగీకారసమస్తకీర్తినిధి శ్రీవారాధ్యముఖ్యుండు వే
దాంగాఢ్యుఁడు చంద్రశేఖరుఁడు భవ్యప్రాభవుం డుర్వరన్. 332

సీ. కువలయోల్లాసంబుఁ గూర్పుట శశియయ్యె,దోషాకరత్వంబు దొడుకఁ డెచట
విపులవాగ్వృత్తి దర్వీకరేశ్వరుఁ డయ్యె, జిహ్మసంచారంబు సేయఁ డెచట
కమలావిసర్గనోత్కంఠ సూర్యుం డయ్యె, రాజదూరస్థితిఁ గ్రాలఁ డెచట
దివ్యభోగస్ఫూర్తి దేవతానాథుఁ డయ్యె, గోత్రవిభేదంబు గూర్పఁ డెచట)

గీ. ... ... సురశాఖి యయ్యెఁ, గొయ్యాదనమున వర్తింపఁగోరఁ డెచట
నఖిలమంత్రరహస్యసిద్ధాంతవేది, చంద్రశేఖరగురురాజచక్రవర్తి. 333

శా. సాంద్రశ్రీజనగీతకీర్తి పరమైశ్వర్యాద్యవిద్యాన్వితా
యుద్యోగోన్నతి చంద్రశేఖర ... ... ...
...ధ్యాస్ఫోటితజాహ్నవీసు(తు)లఁ గాంచున్ బుత్రులన్ మన్మనా
రాధ్యారాధ్యసమాఖ్యులన్ దినమణిప్రాలేయరుఙ్మూర్తులన్. 334

క. ఇది యుద్భటదేశికమణి,సదభినుతాచారభావిసంతతిచందం
బొదవించు నీ ..., ... ... ఖిలమంగళసిద్ధుల్. 335

క. సారమతులట్లు ..., హరిశివస్తోత్రమునకు హర్షింప రకూ
పారము ను (ప్రోలె)నూతులు, క్షైరవహితు రాకఁ బొంగఁగా నేర్చునొకో!. 336

వ. కావున మహా.....మాహేశ్వరాచారపారీణులు గావున నపురత్రిపురారియగు నుద్భటారాధ్యు చరితంబు వినుటకుఁ గాంక్షచేసితిరి ఏను నాచేసినచందంబున నుపన్యసించితి నిందునను గుణంబు పరిగ్రహించి ... ... ... తని సూతుండు శౌనకాదులకు మేదురామోదంబు సంపాదితంబుచేసి వారిచేత సంభావితుండై యుద్దేశ్యంబుగం జనియె నని. 337

క. ఈకథఁ జదివిన వ్రాసిన, లోకులు భవబంధములకు లో ...
... ... నమహా,లోకంబున నుండఁగలరు లోకులు మెచ్చన్.

మ. అనహంకారనిరంకుశప్రతిభదివ్యశ్రీ సద్వర్తుల
స్తనకుంభద్వయగంధసారనవమత్ప్రాకట్యనానల్పశో
భనకీర్తిశ్రీ మ విప్రపత్రాజనపరా భా ... ...
... నాశిత్రవశ శంభువః సేవాసావధానాత్మకా! 339

క. నటనసమనేత్రిజూటీ,తటకటినీకటులనినదధారాజనితో
ద్భటభేరీభాంకార,స్ఫుటఘటనా యాచకౌఘశోకత్రుటనా! 3:0

మా. ...శాలనుధీమణిజాలఁ చస్తుతసాంద్రకృపా
పాత్రప్రతాపజితాంబుజబాంధవ, పారహిమోరనుధా...
నానుగాశనుపానమణీయమ,హాస్ఫుటకీర్తిగ్రహాకులని
స్తార ... ... , రకనస్య సుధానిధీ. 341

గద్యము.

ఇది శ్రీనుదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభిగణ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్రి కుమారభారతీ
బిరుదాభిరామ రామలింగనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు సర్వంబును
ద్వితీయాశ్వాసము
[illegible]